RNI.No.TELTEL/2013/52694
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal




సంపుటి : 13 | సంచిక : 49 | ఆదిలాబాద్ | శనివారం,జూన్ 21, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

## అభివృద్ధికి కొత్త నిర్వచనం

# తెలంగాణ

- సామాజిక న్యాయం పునాదిపై ఆర్థిక అభివృద్ధి.. కాంగ్రెస్ సిద్ధాంతం
- పెట్టుబడులకు సరైన వేదిక హైదరాబాద్
- అసోచామ్ సదరన్ కౌన్సిల్ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




**హైదరాబాద్ :** ఆర్థిక అభివృద్ధి తో పాటు మానవీయ కోణాన్ని జోడిస్తూ తెలంగాణ రాష్ట్రం లోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి ఓ కొత్త నిర్వచనాన్ని రచిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాదులోని the westin, mindspace లో అసోచామ్ సదరన్ CSR &sustainability కౌన్సిల్ సదస్సు, అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ, సామాజిక, పర్యావరణ బాధ్యత లతో కూడిన తెలంగాణను నిర్మించేందుకు యావత్ క్యాబినెట్ కట్టుబడి పని చేస్తుంది అన్నారు.మనం ఇప్పుడు అపార వనరులు ఉన్నా కానీ అసమానతలు ఉన్న ప్రపంచంలో జీవిస్తున్నాం అన్నారు. ' ' ట్రికిల్ డౌన్' ఆర్థిక వ్యవస్థలు పనిచేయలేవని స్పష్టం అయ్యింది, ఇప్పుడు కేవలం ' లిఫ్ట్ ఆల్' అందరినీ అభివృద్ధి చేయాలన్నది అనివార్యం అన్నారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం పునాదిపై నిలవాలని కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం, తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఆసిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తుంది అన్నారు. పారిశ్రామికవేత్తల చర్యలు దానం కోసం కాకుండా బాధ్యత కోసం కావాలి, మీ పని ప్రశంసల కోసం కాదు సామాజిక మార్పు కోసం అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మనందరి ప్రయత్నం సంస్థల నిర్మాణం కోసం మాత్రమే కాకుండా సమాజాల శ్రేయస్సు కోసం కూడా పనిచేయాలని డిప్యూటీ సీఎం ఉద్బోధించారు. కార్పొరేట్ సంస్థలు %జూ=% (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు ఖర్చు చేసేందుకు తెలంగాణ రాష్ట్రం సరైన వేదిక ఈ సందర్భంగా భట్టి అన్నారు. ఈ రాష్ట్రంలో మీరు అనుకున్న లక్ష్యాలను నూటికి నూరు శాతం నెరవేర్చడమే కాదు, ప్రతి పైసాను పారదర్శకంగా ఖర్చు చేసేందుకు అవకాశం ఉందని దేశవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో %జూ=% నిధులు ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం అనువైన ప్రాంతం అన్నారు. ఇక్కడ అనుకూలమైన అందరికీ సరిపోయే వాతావరణం, భాషా సమస్య లేదు, శాంతిభద్రతలు, తక్కువ ధరకు పుష్కలంగా లభించే మానవ వనరులు, అన్నిటికీ మించి ఫ్రెండ్లీ గవర్నమెంట్ ఇక్కడ ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఈ దేశంలోని రాష్ట్రాలతో కాదు అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతుంది అన్నారు. హెల్త్, ఫార్మా, ఐటీ, ఫుడ్ గ్రైన్స్ వంటి రంగాల్లో తెలంగాణ ది తిరుగులేని ప్రస్థానం అన్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో పేద విద్యార్థులకు విద్యను అందించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అని తెలిపారు. ఒక్కో పాఠశాలను 25 ఎకరాల క్యాంపస్లో, ఒక్కో పాఠశాలను 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నాం అన్నారు. మొదటి దశలో నియోజకవర్గానికి ఒక పాఠశాల చొప్పున 100 పాఠశాలలు మంజూరు చేసాం అన్నారు. స్కూల్స్ నిర్మించడం కాదు వాటిని నిర్వహించడమే సమస్య అని ఓ మిత్రుడు సూచించారు. ఈ నేపథ్యంలో నిర్వాణ కోసం కార్పొరేట్ కంపెనీలను సంప్రదించగా గొప్ప స్పందన కనిపించింది ఆ పాఠశాలలన్నిటిని నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని కార్పొరేట్ కంపెనీలు 15 రోజుల వ్యవధిలోనే హామీ ఇవ్వడం గమనార్హం అన్నారు.గతంలో నిర్మించిన 100 ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నాం, ఈ కార్యక్రమానికి ప్రసిద్ధ కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చాయని డిప్యూటీ సీఎం తెలిపారు. CSR అంటే లాభాల్లో రెండు శాతం ప్రజాహిత కార్యక్రమాలకు కేటాయించడానికి చట్టపరమైన బాధ్యతగా చూస్తాం, కానీ నేను ఒక భిన్నమైన దృష్టి కొనాన్ని సమావేశానికి హాజరైన వారితో పంచుకోవాలని కోరుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజాన్ని పరిగణలోకి తీసుకోని అభివృద్ధి సరైనది కాదు, ప్రయోజనం లేని లాభం శూన్యమే అన్నారు. సుస్థిరత అనేది పర్యావరణానికి మాత్రమే పరిమితం కాదు అది మానవ గౌరవాన్ని కూడా కలిగి ఉండాలన్నారు, అభివృద్ధి ఫలితాలు కేవలం కార్పొరేట్ ఆఫీసులకే పరిమితం కాకూడదు అవి ప్రభుత్వ పాఠశాలలోని బాలికలకు, ఇబ్బందుల్లో ఉన్న రైతులకు, అంతరించిపోతున్న గ్రామీణ కళాకారులకు చేరాలి అన్నారు. ఉపాధి కల్పించే పరిశ్రమలను మేము ప్రభుత్వానికి విరాళాలు ఇచ్చే సంస్థలు గా కాకుండా భాగస్వాములుగా చూస్తున్నాం అన్నారు. పల్లెల్లో యువతకు గ్రీన్ స్కిల్ స్ లో శిక్షణ, మహిళా సంఘాలకు కేవలం నిధులు మాత్రమే కాకుండా యంత్రాలు, శిక్షణ, మార్కెటింగ్ పై అవగాహన కల్పించాలని ఒకేసారి నిధులు కేటాయించడం కాదు దీర్ఘకాలిక అభివృద్ధికి మార్గదర్శకులుగా మారుద్దాం అని డిప్యూటీ సీఎం అన్నారు. మీరు పని చేసే ప్రాంతాల్లో ప్రజల జీవన అనుభవాలను తెలుసుకోవాలని, స్థానిక ప్రజా సంస్థలతో కలిసి పని చేయాలని సూచించారు. నిర్మించిన భవనాలు పాతవి అవుతాయి కానీ ప్రజల నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వం వంటి అంశాలు నిరంతరం ప్రభావాన్ని చూపుతాయి అన్నారు. ప్రతి CSR పథకం ప్రజలు తమ కాళ్ళ మీద నిలబడేలా చేయాలి, చేతులు చాచేలా కాదు, స్వరాజ్య స్ఫూర్తితో స్వయం విశ్వాసంతో నడవాలి అని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, నిర్వాహకులు సురేష్ చుక్కపల్లి, బారుల్ ఇస్లాం, అభిషేక రంజన్, కృష్ణ ఏదుల తదితరులు పాల్గొన్నారు.



## ఏడెకరాల వరకు రైతుభరోసా నిధులు జమ

### - మరో 905.89 కోట్లు విడుదల

హైదరాబాద్ : తొమ్మిది రోజుల్లో వానాకాలం రైతుభరోసా సహాయానికి పూర్తి నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా 5 వ రోజు 7 ఎకరాల వరకు రైతుభరోసా నిధులను విడుదల చేసినట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శుక్రవారం మరో 905.89 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసామని, దీని ద్వారా 2.64 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని మంత్రి పేర్కొన్నారు. కేవలం 5 రోజుల లోనే 7310.59 కోట్లు విడుదల చేసామని, ఇప్పటివరకు 65.12 లక్షల మంది రైతులు రైతు భరోసా సహాయాన్ని అందుకున్నారని అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన రైతులకు కూడా రైతుభరోసా సహాయని అందచేస్తామని ఈ సందర్భముగా మంత్రి తెలిపారు.

## జీవో 49 ను కొమరంభీం టైగర్ కారిడర్‌ను

# రద్దు చేయాలి

**సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని**

హైదరాబాద్ : శుక్రవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదిలాబాద్, కొమరంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లా పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభిస్తూ సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడారు. టైగర్ కారిడర్ పేరుతో ఆదివాసీలు సాగుచేస్తున్న భూముల నుండి, వారు నివసిస్తున్న ప్రాంతాలనుండి దూరం చేసి కార్పొరేట్ కంపెనీలకు అడవులను కట్టబెట్టేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 49 జీవోను తీసుకొచ్చింది. దీన్ని తక్షణమే రద్దు చేయాలి. కేంద్ర బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ అటవీ విధానం షెడ్యూల్ ప్రాంతాల్లోని షెడ్యూల్ హక్కులను కాలరాసి అటవీ ఖనిజా సంపదలను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు అప్పాజెప్పేందుకు ప్రయత్నిస్తున్నదని తమ్మినేని పేర్కొన్నారు. ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలోని 4 లక్షల ఎకరాలను ఆదానికి అప్పజెప్పింది. అటవీ ప్రాంతంలోని ఆదివాసీలను అక్కడి నుండి వెళ్లగొట్టి టైగర్ కారిడర్‌ల పేరుతో భూములను తీసుకొంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు వస్తే, కేవలం 4 లక్షల ఎకరాలకు మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలిచ్చింది. మిగిలిన 8 లక్షల ఎకరాల సాగు భూమికి కూడా ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పింది. సంవత్సరం దాటినా హామీ అమలు చేయలేదు. పైగా పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారులతో దాడులు చేయించి, కేసులు పెడుతున్నది. తక్షణమే ఇలాంటి దుర్మార్గాలను విడనాడి, మిగిలినవారికి కూడా పోడు హక్కు పత్రాలివ్వాలని, వారిపై అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతం లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక సౌకర్యాలు లేవు. ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్, ల్యాబ్ టెక్నీషన్, నర్సుల పోస్టులను భర్తీ చేయాలనీ తమ్మినేని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, పి.ఆశయ్య, ఉడుత రవీందర్, పూసం సచిన్, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, కుంరం భీం జిల్లాల కార్యదర[redacted] రాజన్న, మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, నిర్మల్ జిల్లా కార్యదర్శి గౌతమ్ కృష్ణ, నాల[redacted] జిల్లాల పార్టీ కార్యకర్తలు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఐదు పోలవరం ముంపు గ్రామాలను

# తిరిగి తెలంగాణకు ఇవ్వాలి

- ఈ నెల 25న ప్రధాని ప్రగతి ఎజెండా సమావేశంలో దీనిపై చర్చించాలి
- ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపడానికి కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఒత్తిడి తేవాలి
- పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలి
- పోలవరం స్పిల్ వే సామర్థ్యం పెంపుతో భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదం
- పోలవరం ముంపుపై రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : పోలవరం ప్రాజెక్టు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ లో కలిపిన ఐదు ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ నెల 25వ తేదీన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్ గఢ్, ఒడిశా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రగతి ఎజెండా పేరిట ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహించబోయే సమావేశంలో ఈ అంశంపై చర్చించాలని సూచించారు. పోలవరం ముంపుపై, ఏపీలో కలిపిన భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలన్న అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు.ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... ఏపీలో కలిపిన గ్రామాల్లోని పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య వివక్షకు గురవుతూ ఏ ప్రభుత్వం పట్టించుకోకుండా ఉన్నారని వివరించారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని, లేదంటే ఏ ఒక్క ఏడాదిలో కూడా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందని తెలిపారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని పేర్కొన్నారు.ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాముడి భూమి వెయ్యి ఎకరాలు ఉందని,



వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకి పోయింది... దేవుడేమో తెలంగాణలో ఉన్నాడు అని తెలిపారు. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంతమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం ముంపుపై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు సంయుక్త సర్వే నిర్వహించాలని సూచించారు. ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఈ అంశంపై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందని గుర్తు చేశారు. 2014లో ప్రధాని మోదీ మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలో లో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్ ను ఆమోదించి అన్యాయం చేశారని విమర్శించారు. ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారని, లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీ అప్పజెప్పారని మండిపడ్డారు. బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని ఆరోపించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో తాము గళమెత్తామని, బీఆర్ఎస్ పార్టీ సభ్యులం పార్లమెంటులో మాట్లాడాము కానీ కాంగ్రెస్ సభ్యులు మాత్రం ఆ నాడు కూడా పట్టనట్టు వ్యవహరించారని తెలియజేశారు.సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ మాట్లాడుతూ, కేంద్రంలో చంద్రబాబు కీలకంగా ఉండటంతోనే 2014లో అవసరం లేకపోయినా తెలంగాణలోని ఏడు మండలాలను నరేంద్రమోదీ ప్రభుత్వం ఆంధ్రలో విలీనం చేసిందన్నారు. భద్రాచల రాముడికి మోదీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. పోలవరం ముంపులో భాగం కాని ఎటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలుపుతూ ఆర్డినెన్స్ తేవాలని డిమాండ్ చేశారు. భద్రాచలంతో తెలంగాణ ప్రజలకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. భద్రాచలం లేని తెలంగాణను ఊహించడం కష్టమన్నారు. ఈ నెల 25వ తేదీన ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో జరిగే సీఎంల మీటింగ్ లోఐదు గ్రామ పంచాయతీలపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఐదు గ్రామ పంచాయతీల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో భద్రాచలం డెవలప్మెంట్ ఫోరం, ఐదు గ్రామ పంచాయతీల హక్కుల సాధన సమితి నాయకులు జంగిలి సంపత్, ఆవులూరి సత్యనారాయణ, దాసరి బాలకృష్ణ, రాసాల నర్సయ్య, గొల్లపల్లి శివ, కాటిబోయిన ఆనంద్, వివిధ ప్రజాసంఘాల నాయకులు వీరన్న, రూప్ సింగ్, లోకిని రాజు, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. రౌండ్ సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను ఈనెల 25న నిర్వహించే ప్రగతి ఎజెండా సమావేశంలో ప్రధాని ముందు పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశారు.

**రౌండ్ టేబుల్ సమావేశంలో చేసిన తీర్మానాలు**

1) పోలవరం ప్రాజెక్టు ముంపుతో సంబంధం లేని భద్రాచలం పట్టణంలోని పురుషోత్తమ పట్నం, గుండాల, భద్రాచలం సమీపంలోని ఎటపాక, పిచ్చుకలపాడు, కన్నాయిగూడెం గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేస్తూ ఈనెల 25న ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన నిర్వహించే 'ప్రగతి' సమావేశంలో డిమాండ్ చేయాలి.

2) పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణ లో తలెత్తే ముంపుపై జాయింట్ సర్వే చేసి ముంపు బాధితులకు మెరుగైన పరిహారం ఇచ్చి, పునరావాసం కల్పించాలి. 3) పోలవరం ప్రాజెక్టు డిశ్చార్జి కెపాసిటీని ఏపీ ప్రభుత్వం అక్రమంగా 50 లక్షల క్యూసెక్కులకు పెంచే ప్రయత్నం చేస్తోంది.. పోలవరం జాతీయ ప్రాజెక్టు కాబట్టి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆ ప్రయత్నాలను అడ్డుకోవాలి. 4) పోలవరం ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత వర్షాకాలం మొత్తం స్పిల్ వే గేట్లు తెరిచి పెట్టేలా ఒత్తిడి తేవాలి

5) పోలవరం ప్రాజెక్టులో భద్రాచలం శ్రీ సీతారాముల ఆలయం, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ మ్యునిగిపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలి.

6) భద్రాచలం నుంచి దుమ్ముగూడెం వరకు, ఇతర ముంపు ప్రాంతాల రక్షణ కోసం గోదావరికి ఇరువైపులా పటిష్టమైన కరకట్టలు నిర్మించాలి.

7) పోలవరం నుంచి ఏపీ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్టును వెంటనే నిలిపి వేసేలా కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలి.. అపెక్స్ కౌన్సిల్ సమావేశం వెంటనే ఏర్పాటు చేసేలా కేంద్రాన్ని డిమాండ్ చేయాలి.

8) పోలవరం ప్రాజెక్టు కట్ట ఎత్తు పెంచి అక్రమంగా గోదావరి నీళ్లను ఉపయోగించుకునే ప్రయత్నాలను కట్టడి చేసేలా ప్రధాని పై ఒత్తిడి పెట్టాలి.

..

## ఎల్‌బి స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలోని ఎల్‌బి స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 సందర్భంగా కౌంట్ డౌన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఎంపి ఈటెల రాజేందర్, బిజెపి నేత, నటి ఖుష్బూ, సినీ నటులు మినాక్షీ చౌదరి, సాయి దుర్గా తేజ్, తేజా సజ్జ, తదితరలు పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నగర ప్రజలు పాల్గొన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## సంపాదకీయం

### కులగణనతో కొత్త ప్రయాణం

మార్చి 1, 2027 నుండి జరిగే జనగణనతోపాటు కులగణన చేపట్టేందుకు కేంద్రం అంగీకరించింది. భారతదేశంలో కులగణన చేపట్టాలని చాలా కాలంనుండి, వివిధ వర్గాలనుండి బిసి సంఘాల డిమాండు వస్తున్నప్పటికీ కేంద్రం ఎస్సీ, ఎస్టీ వరకు మాత్రమే జనగణనలో చేర్చటం జరిగింది. ఇప్పుడు ఎత్తులు పైఎత్తులతో నిర్ణయాలు తీసుకోవటం రాజకీయాల్లో సహజం. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే అర్థం చేసుకోవచ్చు. ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారు. హిందూ సమాజ ఏకీకరణకు, హిందూ సంస్కృతిపై ఆధారపడే జాతీయవాదానికి కులభావాలు, మమకారాలు అడ్డంకిగా ఉన్నాయన్నది సంఘ్ పరివార్ సైద్ధాంతిక అవగాహనగా ఇప్పటివరకు చలామణి అయింది. అందుకే కాంగ్రెస్ వైపు నుండి కులగణనకు సంబంధించి ఎన్ని సవాళ్లు ఎదురైనా బిజెపి నుంచి గాని, ఆర్ఎస్ఎస్ నుంచి గాని తమ విధానం ఇది అంటూ స్పష్టమైన ప్రకటనలు రాలేదు. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ బిజెపి వైపు నుంచి చాలా వ్యాఖ్యానాలు వచ్చాయి. రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ లోక్‌సభలోని వ్యతిరేకించారంటూ విమర్శలు కురిపించారు. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరా గాంధీయే తొక్కిపెట్టారని ఆరోపణలు ఎక్కుపెట్టారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా సమయ, సందర్భాలను బట్టి అలాంటి ప్రకటనలు చేయలేదని చెప్పలేం. 2011లో జనగణనతోపాటు కులగణన చేస్తామని ఆనాడు కాంగ్రెస్ ప్రకటించి, ఆ తర్వాత సామాజిక, ఆర్థిక, కులగణన చేస్తామని చెప్పి, కులగణనను పక్కకు పెట్టింది. ఒకప్పటి విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలుచుకుని నాలుగేళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ అంతా దాని చుట్టూనే తిప్పుతోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సొంతంగా ఆధిక్యతను సాధించకుండా చేయడంలో కాంగ్రెస్ ప్రచారం బాగానే తోడ్పడింది. మోదీ కోరినట్టుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బిజెపి రద్దు చేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ప్రచారానికి ఉధృతిని ఉరవడిని తీసుకొచ్చారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తి చేశామని, దాన్ని మోదీ విమర్శించలేరని రేవంత్ రెడ్డి ఒకటికి పదిసార్లు చెప్పారు.ఒక రకంగా ఇప్పుడు అదే నిజమైంది. అయితే కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రం భవిష్యత్తులో రాజకీయంగా మళ్లీ ఇబ్బంది పెట్టకుండా దీన్ని ఒడుపుగా అందుకొని తనకు ఉపకరించే రీతిలో ప్రయోగించుకోవటానికి బిజెపి సిద్ధమైంది. దీంతో ఎంతవరకు సఫలం అవుతుందో ఇప్పుడే చెప్పలేం. కానీ కులగణనపై కాంగ్రెస్ అనుకున్నంత స్థాయిలో రాజకీయంగా మరింత విజృంభించకుండా బిజెపి పావులు కదిపిందని అర్థం. వ్యూహ ప్రతివ్యూహాలు ఎలా ఉన్నప్పటికీ కుల జనాభాను ఎలా సేకరిస్తారు అన్న దానిపైనే భవిష్యత్తు ఫలితాలు ఆధారపడి ఉంటాయి. కులంతోపాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే రాజకీయ రంగమే చాలా ఒడిదుడుకులకు లోను కావాల్సి వస్తుంది. కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది. అందుకోసం రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు విధించిన 50% పరిమితిని ఎత్తివేయాలని గట్టిగా కోరుతున్నది. నిజానికి కాంగ్రెస్‌తోపాటు ప్రాంతీయ పార్టీలు కూడా అదే డిమాండ్‌ను ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. తెలంగాణలో చేపట్టిన కులగణనతో బిజెపి వర్గాలలో ప్రకంపనలు మొదలైనవి. 2027 మార్చి 1వ తేదీనుంచి చేపట్టే జనాభా లెక్కల సేకరణలో అంతర్భాగంగా కులాలవారీగా జనాభా గణాంకాలు కూడా సేకరించాలని నిర్ణయించడం దేశంలో ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈసారి రెండు దశల్లో జనగణన నిర్వహిస్తున్నారు. ఈ మేరకు షెడ్యూల్ విడుదల చేసింది. జూన్ 16 న గజిట్ విడుదల చేస్తున్నట్టు పేర్కొంది. భారతదేశంలో జనాభా లెక్కలను మొదటిసారిగా బ్రిటిష్ కాలంలో 1872లో చేపట్టడం జరిగింది. ఆ తర్వాత 1881 నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి దేశజనాభాను లెక్కించడం జరుగుతున్నది. మన దేశంలో జనాభా పెరుగుదల రేటు ఏకరీతిగా కనపడదు. 1901 నుండి 1921 మధ్య కాలంలో జనాభా వార్షిక పెరుగుదల రేటు కేవలం 0.2 శాతం మాత్రం ఉండగా, 1921- 51 మధ్యకాలంలో 1.2 శాతానికి పెరగడం జరిగింది. ఇక 1951- 81 కాలంలో 2.3 శాతంగా ఉన్న వార్షిక పెరుగుదల రేటు వల్ల 32 కోట్ల జనాభా అదనంగా పెరిగింది. 1951లో 36 కోట్ల ఉన్న దేశజనాభా 2001 నాటికి 102 కోట్లకు పెరగడాన్ని బట్టి మన దేశంలో 1.9 శాతం ఉన్నది. అయితే 1981 నుండి మాత్రం జనాభా పెరుగుదల రేటు తగ్గుతూ వస్తుండడం ఒక రకంగా శుభపరిణామమే.కానీ, అధిక జనాభా కలిగి ఉన్న మధ్య భారత రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల సమస్య తీవ్రతను గ్రహించాలి. 2021లో జనగణన నిర్వహించాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా వేశారు. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత జనగణన జరుగుతున్నది. ఈసారి జరిగే జనగణనకు విశేషమైన ప్రాధాన్యం ఉంది. కులాల జనాభా లెక్కలు కూడా సేకరించబోతున్నారు. కులగణన కోసం ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ తోపాటు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కులసంఘాలు కేంద్రంపై తీవ్ర ఒత్తిడి పెంచారు. ఇప్పటికే బీహార్, తెలంగాణలో రాష్ట్రప్రభుత్వాలు సొంతంగా కులగణన నిర్వహించాయి. దీంతో దేశమంతటా ఈ ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్లు ఊపందుకున్నాయి. కులగణన వివరాల ఆధారంగానే ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలను రూపకల్పన చేస్తే ఆ వర్గాలకు మేలు జరుగుతుందని మేధావులు, నిపుణులు సూచించారు. ఈ నేపథ్యంలో కేంద్రం కులగణనకు ఆమోదం తెలిపింది. కులగణన సేకరణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదా: తెలంగాణలో 134 కులాలు బిసి లిస్టులో ఉన్నాయి. కానీ కేంద్ర ఓబిసి లిస్టులో 86 కులాలు మాత్రమే ఉన్నాయి. సెన్సెస్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1948 ద్వారా సెన్సెస్ జరుగుతున్నది. ఇప్పుడు అన్ని మతాలలోని కులాల జనగణన జరుగుతున్నది. కాబట్టి ఆ సెన్సెస్ చట్టాన్ని కూడా అవసరమైన మేరకు సవరించాలి. సమగ్రంగా పారదర్శక విధానాలతో కులగణన చేపట్టాలి. ఈ కులగణన ద్వారా సామాజిక, ఆర్థిక అవసరమైతే రాజకీయ అంశాలను లెక్కించి రాబోయే కాలంలో తగు విధాన నిర్ణయాలు, ప్రణాళికలు రచించి మానవాభివృద్ధి సూచికలలో ముఖ్యంగా విద్య, ఆరోగ్యాలలో ఘన స్థానాన్ని మెరుగుపరచుకోవచ్చు.

# మిడిల్ ఈస్ట్ మరో అగ్నిపర్వతం

ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య నెలకొన్న సుదీర్ఘ శత్రుత్వం తాజాగా మరోసారి మిడిల్ ఈస్ట్ భౌగోళిక, రాజకీయ సమీకరణాలను వణికించే స్థాయికి చేరింది. 2024 ఏప్రిల్‌లో ఇరాన్ తన భూభాగం నుండి నేరుగా ఇజ్రాయిల్‌పై భారీ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడటం, అనంతరం ఇజ్రాయిల్ కౌంటర్‌స్ట్రైక్స్ చేయడం ద్వారా ఈ ఉద్రిక్తత క్షణాల్లోనే ప్రాదేశిక యుద్ధమవుతుందని ప్రపంచాన్ని కలవర పెట్టింది. ఇజ్రాయిల్‌కి చెందిన అత్యంత కీలకమైన రక్షణ సమాఖ్య అయిన మోసాద్ మాజీ అధికారి ఇలా అన్నారు: "ఇది మిడిల్ ఈస్ట్‌లో రెండో వరల్డ్ వార్‌కి సంకేతం కావొచ్చు. కానీ ఇప్పుడు జరిగేది బాంబులతో కాదు – సంచలనాలతో, మిత్ర శత్రువుల మార్పులతో." ఈ సంఘటనకు తలదన్నేలా 2024 ఏప్రిల్ 13న ఇరాన్ దాదాపు 300కి పైగా డ్రోన్‌లు, క్రూజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయిల్‌పై నేరుగా దాడికి దిగింది. ఇదే మొదటిసారి ఇరాన్ తాము అటాక్ చేస్తున్నట్టు ఓపెన్‌గా ప్రకటించి, తాము ప్రత్యక్ష యుద్ధంలో ఉన్నామంటూ ప్రపంచం ముందుకు వచ్చింది. ఇది అంతకుముందు ఏ దేశం చేసిన ధైర్యం కాదు. ఎందుకంటే ఇజ్రాయిల్ ఎప్పుడూ తన ప్రాధాన్యత ఉన్న లక్ష్యాలను విచక్షణ లేకుండా ధ్వంసం చేయడంలో పేరొందింది. అయితే ఈ దాడికి తలకాయగా నిలిచింది ఏప్రిల్ 1న ఇజ్రాయిల్ బెరుట్‌లోని ఇరాన్ దౌత్య కార్యాలయం (డిప్లొమాటిక్ మిషన్) పై జరిపిన గూఢచర్య దాడి. ఆ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌కి చెందిన కీలక సైనికాధికారులు హతమయ్యారు. దానికి ప్రతీకారంగా ఈ పెద్ద ఎత్తున దాడిని ఇరాన్ ప్రారంభించింది. ఇజ్రాయిల్ దీనికి తక్షణమే సమాధానంగా ఎదురుదాడి చేసి, అంతరిక్షం లోనే వాటిలో 99% క్షిపణులను అడ్డుకోవడంలో విజయ వంతమైంది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాల సహకారంతో ఇజ్రాయిల్ ఆ ఎదురు దాడిని మరింత దృఢతతో తిప్పికొట్టింది. ఇరాన్ దాడి తర్వాత మళ్లీ ఇజ్రాయిల్ మరోసారి ఇరాన్ లోపలున్న ఆయుధ ఉత్పత్తి కేంద్రాలపై పలు బాంబుల దాడులు నిర్వహించింది. ఇప్పుడు ప్రశ్న – ఈ దాడులకు కారణాలు ఏమిటి? ఇది కేవలం ఒక దౌత్య సంస్థపై జరిపిన హత్యకు ప్రతీకారమేనా? లేక దీనికంటే లోతైన రాజకీయ, మతపరమైన అంశాలున్నాయా? ఇజ్రాయిల్–ఇరాన్ ద్వంద్వం కొత్తది కాదు. 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం జరిగిన తర్వాత ఆ దేశం పూర్తి స్థాయిలో అమెరికా–ఇజ్రాయిల్ వ్యతిరేక శిబిరంలో చేరిపోయింది. షియా మతాధిపత్యాన్ని రక్షించడమే లక్ష్యంగా హిజ్బుల్లా, హమాస్ వంటి సంస్థలకు ఇరాన్ అందిస్తున్న మద్దతు ద్వారా ఈ పరిణామాలు మరింత వేగం పుంజుకున్నాయి. ఇరాన్ అణుశక్తిని అభివృద్ధి చేస్తూ, బాంబు తయారీ దశకు చేరుతున్నదన్న అనుమానాలు గత పదేళ్లుగా ప్రపంచాన్ని కలవర. పెడుతున్నాయి. ఇజ్రాయిల్‌కి ఇది గుండెల్లో రాయి. గతంలో కొన్ని సార్లు మోసాద్ గూఢచారులు ఇరాన్‌లోని అణు శాస్త్రవేత్తలను హత్య చేసిన దాఖలాలు ఉన్నాయి.

ఇరాన్ తాము తక్కువ స్థాయిలో ఉన్నామని భావించడమే కాకుండా, తాము శక్తివంతంగా ఉన్నామన్న సందేశాన్ని ప్రపంచానికి ఇవ్వాలనుకుంది. అదే సమయంలో దేశంలో పెరుగుతున్న ప్రజాస్వామ్య వ్యతిరేకత, ఆర్థిక సంక్షోభం, యువతలో వ్యతిరేక భావాలను భద్రత దృష్టితో బయటకువచ్చిన ఆవేశాన్ని యుద్ధ సంచలనం ద్వారా మూలగానే పరిష్కరించాలన్న ఉద్దేశమూ ఉంది. ఇరాన్ దాడిపై అమెరికా స్పందన అనేక ఆశ్చర్యాలను కలిగించింది. అధ్యక్షుడు జో బైడెన్ స్పష్టం చేశారు – "ఇజ్రాయిల్‌పై దాడిని మేము ఖండిస్తున్నాం. కానీ ఇది యుద్ధానికి దారి తీసేలా కాకుండా నియంత్రణ అవసరం." అంటే అమెరికా తన సంప్రదాయ మిత్రుడికి మద్దతిస్తూనే, ప్రాదేశిక యుద్ధాన్ని నివారించాలన్న నిబద్ధతను ప్రదర్శించింది. అదే సమయంలో యుఎన్ భద్రతామండలి అత్యవసర సమావేశం నిర్వహించి, ఇరాన్ దాడిని ఖండిస్తూ తీర్మానం చేసింది. భారతదేశం సహా ప్రపంచ దేశాలన్నీ ఈ ఘటనపై చింతన వ్యక్తం చేశాయి. చైనా, రష్యా తదితరులు మౌనంగా స్పందించగా, అరబ్ దేశాలు – సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ – ఈ దాడులపై ఆందోళన వ్యక్తం చేసి మళ్లీ చర్చల ద్వారా పరిష్కారం కోరాయి. ఈ ఘటన ఫలితాలు కొన్ని కీలక ప్రాతినిధ్యాలు సూచిస్తున్నాయి. మొదటిగా, ఈ దాడులు మిడిల్ ఈస్ట్‌లో స్తబ్ధంగా ఉన్న శక్తుల పోరాటానికి మళ్లీ నిప్పంటించాయి. రెండవది, ఇజ్రాయిల్‌కి నేరుగా దాడికి దిగడం ద్వారా ఇరాన్ తన భయపడే మనస్తత్వాన్ని పక్కనపెట్టి కొత్త దారిలో అడుగుపెట్టింది. మూడవది, ఈ దాడుల వల్ల ఖతార్, లెబనాన్, సిరియా, ఇరాక్ వంటి దేశాల్లో సున్నీ–షియా ఘర్షణలు మళ్లీ భయంకరంగా మారే అవకాశముంది. అంతేకాదు, గాజా యుద్ధం ఇప్పటికీ కొనసాగుతుండగా, ఇరాన్–ఇజ్రాయిల్ మధ్య నేరుగా ఘర్షణ జరగడం ఫలితంగా పశ్చిమ ఆసియా లో మానవీయ సంక్షోభం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఆయిల్ ధరలు పెరగడం, షిప్పింగ్ మార్గాల్లో అంతరాయాలు రావడం వంటి ప్రపంచ ఆర్థిక ప్రభావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఇది కేవలం రెండు దేశాల మధ్య మిలిటరీ కాంక్షల పోరాటం కాదు. ఇది మతం, రాజకీయ స్వాధీనం, భద్రతా ఆందోళన, ప్రపంచ శక్తుల ప్రయోజనాల మిశ్రమ సమీకరణ. ఈ మినీ యుద్ధం ఇక మౌలికంగా మార్చుకునే ప్రమాదమున్నది. చరిత్ర గమనాన్ని చూసినట్లయితే, 2006 హిజ్బుల్లా–ఇజ్రాయిల్ యుద్ధం, 2019 సౌదీ అరాంకోపై డ్రోన్ దాడి, 2021 గాజా సంక్షోభం వంటి ఉదాహరణలు మిడిల్ ఈస్ట్‌లో ఎప్పుడెప్పుడు మంటలు చెలరేగే అవకాశం ఉందని స్పష్టం చేస్తాయి. ఈ నేపథ్యంలో, శాంతి కోరిక కేవలం మాటలకే పరిమితమై పోకుండా, ప్రాతినిధ్య సమూహాల నడుమ చర్చల వేదికలు ఏర్పాటు చేయాలి. ఇజ్రాయిల్‌కు భద్రతా హామీ, ఇరాన్‌కు అణు అభివృద్ధిపై పారదర్శకత – ఈ రెండు అంశాలు ఒకే సమయంలో సాధ్యమవ్వాలి. లేకపోతే మిడిల్ ఈస్ట్‌లోని అగ్ని పర్వతం మళ్లీ బద్దలయ్యే ప్రమాదం తప్పదు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# యాచక దశ నుండి తెలంగాణ శాసక దశకు రావాలి

తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ (ఆగష్టు 6, 1934– జూన్ 21, 2011) వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామ శివారు అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్ డీ పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్– ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పేవారు. జయశంకర్ 2011, జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. 1934, ఆగస్టు 6న వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట లో జయశంకర్ జన్మించారు. తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంత రావు. ఆయనకు ముగ్గురు అన్న దమ్ములు, ముగ్గురు అక్క చెల్లెళ్లు. జయశంకర్ తల్లిదండ్రులకు రెండో సంతానం. సొంత కుటుంబాన్ని నిర్మించు కోకుండా, తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి, ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలి పోయారు. బెనారస్, అలీగఢ్ విశ్వ విద్యాలయాల నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పీహెచ్ డీ చేశారు. 1975 నుంచి 1979 వరకు వరంగల్ లోని సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేశారు. 1979 నుంచి 1981 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్ 1991 నుంచి 1994 వరకు ఆదే యూనివర్శిటీకి ఉప కులపతిగా పని చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకునిగా 1954 లో ఫజల్ అలీ కమిషన్ కు నివేదిక ఇచ్చారు. కె.సి.ఆర్ కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశారు. తెలంగాణ లోనే



కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారు. జయశంకర్ తన ఆ ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారు. "అబ్ తొ ఏక్ హీ ఖ్వాయిష్ హై, వొ తెలంగాణ దేఖ్నా బెర్ మర్దనా" (ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి. తర్వాత మరణించాలి అని అనేవారు. తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా విదేశాల్లో సైతం వ్యాప్తి చేయడంలో ఆయన పాత్ర మరవ లేనిది. ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు. 1952 నాన్ ముల్కీ, ఉద్యమం లోకి ఉరికి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించాడు. ఎవరూ మాట్లాడటానికి సాహసించని కాలంలోనే 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను ఎండగట్టిన ధీశాలి జయశంకర్. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన అపర మేధావి కొత్తపల్లి జయశంకర్. అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి, ఆచరించిన మహనీయులు. తెలంగాణ డిమాండ్ ను 1969 నుంచి నిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసిన మేధావి ఆయన. తెలంగాణ లోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గళాన్ని అందుకున్నది. ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికల మీద , విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట యోధులు. "మా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి. యాచక దశ నుంచి శాసక దశకు తెలంగాణ రావాలి! మా తెలంగాణ మాగ్గావాలి..!! యాభై ఏళ్లుగా ఇదే ఆకాంక్ష.. ఇదే శ్వాస.. ఇదే లక్ష్యం... ఇదే జీవితం.. ఇందులోనే మరణం!" అని ఉద్యమాన్ని శ్వాసించిన మహోపాధ్యాయుడు ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్, రెండేళ్లు గొంతు క్యాన్సర్ తో బాధపడ్డారు. మీరు చేయాల్సింది మీరు చేశారు. ఈ సమయంలో నేను ఇక్కడ ఇక ఉండలేను. నేను వరంగల్ కు పోతాను. నన్ను పంపండి' అంటూ ఆయన పుట్టిన గడ్డమీద మమకారంతో వరంగల్ వచ్చారు. ఇంట్లోనే వైద్యులు ఆయనకు అన్నిరకాల వైద్యసేవలు అందించారు. 2011 జూన్ 21న తెల్లవారు జాము నుంచి ఆయన పల్స్ రేట్ పడిపోవడంతో ఆక్సిజన్ అందించారు. చివరకు అదేరోజు ఉదయం 11.30 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారు. వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని వారిలో నూరిపోశారు. ఎమర్జెన్సీ కాలంలో ఆయన సీకేఎం కళాశాలకు ప్రిన్సిపల్ గా పనిచేశారు. సీకేఎం కళాశాల అంటేనే, జిల్లాలో "విప్లవ విద్యార్థి ఉద్యమానికి" కేంద్రంగా అప్పట్లో పేరుండేది. విప్లవకవి వరవరరావు లాంటి వాళ్లు ఆ కాలేజీలో అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమర్జెన్సీ గడ్డురోజుల్లో ఆయన కళాశాలను నడిపి, ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని ఆయన నిర్బంధం నుంచి కాపాడారు. ఆయన అధ్యాపకుడిగా హన్మకొండలోని మల్టీపర్పస్ స్కూల్లో మొదట తెలుగు బోధించారు. ఒక అధ్యాపకున్ని విద్యార్థులు గుర్తు పెట్టుకోవడం సర్వసాధారణమే కానీ, ఒక అధ్యాపకుడే తన విద్యార్థుల్ని గుర్తుపెట్టుకొని, పేరు పెట్టి పిలవడం, ఒక్క జయశంకర్ సార్ కు సాధ్యం అంటూ ఆయనకు తనకు 35 ఏళ్ల అనుబంధం ఉందని, ప్రముఖ సాహితివేత్త రామశాస్త్రి చెప్పేవారు. జయశంకర్ విద్యార్థుల్లో అనేక మంది దేశ విదేశాల్లో ప్రస్తుతం ప్రముఖ స్థానంలో ఉన్నారు. వీరిలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, ప్రొఫెసర్ కే. సీతా రామావు తదితరులు అనేక మందికి ఆదర్శ గురువు జయశంకర్

# ఆరోగ్యం కోసం యోగాభ్యాసం

అష్టఐశ్వర్యాలు, విలాసవంతమైన సౌకర్యాలు ఎన్ని ఉన్నా ఆరోగ్యం



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

జతకూడని జీవితాలు దుర్భరమే కదా. అనారోగ్యం చుట్టుముట్టినపుడు ఆరోగ్యం ప్రాధాన్యత అవగతం అవుతుంది. లక్షల ఖరీదైన మంచం, పరుపులు ఉన్నప్పటికీ పడుకోగానే నిద్రరాని వారు అభాగ్య నిరుపేదలే అవుతారు. ఔషధాలు కొనవచ్చు కాని, ఆరోగ్యాన్ని కొనలేము అన్నటికీ. ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య సంరక్షణకు గొడుగులు పట్టాలి. నిత్యం ఓ గంట లేదా అరగంట ఆరోగ్య భాగ్యానికి కేటాయించాలి. జ్వరం లేకపోవడం ఆరోగ్యంగా ఉన్నట్లు కాదని తెలుసుకోవాలి. 'యోగా' అనే పదానికి అర్థం 'ఐక్యత' లేదా 'కలయిక' అని తెలుసుకోవాలి. ఒక వ్యక్తి శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా, భావోద్వేగభరితంగా, సామాజికంగా, సాంస్కృతికంగా సమతుల్యంగా ఉన్నపుడే పూర్తి ఆరోగ్యం, శ్రేయస్సు (వెల్–బీయింగ్) ఒనగూడుతుందని ఐరాస – డబ్ల్యూహెచ్ఓ నిర్వచించింది. సనాతన భవ్య భారతానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని బహుకరిస్తున్న యోగా నినాదంగా "సర్వే సంతు నిరామయ (రోగాలకు దూరంగా ప్రజానీకం)" ధ్వనిస్తున్నది. సనాతనం భారత నాగరికత ప్రపంచ మానవాళికి అందించిన దివ్య ఆరోగ్య అస్త్రంగా "యోగా ప్రక్రియ" నేడు ప్రపంచవ్యాప్తంగా బహుళ ప్రచారం పొందుతున్నది. శాస్త్రీయ పద్ధతుల్లా శరీర అవయవాల కదలికలు, శ్వాస క్రియలు, ఏకాగ్రతకు ఉపకరించే శారీరక–మానసిక శ్రేయస్సు కోసం పాటించే అభ్యాసాలను వివరించే శాస్త్రమే "యోగా ప్రక్రియ" అని అర్థం చేసుకోవాలి. యోగా ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 21 జూన్‌న "అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఇంటర్నేషనల్ యోగా డే)" పాటించుట 21 జూన్ 2015 నుంచి ఆనవాయితీగా మారింది. అనారోగ్యాల నుంచి ఆరోగ్యం వైపు, ఆరోగ్యాన్ని ఆలింగనం చేసుకోవడం, మానసిక వికాసం పొందడం, పూర్తి మానవ శ్రేయస్సుకు ఉపకరించడమే లక్ష్యంగా యోగా వినియోగపడుతున్నది. అంతర్జాతీయ యోగా దినోత్సవం–2025 ఇతివృత్తంగా "ఒకే ధరణి, ఒకే ఆరోగ్యం కోసం యోగాభ్యాసం (యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్)" అనబడే అంశాన్ని ఎంపిక చేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. పర్యావరణ ఆరోగ్యంతో మానవాళి ఆరోగ్యం ఆధారపడి ఉందని, భూమాతను పరిశుభ్రంగా ఉంచినపుడే జీవకోటి ఆరోగ్యం సిద్ధిస్తుందని మనకు తెలుసు. యోగాభాస్యం చేసుకుంటూ, భూగ్రహం కాలుష్యన్ని కట్టడి చేసుకుంటూ మానవాళి ఆయురారోగ్యాలతో జీవితాలను కొనసాగించాలని ఈ వేదిక ప్రచారం చేస్తున్నది. యోగాభ్యాసం ఆచరించిన వారికి శరీర అవయవాలు తేలికగా కదలడం, శరీరం దృఢ పడడం, కండరాలు–కీళ్లు బలపడడం, అవయవ సమతుల్యత/సమన్వయం పెరగడం, హృదయ ఆరోగ్యం మెరుగుపడడం, శ్వాస క్రియ గాడిన పడడం, పలు రకాల నొప్పులు తగ్గడం, జీవనశైలి రుగ్మతలైన బిపీ–షుగర్లు అదుపులో ఉండడం లాంటి శారీరక ప్రయోజనాలు కలుగుతాయి. వీటికి తోడుగా ఒత్తిడి–ఆందోళన–ఆవేదనలు తగ్గడం, మూడ్ స్థిరంగా ఉండడం, నాణ్యమైన నిద్ర రావడం, ఏకాగ్రత–స్పష్టత పెరగడం, భావోద్వేగ నియంత్రణ ఫలించడం, మానసిక ప్రశాంతత ఒనగూడడం లాంటి మానసిక ప్రయోజనాలు యోగాభ్యాసం వల్ల కలుగుతాయి. ఇలా శారీరక సమతుల్యతతో మానసిక సమన్వయం కూడా జతకూడితే పూర్తి శ్రేయస్సు కలుగుతుందనితెలుసుకోవాలి. వీటికి తోడుగా యోగా బోధనలో భాగంగా కాలుష్యరహిత జీవన విధానం కూడా పరిచయం చేయడం జరుగుతుందని తెలుసుకోవాలి. ఎముకలకు సంబంధించిన చికిత్సలు, స్ట్రోక్ రికవరీ, దీర్ఘకాలిక బెడ్ రెస్ట్ తీసుకోవడం, నొప్పులకు వైద్యం, క్యాన్సర్ రికవరీ, ప్రసవం అయిన అనారోగ్య తల్లులు లాంటి వారు పరిమిత స్థాయిలో నిపుణుల సమక్షంలో యోగా పాటిస్తే ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలుసుకోవాలి. తొలిసారి యోగా చేస్తున్న వ్యక్తులకు పరిచయం చేసే యోగాసన ప్రక్రియల్లో తాడాసనా, బాలాసనా, భుజంగాసనా, మార్జరియాసన–బిటిలాసనా, సుఖాసనా, సేతుబంధాసనా లాంటివని బహుళ ప్రచారం పొందాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేదికగా స్థానికంగా యోగా శిబిరాల నిర్వహణ, ఆన్‌లైన్ తరగతులు, హరిత యోగా, మాస్ యోగా, శ్వాసక్రియ అభ్యాసాలు, యోగా ప్రయోజనాల పట్ల అవగాహనలు–కార్యశాలలు–సదస్సులు, యోగా ప్రక్రియలో దాగిన అనంత శక్తిని వివరించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించాలి. రోజూ గంట తరబడి సమయం వెచ్చించాల్సిన పని లేదని, కనీసం 30 నిమిషాల యోగా ఏకాగ్రత సరిపోతుందని మనందరం తెలుసుకోవాలి. ఒకే సారి ఒక భంగిమ, ఒక శ్వాస, ఒక కదలిక చేయడమే యోగా ప్రక్రియకు పునాది.ఆరోగ్యకర ధరిణితో మానవుడు స్నేహం చేసినపుడే జీవకోటి సంపూర్ణ ఆరోగ్యం ఫలిస్తుందని తెలుసు కోవాలి. యోగాకు మన జీవనశైలిలో తగు సమయాన్ని ఇవ్వాలి, సంపూర్ణ శ్రేయస్సును పొందాలి.

# సుస్వర సంగీతాన్ని ఆస్వాదించని వారుంటారా ?

'శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణిః' అని ఆర్యోక్తి. అనగా శిశువులు, పశువులు, పావులు కూడా సంగీతాన్ని ఆస్వాదిస్తాయి. మానసిక స్థితిని నియంత్రించడానికి సంగీతం ఒక గొప్ప మార్గం. ఆది ప్రణవనాదమైన "ఓంకారం" నుంచి సంగీతం ఉద్భవించింది. సంగీత సాధన ద్వారా ఏకాగ్రత, మేధో వికాసం పెరుగుతాయి. సంగీతం ఓ విశ్వ భాష. సంగీతానికి పేద ధనిక, కుల మతాల, ప్రాంత, సరిహద్దులు, సాంస్కృతులు, వర్ణ–వర్గ వివక్షలు, భాషా బేధాలు ఉండవు. సుస్వర సంగీతం అందరినీ అలరిస్తుంది. సంగీత సాధన ఓ దివ్య తపస్సు. సంగీత సాగరంలో ఈదిన వారికి శారీరక, మానసిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక, సామాజిక సమతుల్యత సిద్ధిస్తుంది. కష్టాల నుంచి సుఖాలకు, మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత వైపుకు, చీకటి నుంచి వెలుతురు వైపుకు నడిపించే పవిత్ర మాద్యమమే సంగీతం అవుతుంది. సంగీత విద్వాంసులు, సంగీతాన్ని వృత్తిగా చేపట్టిన వారు, సంగీత పాఠశాలలు, ఆర్కెస్ట్రా సమూహాలు, సంగీతాభిమానులను ఏకం చేసే కార్యక్రమాలు నిరంతరం జరగాలి. ఓ భాషకంటూ లేని మహాద్భుత మాద్యమంగా సంగీతం మనసును ఉల్లాస పరిచి మానసిక ఆరోగ్యాన్ని పెంచుతుంది. ప్రపంచ మానవాళిని ఏకం చేస్తున్న శక్తివంతమైన సాధనం అయిన సంగీతం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, సంగీత సాధనకు ప్రోత్సహించడం, సంగీత విద్వాంసులను సన్మానించుకోవడం లాంటి పవిత్ర కార్యక్రమాలను నిర్వహించడానికి 1982 నుంచి ప్రతి ఏట 21 జూన్ రోజున "ప్రపంచ సంగీత దినోత్సవం (వరల్డ్ మ్యూజిక్ డే)" నిర్వహించడం సముచితంగా ఉన్నది. శాస్త్రీయ సంగీత స్వరాలు తెలియకపోయినా దానిని ఆస్వాదించడం మనకు తెలుసు. ప్రపంచ సంగీత దినోత్సవ వేదికగా సంగీత పోటీలను నిర్వహించడం, సంగీత విద్వాంసుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, సామాన్యులకు సంగీత శక్తిని వివరించడం, సరి కొత్త సంగీత ప్రయోగాలు చేయడం, సంగీత నైపుణ్యాలను వినిమయం చేసుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. ప్రపంచ సంగీత దినోత్సవం–2025 ఇతివృత్తంగా "సామరస్యం ద్వారా ఉపశమనం (హీలింగ్ త్రూ హార్మొనీ)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. భారతీయ సంగీత ప్రపంచంలో స్వరాల అమరికలను రాగాల రూపంలో వ్యక్తం చేస్తారు. సప్తస్వరాలైన స,రి,గ,మ,ప,ద,ని ఆధారంగా మన సంగీతం సుసంపన్నం అవుతున్నది. భారతీయ సంగీతంలో 72 మేళకర్త రాగాలు ప్రాథమికమైనవి. వీటి నుంచే అనేక జన్య రాగాలు ఉద్భవించాయి. బైరవి, భైరవ్, యమన్, భూపాలి, ఖమాజ్, దేస్, దుర్గ, బృందావనిసారంగ్ లాంటి పలు ముఖ్య రాగాలు ఉన్నాయి. భారతీయ శాస్త్రీయ సంగీతం హిందూస్తానీ, కర్ణాటక అనబడే రెండు ప్రధాన రకాలుగా విభజించబడింది. వీటికి తోడుగా ఆధునిక భారతం జానపద, భక్తి, భాంగ్రా, సినీ సంగీతం, రాక్, పాప్, బ్లూస్, జజ్ లాంటిఅనేక సంగీత రకాలు పుట్టుకు వస్తున్నాయి. ప్రముఖ భారతీయ సంగీతాన్ని సుసంపన్నం చేసిన విద్యాంసుల జాబితాలో పండిట్ రవిశంకర్, లతా మంగేష్కర్, ఏ ఆర్ రహెమాన్, ఆర్డీ బర్మన్, పండిట్ భీంసేన్ జోషి, హరిప్రసాద్? చౌరాసియా, ఉస్తాద్? బిస్మిల్లా ఖాన్, వినాయకరామ్, పండిట్ శివకుమార్ శర్మ లాంటి ఎందరో ఉన్నారు. భారతీయ మహిళా సంగీత విద్వాంసుల జాబితాలో ఎం ఎస్ సుబ్బలక్ష్మి, గంగూబాయి హంగల్, అన్నపూర్ణ దేవి, లతా మంగేష్కర్, ఆశా భోంస్లే, శ్రేయ ఘోషల్, సన్నిధి చౌహాన్ లాంటి వారితో పాటు సంగీత మార్గదర్శకులుగా అనుష్క శంకర్, బాంబే జయశ్రీ లాంటి పలువురు ఉన్నారు. సంగీతం ప్రజలను ఏకం చేస్తుంది.

## పారిశుద్ధ కార్మికులకు ఆర్థిక సాయం అందించిన బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



ఊర్కొండ న్యూస జూన్ 19(వుదయం ప్రతినిధి) : నాగర్ కర్నూల్ జిల్లా ఉరవకొండ మండలం కేంద్రంలో ఈ రోజు ఊరుకొండ మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. పారిశుధ్య కార్మికుల కు గత మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతు వారి సమస్యలు మండల పారిశుధ్య కార్మికుల యూనియన్ లీడర్ చంద్రయ్య రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వివరించడం జరిగింది వారి సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి న్యాయం జరిగే విధంగా అధికారులతో మాట్లాడుతానని మాట ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఒక్కొక్కరికి 25 కేజీ బియ్యం 4గురు పారిశుధ్య కార్మికులకు ఎంజేర్యు వసేన సభ్యుల ద్వారా సహాయంచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్ బండి మల్లేష్ కొమ్ము శ్రీను రాచకొండ గోపి ఆంజనేయులు వెంకటయ్య హరీష్ ఆకుల కుమార్ లక్ష్మణ్ కుమార్ గౌడ్ ఆంజనేయులు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు

## మధిరలో 4వేల మందికి పైగా యోగ పై అవగాహన కల్పించి,నేర్పిన యోగా గురూజీ శ్రీనివాస్

**-గత 30 సంవత్సరాల నుంచి కూడా ఉచిత యోగా శిక్షణ**
**-ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచ యోగ డే రోజున ఘనంగా నిర్వహిస్తున్న యోగ డే కార్యక్రమం**



జూన్ 20 (వుదయం ప్రతినిధి): మధిర మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న యోగా గురూజీ నాళ్ళ శ్రీనివాసరావు గత 30 సంవత్సరాల నుంచి కూడా ఉచితంగా యోగ నేర్పుతూ, సాధన చేస్తూ మధిర మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు దాదాపు 4 వేల మందికి పైగా యోగ నేర్పించడం జరిగిందని తెలియజేసినారు. యోగ గురూజీ నాళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా విశిష్టత అనేది ప్రతి ఒక్కరికి తెలియచేయాలి. భారతీయ సంస్కృతిలో భాగమైన యోగా విశిష్టతను ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మధిర యోగ గురూజి నాళ్ళ శ్రీనివాసరావు తెలిపారు. యోగ తో మానసిక ప్రశాంతత, రుగ్మతలు కు దూరంగా ఉండటానికి, యోగ వలన ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని యోగ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని యోగా ద్వారా ఆరోగ్య పరిరక్షణ పలు రకాల వ్యాధుల నియంత్రణ కు ఉపయోగపడుతుందని దీర్ఘకాలిక వ్యాధులకు ఈ యోగ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్క మానవుడు కూడా మన నిత్యవసర వస్తువుల్లో భాగంగానే ప్రతిరోజు ఒక గంట వ్యాయామము లేక యోగ సాధన చేయాలని, యోగా వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. గత ఎన్నో సంవత్సరాలుగా యోగ సాధన చేస్తూ నేర్పిస్తూ ఎంతోమందికి యోగాసనాలు, ధ్యానం, ప్రాణాయామాలు నేర్పించి ఇప్పటికీ కూడా ప్రతిరోజు ఉదయం క్లాసులు ఉచితంగా నేర్పించడం వలన ప్రతిరోజు సాధన చేసిన వ్యక్తులకి ప్రయోజనం చేకూరిందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఎన్ని కోట్లు సంపాదించినా ఆరోగ్యము సరిగా లేకపోతే ఉపయోగమే లేదు. కావున ఆరోగ్యమే మహాభాగ్యం అందువలన ప్రతి ఒక్కరూ కూడా ఏదో ఒక వ్యాయామం రోజుకు గంట పాటు చేసి అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

## యోగాతోనే మానసిక శారీరక శ్రేయస్సు

**-ప్రధానోపాధ్యాయురాలు భారతి**



నారాయణపేట టౌన్ జూన్ 20(వుదయం ప్రతినిధి) యోగాతోనే మానసిక శారీరక శ్రేయస్సు లభిస్తుందని జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి అన్నారు. పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు యోగ ఆకారంతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారని ప్రాచీన భారతీయ సాంప్రదాయమైన యోగ ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడం ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నారు అని విద్యార్థులకు గుర్తు చేశారు. ప్రతి సంవత్సరానికి యోగ డేకు ఒక థీమ్ ఉంటుందని యోగా వలన మానసిక శారీరిక శ్రేయస్సు తో పాటు పర్యావరణ సామరస్యాన్ని పెంపొందించడం దీని ఉద్దేశము అన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే యోగ పై అవగాహన కల్పించి నేర్పించాలని వారు పెద్దయిన తర్వాత ఆరోగ్యంగా ఉంటారని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం భాను ప్రకాష్, నిర్మల,నర్సింలు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోడుభూముల్లో ఫారెస్టు అధికారుల దౌర్జన్యం ఆపాలి.

**-పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే.**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్, సాబీర్ పాషా.**



చంద్రుగొండ,జూన్ 20: ( వుదయం ప్రతినిధి): గత ప్రభుత్వం ఇచ్చిన పోడుభూముల్లో ఫారెస్టు అధికారుల దౌర్జన్యం చేయడం ఆపాలని, పట్టాలు రాని పోడుభూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శుక్రవారం దామరచర్ల గ్రామంలో అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల సిపిఐ మండల మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ... భూభారతి చట్టం ద్వారా సాదబైనామా కలిగిన ప్రతి రైతు సాగుభూమికి పట్టాలు ఇవ్వాలన్నారు. గతంలో ఏజెన్సీ చట్టాలకు లోబడి గిరిజన, గిరిజనేతరులు కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించాలన్నారు. ఏండ్లుగా రైతులు సాగు చేసుకుంటున్న అన్ని రకాల భూములకు పట్టాలు మంజూరి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా నాయకులు జమలయ్య, గార్లపాటి రామనాథం, నరేరెళ్ల రమేష్, నరాటి ప్రసాద్, సలీం, గడ్డిపాటి వెంకటేశ్వరరావు, బొర్రా కేశవులు, ఊకే నరాయణ, తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు



బెల్లంపల్లి, జూన్20 (వుదయం ప్రతినిధి)ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో విడతల వారిగా అర్హులైన ప్రతి పేదోడికి ఇల్లు ఇచ్చి తీరుతామని రేచిని కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి భాస్కర్ గౌడ్ అన్నారు. శుక్రవారం తాండూరు మండలం రేచినీలో లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి, ముగ్గులు పొరిచారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కల నిజం చేసిందని తెలిపారు. గత పేదోనికి ఒక్క ఇల్లు, రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు రాజకీయ పబ్బం కోసం చెప్పే మాటలు నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవారికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కావ్య, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, నాయకులు వెంకగౌడ్, షేక్ అహ్మద్, సోమయ్య, శ్రీనివాస్, ఆనంద్, రాజేశం, పోషం, అభి, హరిక్రిష్ణ, శ్రీధర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతులకు రైతు భరోసా.!

కరీంనగర్,జిల్లా జూన్ 19(వుదయం ప్రతినిధి) :కరీంనగర్ జిల్లాలో కొత్తగా మంగళవారం రోజున మరో 27,307 మంది ఖాతాల్లో రైతుభరోసా డబ్బులు జమ అయినట్లు తెలిపారు. వానాకాలం పంటకుగాను మొదటి విడతలో సోమవారం రోజున రెండు ఎకరాల లోపున్న 1,24,727 మంది రైతులకు రూ.66 కోట్లు జమ చేశారు. రెండో రోజు మంగళవారం రోజున కొత్తగా 27,307 మంది రైతుల ఖాతాల్లో ఎకరాకు రూ.6 వేల చొప్పున రూ.40 కోట్ల నిధులు విడుదల చేశారు. మిగిలిన రైతులందరికీ తప్పకుండా నిధులు జమ చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు ప్రకటించారు. గత యాసంగికి మూడు నుంచి మూడున్నర ఎక రాల వరకు భూమి ఉన్న రైతులకు మాత్రమే నిధులు జమ య్యాయి. ఇప్పుడు సైతం డిజిటల్ క్రాప్ సర్వే ప్రకారం సాగు చేసిన రైతులకే నిధులు జమయ్యాయి. ఈనెల 5వ తేదీలోపు కొత్తగా పట్టాదారు పాసు స్తకం పొందిన రైతులు ఈనెల 20లోగా రైతుభరోసాకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా వ్యవ సాయాధికారిణి భాగ్యలక్ష్మి తెలిపారు. సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద వివరాలు నమోదు చేసు కోవాలని సూచించారు. గత సీజన్లో వివిధ సాంకేతిక కారణాలతో రైతుభరోసా రాని రైతులు వారి ఖాతా వివరాలను మరోసారి సంబంధిత వ్యవసాయ అధికారికి సమర్పించలన్నారు

## గ్రామ సమాఖ్య పదాధికారులకు శిక్షణ కార్యక్రమం



జూన్ 20 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ ) దమ్మపేట మండలం గ్రామ సమాఖ్య పదాతికారుల ఆఫీస్ బేరర్స్ 3 రోజులు శిక్షణ కార్యక్రమం, గ్రామీణ పేదరిక నిర్ములన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో, నూతనంగా ఎన్నిక అయినటువంటి పాలకవర్గ సభ్యులకు,మూడు రోజులు శిక్షణ కార్యక్రమం స్టేట్ రిసోర్స్ పర్సన్ లు ఎస్ రమాదేవి, వి రమా లు ప్రారంభించారు, ఈ శిక్షణ కార్యక్రమం లో గ్రామాల్లో ని స్వయం సహాయక సంఘాలు, గ్రామ సమాఖ్య, సమావేశ నిర్వహిన పద్ధతులు, ఆర్థిక లావాదేవీల నిర్వహణ, రుణాలు సద్వినియోగం, నూతన ఆదాయభివృద్ధి కార్యక్రమం లు పుస్తకనిర్వహణ, సామాజిక చైతన్య కార్యక్రమం లు, తదితర అంశాలు పై మూడు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో గ్రామ సమాఖ్య పాలకవర్గ సభ్యులు,ఎపిఎం వినోద్ క్రాంతి, సీసీ లు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సత్తిబాబు, చిట్టి, సాయమ్మ, మండల సమాఖ్య అధ్యక్షులు నాగమణి, కార్యదర్శి కవిత, కోశాధికారి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ప్రణాళికాబద్ధంగా సాకి చెరువు అభివృద్ధి ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు జూన్ 20(వుదయం ప్రతినిధి) పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువును ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 7 కోట్ల రూపాయలతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణ ప్రజల కోసం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, మత్స్యకార సహకార సంఘం ప్రతినిధులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను మర్యాద పూర్వకంగా కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా: జూన్, 20 (వుదయం) ప్రతినిధి: ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నియమితులైన సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ కూడా విజయరమణ రావుతో కలిసి ఉన్నారు.విభజన తర్వాత ఏర్పడిన జిల్లాల్లో సమన్వయం, అభివృద్ధి పట్ల మంత్రి దృష్టిని ఎమ్మెల్యే అభినందించారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఈ సందర్భంగా చర్చ జరిగింది.

## మధిర బంజారాకాలనీ పాఠశాలకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది



మధిర జూన్ 19 (వుదయం ప్రతినిధి) ఎంపీపీఎస్ బంజారా కాలనీ పాఠశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్ యు హెచ్ సి యూనియన్ వారు ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఇండియా బ్యాంక్ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలకు స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని, పేద విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అభినందిస్తూ, విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రాజు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బందిని అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు ఏం శాంత కుమారి, బ్యాంక్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఆర్ టియు మధిర మండలశాఖ ఆధ్వర్యంలో 2025 సభ్యత్వం,జనరల్ ఫండ్ క్యాంపెయిన్



మధిర జూన్ 20 (వుదయం ప్రతినిధి) పిఆర్ టియు మధిర మండలశాఖ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి సంఘ సభ్యత్వం,జనరల్ ఫండ్ క్యాంపెయిన్ ను మండలంలోఘనంగా ప్రారంభించామని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలె సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోరామచంద్రాపురం,జాలిముడి మల్లారం, సిరిపురం,మాటూరు, మర్లపాడు నిదానపురం,జిలుగుమాడు తదితర పాఠశాలలో ఉపాధ్యాయులందరిని కలుసుకొని సంఘ సభ్యత్వం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ క్యాంపెయిన్ లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయుల సంక్షేమానికి పిఆర్టియు ఎంతో కృషి చేసిందని భవిష్యత్తులో కూడా విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుంటామని పేర్కొన్నారు. నల్గొండ, ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి ఆర్ టి యు అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించి పిఆర్ టియు కు అండగా నిలిచిన ప్రతి ఉపాధ్యాయునికి, అధ్యాపకునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. పబ్లిక్ స్కూల్ స్థాపన పేరుతో పాఠశాలలను విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని ప్రస్తుతం ఉన్న పాఠశాలలనే అభివృద్ధి చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు మంజూరు, పిఆర్సి తదితర సమస్యల పరిష్కారానికి పిఆర్ టియు కృషి చేస్తుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పోలె సుధాకర్ ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి జిల్లా భాద్యులు సిహెచ్ వి రవికుమార్,కొమ్ము శ్రీనివాసరావు రాష్ట్ర బాధ్యులుఎస్.కె,మదార్, తూమాటి కృష్ణారెడ్డి, నాయకులు కొలగాని ప్రసాదరావు, కె,శాంత బాబు, మల్లెల శ్రీనివాస్,ఎం, బాబు రాజా,డి, శ్యామల రావు,ఎం,నాగేశ్వరరావు రుద్రపోగు శ్రీను జి, కేశవులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రాధాన్యత.


**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**



చంద్రుగొండ, జూన్20 ( వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో అభివృద్ధి పనులకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ, నిర్మించిన సిసిరోడ్ల శిలాఫలకలను అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. సీతాయిగూడెం గ్రామంలో రూ.3.20కోట్లతో మంజూరైనా బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణ పనులు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తునే, కొత్త పథకాలను పేదల కోసం ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్, ఎంపిడిఓ అశోక్, తహసీల్దార్సం ధ్యరాణి, నాయకులు ప్రజాప్రతినిధులు అంకిరెడ్డి క్రిష్ణారెడ్డి, మాలోత్ భోజ్యానాయక్, నల్లమోతు రమణ, గుగులోత్ బాబు, సయ్యద్ షఫీ, ధరావత్ రామారావు,బొర్రా సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## త్వరలో గండిగూడెం ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం.

**-ఐదు కోట్ల రూపాయలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం**
**-రెండు కోట్ల రూపాయల సొంత నిధులు కేటాయింపు.**



సంగారెడ్డి జిల్లా, అమీన్పూర్ మండలం, గండిగూడెం జూన్ 20: ( వుదయం ప్రతినిధి): అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని గండిగూడెంలో ఐదు కోట్ల రూపాయలతో నిర్మించిన ఫంక్షన్ హాల్ లో అతి త్వరలో ప్రారంభించినున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఫంక్షన్ హాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫంక్షన్ హాల్ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. హాల్ నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయల సొంత నిధులు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఆధునిక వసతులతో ప్రజలందరికీ ఉపయోగపడేలా దీనిని తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. సుల్తాన్పూర్, దాయర, వడకపల్లి, జానకంపేట, తదితర గ్రామాల ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వివాహది శుభకార్యాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. అనంతరం ఫంక్షన్ హాల్ సమీపంలో నిర్మిస్తున్న గ్రామ దేవతల ఆలయాలను పరిశీలించారు. త్వరలోనే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనంతరం సుల్తాన్పూర్ మల్లన్న గుడి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు రాజు, సత్యనారాయణ, భాస్కర్ గౌడ్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# పోల్ టాక్స్ రద్దు చేయాలని ట్రాన్స్ కో సిఎండి వరుణ్ రెడ్డికి వినతి



వరంగల్ జూన్ 20 ( వుదయం ప్రతినిధి): ఖానాపురం కేబుల్ ఆపరేటర్లు సంఘం, ఉమ్మడి వరంగల్ జిల్లా కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోల్ టాక్స్ రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం ఖానాపురం మండల అధ్యక్షుడు మెరుగు గంగాధర్ ఆధ్వర్యంలో కేబుల్ ఆపరేటర్లు అందరూ కలిసి సిఎండి వరుణ్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఎండి వరుణ్ రెడ్డి ఆపరేటర్ల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్ల సమస్య మా దృష్టి లో ఉందని, ఎన్నో ఏళ్లుగా ప్రజల వినోదానికి అనుగుణంగా కేబుల్ టీవీ ప్రసారాలను కొనసాగిస్తున్న కేబుల్ ఆపరేటర్ల పోల్ టాక్స్ ఏళ్ల తరబడి కొంత భాగం పోల్ టాక్స్ చెల్లిస్తు వస్తున్నారని నూతన విధానం వారికి భారంగా మారకుండా విద్యుత్ శాఖ అధికారులతో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కేబుల్ ఆపరేటర్ అధ్యక్షులు పాల్వంచ కోటేశ్వరరావు నర్సంపేట డివిజన్ అధ్యక్షులు జి రాజు కూన చక్రవర్తి గోపు వేణుగోపాల్ రెడ్డి భవాని శంకర్ మల్లారెడ్డి ఉమాశంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మేడియాటెక్ డైమెన్సిటీ 8450 మొబైల్ ప్లాట్‌ఫారమ్ ఆవిష్కరణ

## డైమెన్సిటీ సమ్మిట్ 2025లో ఎ ఆధారిత సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శన




న్యూ ఢిల్లీ జూన్ 20 ( వుదయం ప్రతినిధి): ప్రపంచంలోనే అగ్రగామి ఫాబ్‌లెస్ సెమీకండక్టర్ కంపెనీ అయిన మేడియాటెక్, ప్రతి ఏడాదీ సుమారు 2 బిలియన్ల కనెక్ట్ చేయబడిన పరికరాలకు శక్తినందిస్తున్న కంపెనీ, మేడియాటెక్ డైమెన్సిటీ 8450 ను మేడియాటెక్ ఇండియా డైమెన్సిటీ సమ్మిట్‌లో ఆవిష్కరించింది. ఈ ప్రీమియం 5 జి స్మార్ట్‌ఫోన్ చిప్ అసాధారణమైన పనితీరు, సామర్థ్యం, మరియు కనెక్టివిటీని అందించడానికి రూపొందించబడింది. ఈ సమ్మిట్ మేడియాటెక్ కనెక్ట్ సమాజానికి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా జరుపుకుంది, ఇది టెక్ అభిరుచికరులు మరియు అభిమానులతో కూడిన సమూహం, మేడియాటెక్ డైమెన్సిటీ పరికరాలను ఉపయోగించి గేమింగ్ టోర్నమెంట్ నిర్వహించబడింది. ఈ ఈవెంట్‌లో ఫ్లాగ్‌షిప్, ప్రీమియం, మరియు ఎంట్రీ-లెవల్ స్మార్ట్‌ఫోన్ల కోసం డైమెన్సిటీ 5%+% చిప్‌సెట్ పోర్ట్‌ఫోలియోను కూడా ప్రదర్శించారు."మేడియాటెక్ డైమెన్సిటీ 8450 ఆవిష్కరణతో, మేము అగ్రగామి మొబైల్ ప్లాట్‌ఫారమ్‌ల పోర్ట్‌ఫోలియోను విస్తరించాము, పరికర తయారీదారులు వినియోగదారులు ప్రీమియం అనుభవాలను మరింత విస్తృతంగా ఎంచుకునే అవకాశం కల్పించాము. ఈ చిప్ వినియోగదారులను ఎ %×% ఇమేజింగ్ సామర్థ్యాలతో క్రియేటివిటీని వెలిబుచ్చేందుకు శక్తినిచ్చి, మొబైల్ గేమింగ్‌ను మరో స్థాయికి తీసుకువెళ్తుంది," అని మేడియాటెక్ వైర్లెస్ కమ్యూనికేషన్స్ బిజినెస్ యూనిట్ జనరల్ మేనేజర్ డాక్టర్ యెన్చి లీ తెలిపారు. "మా ఆల్ బిగ్ కోర్ డిజైన్ తో, ఇది మా ఫ్లాగ్‌షిప్ చిప్‌లలో కూడా ఫీచర్ చేయబడింది, అసాధారణమైన పనితీరు మరియు సామర్థ్యాన్ని సమర్థంగా అందిస్తున్నాం." మేడియాటెక్ డైమెన్సిటీ 8450 ముఖ్య లక్షణాలు:స్ట్రీమ్ చేయడం, ప్రసారం చేయడం, రికార్డ్ చేయడం, ఎడిట్ చేయడం, మరియు ప్రచురించడంలో అసమానమైన నాణ్యత వేగం %-% పోటీ ప్లాట్‌ఫారమ్‌ల కంటే 30% వేగంగా పనిచేస్తుంది. ఇండియా సమ్మిట్‌లో మీడియా టెక్ డెమెన్సిటీ 5జి చిప్‌సెట్‌ల ప్రత్యక్ష డెమోలు ప్రదర్శించబడ్డాయి, ఈ ఈవెంట్‌లో ఒప్పో వివో మోటోరోలా టెంకోరేడిమి వంటి ప్రముఖ ఓ ఈ ఏం భాగస్వామ్యాలను కలిపి, కంపెనీ 5 జి స్మార్ట్‌ఫోన్ పోర్ట్‌ఫోలియోలో తాజా ఆవిష్కరణలను ప్రత్యేకంగా ప్రదర్శించారు. మీడియా టెక్ డెమెన్సిటీ 5జి ఫ్యామిలీ అనేది విశ్వసనీయమైన గ్లోబల్ 5%+%, ప్రొఫెషనల్ ఇమేజింగ్, అద్భుతమైన గేమింగ్ మరియు అధునాతన %ూ×%తో వినూత్నతలో ముందుంది. 9000, 8000, 7000 మరియు 6000 సిరీస్ ఫీచర్లతో, మీడియా టెక్ డెమెన్సిటీ చిప్‌లు ఎంట్రీ-లెవెల్ నుండి ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌ల వరకు అవకాశాలను మళ్లీ నిర్వచిస్తాయి. మీడియా టెక్ డెమెన్సిటీ పోర్ట్‌ఫోలియో గురించి మరింత సమాచారం తెలుసుకోవడానికి, దయచేసి సందర్శించండి. %www.mediatek.com




# భూభారతితో రైతులుకు మేలు జరుగుతుంది

## కొమ్ము విజయ్ కుమార్



న్యూస్ కొండపాక జూన్ 20 (వుదయంప్రతినిధి): తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి పథకంలో రైతుల భూ సమస్యలు లేకుండా పారదర్శకమైన సేవలు అందించే దిశగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గత వారం రోజుల నుండి ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సదస్సులకు శుక్రవారం చివరి రోజు కావడంతో తిమ్మారెడ్డిపల్లి తో పాటు వెలికట్టలో గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులను సందర్శించారు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయకుమార్. స్థానిక తహసీల్దార్ శ్యామ్ అధ్యక్షతన కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ పాల్గొని మాట్లాతు రైతుల పాలిట గుది బండగా మారిన ధరణి స్థానంలో భూభారతి రావడం రైతులకు ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. ధరణి పోర్టల్ పేరుతో గత ప్రభుత్వం చేసిన లోటుపాట్లన్నీ ఈ భూభారతిలో సమర్థవంతంగా, సమస్య లేని వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది అన్నాడు. ధరణి రద్దుచేసి భూభారతి తీసుకొచ్చినందుకు రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని ఇది చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయి అన్నారు. అనంతరం తహసీల్దార్ శ్యామ్ మాట్లాడుతూ ఇప్పటివరకు 728 అప్లికేషన్స్ రైతుల నుంచి వచ్చాయి అన్నారు. సాధ్యమైనంత వరకు రైతుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తహసీల్దార్ తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, స్థానిక నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆకారం సరోజ శ్రీనివాస్, దుంపలపల్లి శ్రావణ్, తిమ్మారెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బ్రహ్మం, జాప్తినాచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు,వార్డ్ మెంబర్ నాగరాజు ఎన్ఎస్యుఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి భాను, సంతోష్, కిషన్, మనోజ్ కుమార్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రిన్సిపల్ ను బెదిరించిన విలేకరిపై కేసు నమోదు




జన్నారం,జూన్ 20(వుదయం విలేకరి) జన్నారం ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ బండి రాములు ను బెదిరించిన విలేకరిపై కేసు నమోదు చేశామని ఎస్సై గొల్లపల్లి అనూష పేర్కొన్నారు.గత సోమవారం రోజున ఐటిఐ కళాశాలలో ప్రిన్సిపల్ రాములు విద్యార్థులకు ట్రైనింగ్ ఇస్తుండగా జన్నారం పట్టణానికి చెందిన సూర్య రేఖ దినపత్రిక(ఈ పేపర్) విలేఖరి జమీర్ పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు.ప్రిన్సిపల్ అందుకు నిరాకరించగా ప్రిన్సిపల్ పై ఈ పేపర్లో తప్పుడు కథనాలను ప్రచురిస్తూ బెదిరింపులకు పాల్పడుతుండడంతో శుక్రవారం రోజున ప్రిన్సిపల్ రాములు జమీర్ పై ఫిర్యాదు చేశాడు.ప్రిన్సిపల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అనూష వివరించారు.

# భూ సమస్యల కొరకే భూభారతి

## నారాయణపేట జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ జూన్ 20(వుదయం ప్రతినిధి) భూ సమస్యల కొరకే భూభారతి ప్రవేశపెట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. భూభారతి రెవెన్యూ సర్వే చివరి రోజు అయిన శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కృష్ణ, మాగనూర్, తాసిల్దార్ కార్యాలయాలలో, మున్సిపాలిటీ లో నిర్వహిస్తున్న స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. జిల్లాలో ప్రతి గ్రామపంచాయతీలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని వాటిలో వచ్చిన అప్లికేషన్లను స్వీకరించి కేటగిరీల వారీగా నోటీసులు అందజేసి ఆర్. డి. ఓ. ఎమ్మార్వో స్థాయిలను ఉంటే పరిష్కరించస్తామని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 3500 అప్లికేషన్స్ వచ్చాయని తెలిపారు. గత నెల కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు గ్రామంలో నిర్వహించడం జరిగిందని వచ్చిన అప్లికేషన్లను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మాగనూర్ తహసీల్దార్ కార్యాలయం లో వచ్చిన అప్లికేషన్స్ లను పరిశీలించారు. మగనూరు లో ఇప్పటివరకు ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయని వాటిలో ఎన్ని పరిష్కరించారని తహసీల్దార్ ద్వారా తెలుసుకున్నారు. మండలం లో 264 అప్లికేషన్స్ వచ్చాయని వాటిలో 234 వరకు ఆర్డీవో, తహసీల్దార్ స్థాయిలో ఉన్నవాటిని పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు. పరిష్కరించాబడ్డ వాటిని ఎప్పటికి అప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కృష్ణ మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి లో ఎన్ని ఫిర్యాదులు అందాయి వాటిలో ఎన్ని పరిష్కరింప్పబడ్డాయి వాటి వివరాలను తెలుసుకున్నారు. కృష్ణ మండలం లోని కేజీబీవీ పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పాఠశాల లో విద్యార్థుల సంఖ్య ఇప్పటి వరకు ఎంతమంది విద్యార్థులు వచ్చారు అని యస్ ఓ ద్వారా తెలుసుకున్నారు. వంట గది ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. ఫుడ్ కమిటీ తప్పనిసరి గా ఉండాలని ఉపాధ్యాయులలో ఒక్కరు భోజనం సమయం లో భోజనానికంటే ముందు భోజనం చేయాలని తప్పనిసరిగా రిజిస్టర్ మెంటైన్ చేయాలన్నారు. నీటి వృదా కాకుండా కుళాయిలను మరమ్మతు చేయాలన్నారు. విద్యార్థులకు వసతి గృహలలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టి కి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.

# మధిరలో హైకేర్ ఆసుపత్రిని ప్రారంభించిన పొంగులేటి

**-పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి:**
**-రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**





మధిర జూన్ 20 (వుదయం ప్రతినిధి) పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే ఆసుపత్రి తో పాటు అక్కడ పనిచేసే వైద్యులపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు శుక్రవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి తో కలిపి మధిరలో డాక్టర్ జంగా నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన ప్రదేశంలో కోట్లాది రూపాయలతో నిర్మించిన హై కేర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతం అన్నారు. ఈ ప్రాంతంలో కర్షకులు, కార్మికులు, కూలీలు, పేదలు అత్యధికంగా ఉంటున్నారన్నారు. వారికి ఆసుపత్రి యాజమాన్యం లాభాపేక్ష లేకుండా, సేవా భావంతో వైద్య సేవలు అందించి ప్రాణదాతలుగా ఖ్యాతి ఘడించాలని ఆయన సూచించారు. ప్రజలు దేవుడు తర్వాత డాక్టర్లకు మాత్రమే రెండు చేతులెత్తి దండం పెడతారన్నారు. ఎందుకంటే డాక్టర్లు ప్రాణాలు కాపాడేవారు కనుక, వారికి ప్రజలు దండం పెడతారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాదం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, చావా రామకృష్ణ, డాక్టర్ కోటా రాంబాబు, యరమల శ్రీనివాస్ రెడ్డి, మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, రంగా అప్పారావు, పారుపల్లి విజయ్ డాక్టర్లు వాసిరెడ్డి సతీష్, శ్రీదేవి, డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన డా. మట్టా



సత్తుపల్లి జూన్ 20 ఆర్ సి (వుదయం ప్రతినిధి ) సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేంసూరు మండల పరిధిలోని కల్లూరుగూడెం గ్రామానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వేంసూర్ మండల నాయకులు బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు రామిరెడ్డి సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం,వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ



జన్నారం, జూన్ 20(వుదయం విలేకరి) సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కలిందర్ అలీ ఖాన్ పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున సిపిఐ నాయకులతో కలిసి అయన స్థానిక ప్రెస్ క్లబ్ లో జిల్లా మహాసభలకు సంబంధించిన గోడ ప్రతులను విడుదల చేశారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 21, 22 వ తేదీలలో సిపిఐ జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఈ సభలకు అందరూ రావాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థలకు అండగా ఉంటూ నిరుపేదలను విస్మరించిందని దుయ్యబట్టారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా మరిచిపోయిందని ఇచ్చిన హామీలను ఎండగడుతూ ప్రజల సమస్యలపై తీర్మానాలు చేయడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మామిడి విజయ్,దాసరి తిరుపతి పాల్గొన్నారు.

# రైతు భరోసా పడిన అకౌంట్లను హోల్డ్ లో పెట్టొద్దు

**-బ్యాంకు అధికారులకు వినతి**
**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయకుమార్ రెడ్డి**



కల్వకుర్తి జూన్ 20 (వు దయం ప్రతినిధి) హోల్డ్ లో పెట్టిన రైతుల అకౌంట్లను హోల్డ్ లో నుంచి తొలగించాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి లోని ఎస్బిఐ బ్యాంక్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ తో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు , కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యవసాయ సేద్యానికి ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దన్న ఉద్దేశం తో పంటల పెట్టుబడిగా రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 12000 రూపాయలు సంవత్సరానికి గాను నిర్ణయించిన వారి అకౌంట్లలో తమరి బ్యాంకుల ద్వారా నిధులు వేస్తే మీరు పాత బకాయిల పేరిట వారికి ఇవ్వకుండా రైతుల అకౌంట్లను హోల్డ్ లో పెట్టడం సరికాదన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో పెట్టుబడి డబ్బులు లేక వ్యవసాయం మానేసే పరిస్థితి కొందరికి ఉంటే మరి కొందరు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకోని ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. ఇలా అయితే వ్యవసాయం రంగం అభివృద్ధి ఎలా చెందుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాబట్టి రైతులను అప్పుల పాలు చెయ్యొద్దనే ఉద్దేశం తో రైతులకు నేరుగా అకౌంట్ల ద్వారా నిధులు ఇస్తూ ఉంటే బ్యాంకు అధికారులు సహకరించక పోతే ఎలా అంటూ ఇప్పటైన పాత బకాయిల పేరిట అకౌంట్లను హోల్డ్ లో పెట్ట కుండ, పెట్టిన వాటిని హోల్డ్ నుంచి తీసి సకాలంలో రైతులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్య కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాల్ రాజు, మార్చాలా గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, జంగయ్య, పాండు,పవన్ తదితరులు ఉన్నారు

# నిహారిక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అవ్వ తాతలు బోరింగ్ నర్సింలు అంబమ్మ



(గద్వాల జూన్ 20 (వుదయం ప్రతినిధి ) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రానికి చెందిన చాకలి పరశురాముడు జయశ్రీ దంపతుల రెండవ ముద్దుల గారాల కూతురు పుట్టినరోజు సందర్భంగా నిహారిక 'ఒకటవ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నటికీ తరగని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులను ప్రసాదించాలని ఆభగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయ పూర్వక రెండవ సంవత్సరంలో అడుగు పెట్టిన నిహారికకి శుభాకాంక్షలు తెలియచేసిన వాళ్ల అవ్వ తాతలు బోరింగ్ నర్సింలు అంబమ్మ అక్క నవ స్త్రీ బాబాయ్ అజయ్ పిన్ని సురేఖ తెలియజేశారు.

# ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన విద్యార్థి కి ఘన సన్మానం

**-బారాస నాయకులు ఉప్పల వెంకటేష్**



కల్వకుర్తి జూన్ 20 (వుదయం ప్రతినిధి) ఆల్ ఇండియా 56 ర్యాంకు సాధించిన తరుణ్ అనే విద్యార్థిని ఉప్పల ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల్ వెంకటేష్ సన్మానం చేశారు కల్వకుర్తి నియోజకవర్గం నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం గాజులోనిబావి తండాకు చెందిన రామావత్ తరుణ్ లో భారతదేశంలో 56 వ ర్యాంకు సాధించిన విద్యార్థికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల కటేష్ తరుణ్ అనే విద్యార్థికి శాలువాతో తన నివాసంలో అబ్బాయి తండ్రి రవి నాయక్ తో విద్యార్థిని సన్మానించి అభినందించారు ఇంటర్మీడియట్ లో ఉప్పల రిటబుల్ ట్రస్ట్ సహకారంతో నారాయణ విద్య సంస్థ లో చదువుకొని నారాయణ ఐఐటి, జేఈఈ అకాడమీలో సాధించడం తరుణ్ విద్యార్థికి ముందు ముందు పై చదువులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఉప్పల వెంకటేష్ గారు చెప్పారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు మాజీ తుమ్మలకుంట సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ కుర్ర కృష్ణ, తెలగమల్ల వంశీ, రమేష్ దేస్ గల్గొన్నారు.

# ముప్పారం గ్రామంలో టిఎస్ఆర్టిసి బస్సు పునః ప్రారంభం



అందోల్, మెదక్ జిలా జూన్ 20 (వుదయం ప్రతినిధ్లి) అల్లాదుర్గం మండలంలోని ముప్పారం గ్రామంలో టి ఎస్ ఆర్ టి సి సంగారెడ్డి డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు శుక్రవారం నుండి పునః ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినందుకు సంగారెడ్డి డిపోకు చెందిన డిఎం కృతజ్ఞతలు తెలిపారు.

# చెరువులను, కుంటలని కబ్జా చేసిన స్థానిక ఎమ్మెల్యే.

**-కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హనుమంత్ రెడ్డి.**



కుత్బుల్లాపూర్, జూన్ 20,(వుదయం ప్రతినిధి),సూరారంలోని పలు కాలనీల్లో బోరు బావులు ఎండిపోయి తీవ్ర నీటి కొరత ఏర్పడిందని కాలనీ వాసులు కొందరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని కలిసి సమస్యను విన్నవించగా కాలనీల్లో పర్యటించి పరిశీలించగా నీటి కుంటలను కబ్జా చేయడం వల్లనే నీటి కొరత ఏర్పడిందని తెలిపారు. ఈసందర్బంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నెంబర్.21లో ఉన్న కొత్త కుంట చెరువును కొందరు బి ఆర్ ఎస్ నాయకులు మట్టిపోసి పూడ్చి చెరువును కబ్జాలు చేస్తున్నారని రూములు నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోనీ పలు చెరువులను స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేసి అక్రమలకు పాల్పడ్డారని, వారిని వదిలే ప్రసక్తి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక చెరువులు, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం హైడ్రా ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కొత్త కుంట చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని, ఆక్రమణకు గురైన చెరువులను పునర్మించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, శ్రీ రామ్ నగర్, కృష్ణ నగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు


**-రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**
**-ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ**




మంచిర్యాల, జూన్ 20 (వుదయం ప్రతినిధి) తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం చేస్తే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. శుక్రవారం మంచిర్యాలలోని నస్పూర్ సీసీసీ ప్రెస్ క్లబ్ లో టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జర్నలిస్టులకు అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని, ఈ నేపథ్యంలో అవగాహన లోపంతో ఫెడరేషన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే.. ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతానికి చేస్తున్న జిల్లా నాయకులను మామిడి సోమయ్య ఈ సందర్భంగా అభినందించారు.ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ... రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ. జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ మహాసభలో సీపీఐ రాష్ట్రదర్శి వర్గ సభ్యుడు శంకర్, ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు యూసుఫ్, జిల్లా సన్నాహక కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మధు, కో- కన్వీనర్లు వెంకట స్వామి గడ్డం సత్యా గౌడ్ లిమంచిర్యాల జిల్లా నూతన కమిటీ ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక్కెంది. అధ్యక్షుడుగా మిట్టపల్లి మధు(సూర్య), ఉపాధ్యక్షుడుగా కటస్వామి(ప్రజాపాలన), కార్యదర్శిగా గడ్డం సత్యగౌడ్(నేటిధాత్రి), సంయుక్త కార్యదర్శులుగా నేరెళ్ళ నరేష్ గౌడ్, నరేందర్, సుమన్,రవి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎంఏ హఫీజ్, ఇప్ప సురేష్, సందలేని నర్సయ్య, సదానందం, శ్రీనివాస్,కోశాధికారి గా సబ్బని భాస్కర్,కార్యవర్గ సభ్యులుగా ఎండీ సుల్తాన్, సాలిగామ మల్లన్న తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా శానగొండ శ్రీనాథ్ ఎన్నిక్కెనట్లు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.

# పెన్షన్ సవరణ బిల్లు రద్దుకు సంఘటితంగా ఉద్యమిస్తాం.

**-టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**



జగిత్యాల జూన్ 20 (వుదయం ప్రతినిధి) పెన్షన్లకు కోతలు పెట్టే కేంద్ర ప్రభుత్వం లోక సభ లో ఆమోదించుకున్న పెన్షన్ సవరణ బిల్లు రద్దుకు సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో పాత పెన్షన్ దారులకు హాని చేసే బిల్లు సవరణను రద్దు చేసుకోవాలి "అనే విషయంలో తమ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెగా మెమోరాండంను సమర్పిస్తూ రాష్ట్ర పతికి పంపాలని కోరామన్నారు ఈ సందర్భంగా టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక సభలో గుట్టు చప్పుడు కాకుండా పెన్షన్ సవరణ బిల్లును కేంద్రం ఆమోదింప జేసుకోవడం పాత పెన్షన్ దారులకు గొడ్డలి పెట్టుగా పేర్కొన్నారు పెన్షనర్లను పాత.కొత్త పెన్షన్ దారులుగా విడదీయడం ఈ బిల్లులోని ముఖ్యవిషయమన్నారు ఈ బిల్లులోని సవరణల ద్వారా వేతన సవరణల ఫలితంగా వచ్చే లాభాలను వేతన కమిషన్ సిఫార్సులు అమలైన తేదీ తర్వాత పదవీ విరమణ పొందిన ఉద్యోగులకే వర్తిస్తాయి ఆ తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు పేకమిషన్ చేసిన సిఫార్సు చేసిన లాభాలు వర్తించవు పెన్షన్ హక్కులు లాభాలు ఎవరికి వర్తించాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది పెన్షనర్లను పదవీ విరమణ తేదీ ఆధారంగా వేరు చేయడం అసమంజసమని గతంలో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని ఈ సవరణ బిల్లు ఆతీర్పును నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంకు అధికారం కల్పిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు ఈ బిల్లు చట్ట రూపం లోకి రాగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే పెన్షనర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఆందోళన వ్యక్తం చేశారు పెన్షన్లకు కోతలు పెట్టె కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లతో పాటు అఖిల భారత స్థాయిలో ఉద్యోగులు ఉపాధ్యాయులు ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు సంఘటితమై దేశ వ్యాప్తంగా సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించాల్సిన అవసరం ఉందని పెన్షన్ సవరణ బిల్లును రద్దు చేయాలని జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి కోరారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు కొయ్యడ సత్యనారాయణ సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి రాజ్ మోహన్ ధర్మపురి అధ్యక్షులు కండ్లే గంగాధర్ మెట్ పల్లి అధ్యక్షులు వి ప్రభాకర్ రావు మల్యాల అధ్యక్షులు ఎండి యాకూబ్ రాయికల్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు జిల్లా మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణ



ధర్మపురి జూన్ 20(వుదయం విలేకరి): మండలంలోని తుమ్మెనాల గ్రామంలో శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ డే పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,స్క్రిప్ట్ హ్యాండ్ రైటింగ్ బుక్స్ పంపిణీ చేశారు.కొండ వినయ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ నరేష్,ఏఎం సంతోష్, హెడ్ క్యాషియర్ సప్తగిరి, బ్యాంకు స్టాఫ్ హరీష్,సాయికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశెట్టి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు శిరీష,ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన వేడుకలు



కోదాడ టౌన్ జూన్ 20(వుదయం) అభివృద్ధి ఆశయంగా కోదాడ, హుజూర్ నగర్ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కారింగుల అంజి గౌడ్ పాల్గొని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... వేలకోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గన్నీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కందుల కోటేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు,విద్యాసాగర్,నల్లజాల శ్రీనివాసరావు,కొనతం శ్రీనివాసరెడ్డి,బాగ్దాద్,యాదగిరి, వంటిపుల్లి శ్రీను రమ,నెమ్మది దేవమని,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నకరేకల్ పట్టణంలో "అమ్మా స్కానింగ్ సెంటర్"ఏర్పాటు



శాలిగౌరారం, జూన్ 20, (వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా,నక్రేకల్ పట్టణ కేంద్రంలో అమ్మ స్కానింగ్ సెంటర్ ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నకిరేకల్ చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ రకాల స్కానింగ్ ల కొరకు సూర్యాపేట, నల్లగొండ వంటి పట్టణాలకు వెళ్లి స్కానింగ్ తీసుకునే పరిస్థితి ఉండేదని, నేడు పట్టణంలో ఏర్పాటు చేసిన "అమ్మ స్కానింగ్ సెంటర్" వలన గ్రామీణ, పట్టణ ప్రజలకు రవాణా ఖర్చులతో పాటు సమయం ఆదా అవుతుందని, ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కానింగ్ సెంటర్ డాక్టర్ ప్రియదర్శిని, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పింగిళి కళాశాల ప్రిన్సిపాల్



హనుమకొండ, జూన్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన స్నేహ శబరీష్ ను పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి, కళాశాల అధ్యాపక బృందం నిన్న సాయంత్రం కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి పుష్ప గుచ్చం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాలలో జరుగుతున్న వివిధఅభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించి కళాశాలకు ఆహ్వానించగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని, అధ్యాపకులు డా. రామకృష్ణారెడ్డి, డా.రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

**-చెరువు కాలువ పూడికే తీయించాలి**
**-అమ్ముల బాల్ నరసయ్య**



న్యూస్ కొండపాక జూన్ 20 ( వుదయం ప్రతినిధి): ప్రైవేటు వ్యక్తుల కబంధ హస్తలలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి వెంటనే కాపాడాలని, కబ్జా దారుల చేతుల్లోనుండి చెరువు కాలువలను, చెరువు శిఖంలాంటి ప్రభుత్వ భూములను వెంటనే ప్రభుత్వము స్వాధీనం చేసుకొని, గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రజలకు అదనపు రోడ్లు కల్పించడంతోపాటు, నివాసాలకు యోగ్యమైన ప్రదేశాలలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున వెలికట్ట గ్రామంలో జరిగిన భూభారతి సదస్సులో ఉప తహసిల్దార్ కు ఈ విషయాల్లో వినతి పత్రం అందించిన అనంతరం అయన మాట్లాడుతూ చెరువు కట్ట కింది గొలుసు కట్టు కాల్వల లో పేరుకుపోయిన పూడిక మట్టిని తీయించాలని కాల్వలను కూడా వదలకుండ కొందరు కబ్జాలకు పాల్పడుతున్నారని, గ్రామంలో ఉన్నటువంటి గ్రామకంఠం కు సంబంధించిన భూములు ఎవరికి ఇష్టం వచ్చినట్లు ధర్జాగా కబ్జాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కబ్జాకోరుల నుండి భూములను స్వాధీనం చేసుకొని అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని లేదా ప్రభుత్వ అవసరాలకు వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి యేడు వర్షాకాలంలో వెలికట్ట ఊర చెరువు నిండి మత్తడి దూకుతున్న సందర్భాలలో విలువైన పంట భూములు నాశనం అవుతున్న సందర్భాలు చాలా ఉన్నాయని, మత్తడి నీటితో రైతులు నష్టపోకుండా ఉండాలంటే ప్రస్తుతం ఉన్న మత్తడిని చెరువు కట్టకి అటు చివరన మత్తడి నిర్మించాలని తెలిపారు. అటువైపు మత్తడి నిర్మించడం వల్ల చెరువులోని నీటిని వృధా పోకుండా కాపాడుకున్న వాళ్ళం అవుతామని దానివల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. గత కొన్ని రోజులకింది వరకు ప్రతి ఊర చెరువు కట్టల కింద బండ్లబాట ఉండేదని అట్టి బండ్ల బాటలను కూడా సమీపాన ఉన్న కొంతమంది రైతులు కబ్జాలకు గురిచేసి రాకపోకలకు ఇబ్బంది కల్పిస్తున్నారన్నారు వ్యవసాయ బావుల వద్దకు బాటలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వము అధికారులు స్పందించి ఈ చెరువుల కట్టు, కాలువలను కట్టకింది స్థలాలను గుర్తించి ప్రజల ఉపయోగాలకు వినియోగించాలని కోరారు. ముఖ్యంగా వెలికట్ట గ్రామానికి ఒకటే మెయిన్ రోడ్డు ఉన్నందున, రెండవ రోడ్డు కచ్చితంగా అవసరం ఉన్నది కాబట్టి ఊరు పక్కనుండి వెళ్తున్న చెరువు కాలువ స్థలంలో అదనపు రోడ్డు వేస్తే గనక గ్రామ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమురవెల్లి కనకయ్య, దొమ్మాట రోడ్డ బెల్లమయ్య,అమ్ముల నర్సింలు, అమ్ముల పరుశరాములు, గ్రామస్థులు పాల్గొన్నారు

# శిశు మందిరం పాఠశాలకు టెలివిజన్ బహుకరణ.




కోరుట్ల జూన్ 20 (వుదయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ ఆధ్వర్యంలో శుక్రవారం శిశు మందిరం పాఠశాలకు టెలివిజన్ ను బహుకరించారు మహిళా లయన్స్ క్లబ్ కోరుట్ల కోటి నవ దుర్గ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం క్లబ్ అధ్యక్షురాలు లయన్ పోతని శ్రీలత స్వయంగా పాఠశాలకు వచ్చి ఆన్రైడ్ టెలివిజన్ ను అందజేశారు ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు లయన్ పోతని శ్రీలత మాట్లాడుతూ ఇలాంటి శిశు మందిరాలు ఎంతో అభివృద్ధి చేయాలని వీటిలో చదువులతో పాటు మన దేశ సంస్కృతి సంప్రదాయాలతో పాటు దైవ భక్తి దేశ భక్తి కూడా నేర్పిస్తారని మన దేశానికి ఉత్తమ పౌరులను అందించడంలో ఎంతో ముందుంటారని తెలిపారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ లయన్ అనంతుల శివ ప్రసాద్ విచ్చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సదాచారంతో విలువలు కూడిన విద్యను అందిస్తూ శిశు మందిరాలు ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ దేశ అభివృద్ధిలో భాగం చేస్తున్నారని కొనియాడారు అలాగే రెండవ ఉప జిల్లా గవర్నర్ గా ఎన్నికైన లయన్ గుంటుక చంద్ర ప్రకాశ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎంతో మంది ఉన్నత విద్యావంతులను దేశ భక్తులను తయారు చేస్తున్న ఇలాంటి పాఠశాలకు మా వంతు బాధ్యతగా భవిష్యత్ కూడా అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి ప్రస్తుత పాఠశాల సలహా సమితి సహా సంయోజకులు ప్రస్తుత లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ పోతాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ఎల్లప్పుడూ తన వంతు కృషి ఉంటుందని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు అనంతరం పాఠశాల కోశాధికారి నీలి శ్రీనివాస్ మాట్లాడుతూ క్లబ్ తరపున ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఇలాంటి పాఠశాల అభివృద్ధిలో కూడా క్లబ్ తరపున సేవలు అందిస్తున్నందుకు అందరికీ పాఠశాల ప్రబంధ కారిణి సమితి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఈకార్యక్రమంలో జోన్ చైర్మన్ ఆడెపు కమల మాజీ జోన్ చైర్మన్ అల్లాడి శోభ జిల్లా నాయకులు పూర్వ విద్యార్థి లయన్ అల్లాడి ప్రవీణ్ మాజీ రీజనల్ చైర్మన్ ఆడెపు మధు కాబోయే రీజినల్ చైర్మన్ పూర్వ విద్యార్థి లయన్ గుంటుక సురేష్ బాబు మహిళా లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు లయన్ వనపర్తి రమ్య లయన్ కుందారపు ప్రేమలత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల బిల్లులు రావడం లేదు అనేది అసత్యం -ఎంపీడీవో శంకర్ నాయక్.



పర్వతగిరి , జూన్ 20 ( వుదయం ప్రతినిధి ): మండలంలోని జమాల్ పురం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులమంటూ పత్రిక ప్రకటన ఇచ్చిన వారు వారి తప్పిదాలను మరోసారి సరిచేసుకోవాలని స్థానిక ఎంపీడీవో శంకర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా ప్రకటనలో చేసిన వారిలో వడ్లకొండ సారమ్మ ఇంటి నిర్మాణం 600 చదరపు గజాల కంటే ఎక్కువ ఉండడం వల్ల ఇందిరమ్మ ఇండ్ల అఫీషియల్ వెబ్సైట్లో ఏఐ ద్వారా బిల్లు పెండింగ్లో పడిందని, శామంతుల రమేష్, ల్యాదండ్ల హేమంత్ లకు అకౌంట్లో డబ్బులు పడ్డాయని వారు బ్యాంకు స్టేట్మెంట్ చూసుకుంటే తెలుస్తుందని, గోదారి శ్రీలత బేస్మెంట్ నిర్మాణం కాలేదని, గోదారి కళ్యాణి నిన్ననే బేస్మెంట్ పూర్తి అయ్యిందని అన్నారు. ఎప్పటికప్పుడు పైలెట్ ప్రాజెక్టు గ్రామమైన జమాల్ పురం గ్రామానికి వెళ్లి ప్రతిరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్నామని అధికారులు అందరం అందుబాటులోనే ఉంటున్నామని అన్నారు. చిన్న సమస్యనైనా పరిష్కరించడానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగుతుందని ఎంపీడీవో శంకర్ నాయక్ అన్నారు. 11/06/2025 తేదిన మిగతా నలుగురివి ప్రొసీడింగ్ కాపీలు బిల్లులు వారికి వచ్చే విధంగా చేసినట్లు వారి అకౌంట్లు సమస్యలు ఉన్నాయిని ఆర్డర్ కాపీని పంపించామని, కొందరు రాజకీయ నాయకులు కావాలని సమస్యలు సృష్టిస్తున్నారని ఇలాంటి సమస్యలు అసత్య ప్రచారాలు ఇంకోసారి సృష్టిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ నిర్మాణాల మేస్త్రీలకు అవగాహన సదస్సు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించే గృహ నిర్మాణాల మేస్త్రీలకు ప్రత్యేక అవగాహన సదస్సు ను ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మాత్రమే 600 చదరపు అడుగులు లోపే గృహ నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయకూడదని ఇంటి నిర్మాణాలకు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు సూచనలను వివరంగా వివరించడం జరిగిందని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో హౌసింగ్ డిఈ లాల్ కృష్ణ,ఏఈ ఉదయశ్రీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పట్టణ అధ్యక్షులు కుసుం రామచంద్రు, మండల కేంద్రంలోని అన్ని గ్రామాలకు చెందిన తాపీ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# కాపుగల్లు లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



కోదాడ రూరల్ జూన్ 20(వుదయం) కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ డి సి సి బి చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కోదాడ హుజుర్నగర్ నియోజక వర్గ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని ఓ సైనికుడిలా రెండు నియోజక వర్గ ప్రజలను కాపాడుకుంటున్నారని ఆయన నిండు నూరేళ్ళు సంపూర్ణ ఆరోగ్యం తో ఉండి మరెన్నో పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరి లక్ష్మయ్య, పంగులూరి రమేష్, కాసాని సత్యనారాయణ, విపుల్లయ్య, బాలెబోయిన వెంకటేశ్వర్లు, బడిశ నర్సింహారావు, వీరబాబు మెకానిక్, సుబ్బారావు అనబత్తుల, రామయ్య, బాడిష వెంకటేశ్వర్లు, గణపవరపు శ్రీనివాసచారీ, చిట్టిబాబు, నంబూరి బాలకృష్ణ, అనంతరామయ్య, ప్రవీణ్, ముత్తవరపు సుబ్బారావు, యూ ఉపేంద్రచారీ, హుస్సేన్, రోషయ్య, త్రినాధ్ నూకతోటి, నల్లూరి రవి జిల్లపల్లి శ్రీనివాస్, చెరుకుపల్లి లక్ష్మణ్, నరేష్, శంకరచారీ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు.



నర్సంపేట జూన్ 20 (వుదయం ప్రతినిధి): నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ మరియు జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయం వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మిని స్టేడియం నర్సంపేట లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యోగాతో ప్రశాంతత విశ్రాంతి లభించడమే గాక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని స్థిరమైన యోగాసనాల వల్ల శరీర అవయవాలకు మనసుకు మధ్య సమన్వయం మెరుగై ఏకాగ్రత పెరుగుతుందని రక్తప్రసరణ మెరుగవుతుందని గత కొన్ని సంవత్సరాలుగా నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముందు ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి సమాజ సేవకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సొసైటీ మాధవి, నీరజ్ గారు, సరోజ గారు, యోగ గురువులు సదానందం బాపూజీ , వంశీకృష్ణ బాపూజీ , నరేంద్ర చారి బాబూజీ, డాక్టర్,, భారతి , సింగిరికొండ రజని, దీప్తి , వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, స్టేడియం కబడ్డీ ఇన్చార్జి యాట రవికుమార్ ముదిరాజ్ , స్టేడియం రెజ్లింగ్ ఇంచార్జ్ కోచ్ సిరపురపు మహేష్ , నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రవి, చంద్రమౌళి, అశోక్ , రవి గౌడ్, శ్రీనివాస్, రమేష్, రాజు, శ్రావణ్, రాము, అశోక్, క్రాంతి, మనోహర్, శ్యాంప్రసాద్, సయ్యద్, ఈక సారమ్మ మరియు గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థులు ,స్టేడియం కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత



లక్షెట్టిపేట, జూన్ 20 (వుదయం ప్రతినిధి) : పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉచిత నోటు పుస్తకాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండలవిద్యాధికారి శైలజ పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ...పాఠశాలలోని విద్యార్థులందరికీఉచిత నోటు పుస్తకాలు అందించిన ఎంపిపిఎస్ ఉపాధ్యాయ బృందానికి అభినందించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వం అనేక రకాల సదుపాయలు కల్పిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునంద , ఏఏపిసి చైర్మన్ ఆసియా బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వెంకట్ రావు, ఉపాధ్యాయులు రవిందర్, మంచాల శాంత, సిఆర్పి సిహెచ్ రవి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు అందిస్తున్న ఎంఈఓ శైలజ

# గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి.. వీపూరి పరాంకుశం



శాలిగౌరారం, జూన్ 20, (వుదయం ప్రతినిధి): గ్రామీణ వైద్యులను (ఆర్ఎంపి, పిఎంపి)రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని సుశ్రుత గ్రామీణ ప్రథమ చికిత్స వైద్యులు వీపూరి పరాంకుశం అన్నారు. శుక్రవారం రోజు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేషాన్నికలిసి ప్రభుత్వపరంగా గ్రామీణ వైద్యులను గుర్తించాలని ఎమ్మెల్యేకి వినతి పత్రము ఇవ్వడం జరిగింది.ఉద్యోగ ఉపాధి దొరకక కుటుంబాన్ని పోషించుకోవటానికి వైద్య వృత్తిని ఎన్నుకొని ఐదు సంవత్సరములు ఐఎంఏ డాక్టర్ల దగ్గర శిక్షణ పొందిన మమ్మల్ని ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ, ప్రవేట్ పరంగా వైద్యసేవలందని మారుమూల గ్రామాలలో 24 గంటలు అందుబాటులో ఉంటూ రాత్రనక, పగలనక అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, ఆరోగ్య సేవల గురించి గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ గ్రామీణ ప్రథమ చికిత్స సేవకులు వీపూరి పరాంకుశం, నకిరేకల్ మండల అధ్యక్షుడు, శాలిగౌరారం మండలం సీనియర్ వైద్యుడు దునక వెంకన్న , మాదు వెంకన్న, రాజుల సైదులు, సయ్యద్ అజ్మత్ , కేతపల్లి మండల , మాతోటి గ్రామీణ వైద్య మిత్రులు రసం సత్తయ్య, సతీష్ ,నరేష్ బెల్లం, సత్తి యాదవ్, దొనకొండ అంజయ్య, వీరస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రైతు భరోసా.. రైతన్నల సంతోషం



కరీంనగర్, జూన్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : కరీంనగర్ జిల్లాలోని మొత్తం 210904 రైతులకు గాను తెలంగాణ ప్రభుత్వం ఎకరానికి 6000 రూపాయల చొప్పున 2119069841 రూపాయలు రైతు భరోసా పథకం క్రింద ఈ వానాకాలం పంట అవసరాల నిమిత్తం కేటాయించారు. ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి 16తేది సాయంత్రం 6 గంటలకు 2 ఎకరాల లోపు గల లబ్ధిదారుల ఖాతాలలో నిధులను విడుదల చేశారు. ప్రతి రోజు కూడా లబ్ధిదారుల ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతుంది. వివరాలు జూన్ 16 తేది న 124727 లబ్ధిదారులకు 657992748 రూపాయలు, 17 తేది న 27307 లబ్ధిదారులకు 402518477 రూపాయలు 19 తేది న 15995 మంది రైతులకు 329115728 రూపాయలు, 20 తేది న 9955 రైతులకు 263948444 మొత్తం నేటి వరకు 168029 మందికి 263948444 రూపాయలు జిల్లా లోని రైతుల ఖాతా లోనికి జమ చేశారు. రైతులు ఈ డబ్బులను విత్తనాలు, ఎరువులు ఇతర సాగు ఖర్చులకు వ్యవసాయానికి వాడుకోగలరని కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి పేర్కొన్నారు.

# ఎంపీ కావ్యను కలిసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్



హనుమకొండ, జూన్ 20(వుదయం ప్రతినిధి) : వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మర్యాదపూర్వకంగా కలసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్ ను విస్తృతపరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్లాలని బొచ్చు చందర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, హనుమకొండ నియోజవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పరకాల ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్ పి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిష్టయ్య, కొక్కిరాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# కైసర్ నగర్ లో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తాం.

## -బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.



కుత్బుల్లాపూర్, జూన్ 20,(వుదయం ప్రతినిధి),గాజుల రామారం 125 డివిజన్ కైసర్ నగర్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొని ఉన్న సీసీ రోడ్డు పనులు, భూగర్భ డ్రైనేజీ పనుల సమస్యలను ఎమ్మెల్యేకి తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని, ఇదే కైసర్ నగర్ ప్రాంతంలో ప్రతీ గల్లీలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజ్ సదుపాయం కల్పించడంతో పాటు కైసర్ నగర్ ప్రధాన రహదారిని అభివృద్ధి పరిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మల్లారెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం మాధవి, ఈఈ కిష్టప్ప, వివిధ విభాగాల అధికారులు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, అజయ్ గుప్తా, మక్సూద్, సాయి బాబా, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, చందు సుంకరి, బోయిని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లవి మోడల్ స్కూల్ పై అసత్య ప్రచారాలు నమ్మవద్దు.

## -పల్లవి మోడల్ స్కూల్ కరస్పాండెంట్ అశోక్ చారి.



పర్వతగిరి, జూన్ 20 ( వృదయం ప్రతినిధి): పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో నూతనంగా ఏర్పాటైన పల్లవి మోడల్ స్కూల్ పై కొంతమంది కావాలని నిరాధారణమైనటువంటి ఆరోపణలు చేసిన నేపథ్యంలో పాఠశాల కరస్పాండెంట్ అశోక చారి స్పందిస్తూ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ విధివిధానాల మేరకు ప్రభుత్వ పాఠశాలల పాఠ్యాంశాలను అనుసరిస్తుందని స్పష్టం చేశారు. సీబీఎస్సీ విద్యా వ్యవస్థ ఎలా ఉంటుందో అలాంటి విద్యను మాత్రమే అందిస్తామని మేము తల్లిదండ్రులకు చెబుతున్నామని కొంతమంది వ్యక్తులు పాఠశాలపై కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రాథమిక విద్యా దశలో నూతన అడ్మిషన్లు ప్రభుత్వ నిబంధనలను మేరకు విద్యార్థులకు కేటాయించి పర్సనల్ ఎడ్యుకేషన్ నెంబర్ ను ఆధారంగా చేసుకుని అడ్మిషన్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అటువంటి నిరాధారమైన ఆరోపణల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. నాణ్యమైన విద్యను అందించడంలో పాఠశాల నిబద్ధత గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఉపాధ్యాయ వృత్తిలో అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే తమ విద్యార్థులకు అధిక-నాణ్యత గల విద్యను అందించడంలో పాఠశాల యాజమాన్యం ముందుంటుందని వారి యొక్క నైపుణ్యం, అంకితభావాన్ని తెలియజేశారు.

# వెలికట్టలో ఏర్పాటుచేసిన చివరి రోజు రెవెన్యూ సదస్సు



న్యూస్ కొండపాక జూన్ 20 (వుదయం ప్రతినిధి):భూ సమస్యల నుండి రైతులకు విముక్తి కలిగించాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో భాగంగా గత వారం రోజుల నుండి మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి భూ సమస్యల పరిష్కారం కోసం రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న విషయం తెలిసిందే, ఇందులో భాగంగా రెవెన్యూ సదస్సుల చివరి రోజైన శుక్రవారం రోజు మండల డిప్యూటీ తహసిల్దార్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి వెలికట్ట గ్రామంలో ఏర్పాటుచేసిన సదస్సులో రైతుల నుండి 91 దరఖాస్తులను స్వీకరించామని, వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు,కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, బూరుగుల నరేందర్ రావు, గ్రామరైతులు పాల్గొన్నారు

# మధిర నియోజకవర్గ అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక పోతున్న బిఆర్ఎస్ నాయకులు:సూరంశెట్టి కిషోర్



మధిర జూన్ 20 (వుదయం ప్రతినిధి): మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందుతూ ఉంటే దాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై నిందలు వేయటమే పనిగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు. అబద్దాలు చెప్పి అధికారం లోకి వచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.మైనారిటీ లకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తాం అని, నిరుద్యోగ భృతి, డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇలా చెప్పుకుంటే పోతే చాలా వున్నాయి 10సంవత్సరాలు అధికారం లో ఉండి ప్రజలకు నేరవేర్చింది ఏమి లేదు.కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారం చెప్పట్టిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, రైతు బంధు, 500 లకే గ్యాస్ ఇలా 6 గ్యారంటీలను అమలు చేస్తుంది. ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాసం పథకాలు అమలు చేయబోతుంది. ఎన్టీఆర్ ప్రేమ లేక కేటీర్ అని పలకబోయి ఎన్టీఆర్ అన్నారా, ఎన్టీఆర్ మీద మీకు ఇప్పుడు ప్రేమ పుట్టుకు వచ్చిందా, అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ పేరు పలకటం చేతకాని మీరు ఈరోజు ఎన్టీఆర్ పేరు సూచించడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. మధిర అర్ఓబి మరమ్మత్తులు కొనసాగుతున్నాయి, మీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు ఆర్ఓబిని పట్టించుకోకుండావదిలివేయటంవలనే ఈరోజు భట్టి విక్రమార్క స్వయంగా పర్యవేక్షిస్తూ దానికి మరమ్మత్తులు చేపిస్తున్నారు. మీరు కమిషన్ల కోసం పనిచేసారా ట్యాంక్ బండ్ నిర్మాణంలో ఎంత కమిషన్లు తీసుకొని పని చేసారు, ఎందుకు అది 3సంవత్సరాలు పూర్తి కాకుండానే సిదిలావస్థకు చేరింది, కమిషన్లు తీసుకోకుండా పని చేయని నువ్వు మధిర అభివృద్ధి, భట్టి గురించి మాట్లాడే వాడివి అయ్యావా కమలరాజ్. జాలిముడి ప్రాజెక్ట్ తో మధిర మండలంలో పొలాలు సస్యశ్యామలంగా ఉన్నాయి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జాలిమూడి ప్రాజెక్టు అభివృద్ధి కోసం కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా దాన్ని నిర్వీర్యం చేసిన ఘనత మీ బిఆర్ఎస్ ప్రభుత్వానిది. మధిర మున్సిపాలిటీని అద్వాన్న స్థితిలోకి తీసుకు వెళ్ళింది మీరు పది సంవత్సరంలో అధికారంలో ఉండి మధిర పట్టణాన్ని సుందరీకరణ చేస్తామని మాటలు చెప్పి కనీసం కాలువలు, రోడ్లు, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించకుండా మధిర మున్సిపాలిటీని అధ్వాన స్థితిలోకి నెట్టేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు గోడలు కట్టి వంద పడకల హాస్పిటల్ పూర్తి అయింది అంటే సరిపోతుందా దానికి కావాల్సిన మౌలిక వసతులు డాక్టర్లు, అధునాతన యంత్ర సామాగ్రి ఇవన్నీ పూర్తి అయిన తర్వాతనే వంద పడకల హాస్పిటల్ ప్రారంభం జరుగుతుంది, దానికి కావలసిన ఏర్పాట్లు అన్ని భట్టి విక్రమార్క యుద్ధ ప్రాతిపదికన చేపడుతూనే ఉన్నారు.మధిర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఒక అధునాతన వ్యవస్థ ప్రపంచ దేశాల్లో నిర్వహిస్తున్నటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పై అధ్యయనం చేసి మధిర పట్టణంలో ప్రవేశపెట్టడం జరిగింది.బిఆర్ఎస్ ప్రభుత్వంలో మధిర నియోజకవర్గాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వచ్చాక మధిర నియోజకవర్గ రూపురేఖలే మారిపోతున్నాయి, ప్రతి ఊరికి సీసీ రోడ్లు మధిర పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, లింకు రోడ్లు అభివృద్ధి, సమీకృత గురుకుల పాఠశాలలు, మధిర బస్టాండ్, మధిరకు 6 లైన్ రోడ్డులు, ఐటీ హబ్, మధిరనియోజకవర్గంలో విద్యావ్యవస్థని పటిష్ట పరచడం కోసం మధిర జూనియర్ కాలేజ్ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలు, నూతన భవనాల కోసం నిధులు మంజూరు చేసి వాటి నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి . ప్రతి గ్రామంలో లో వోల్టేజ్ సమస్యను రూపుమాపటం కోసం సబ్ స్టేషన్ల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం అవుతున్నాయి, చెరువు కట్టలను ట్యాంకుబండ్లుగా మార్చడం రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మధిర నియోజకవర్గం ఒక మోడల్ నియోజకవర్గంగా మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటుందని అని అన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ పాల్గొన్నారు

# నిర్మాణంలో ఉన్న ఆరోగ్య కేంద్రాల భవనాలను పరిశీలన

## -మాతా శిశు,సామాజిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



ధర్మపురి జూన్ 20(వుదయం విలేకరి): ధర్మపురి మండలం కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, మాతా శిశు ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.శుక్రవారం ధర్మపురి పట్టణ కేంద్రంలోనీ సామాజిక ఆరోగ్య కేంద్రం, మాతా శిశు ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పెండింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని 50 పడకల గదులను 100 పడకల గదులుగా మార్చిన భవన నిర్మాణ పనులను, పూర్తికాని పెండింగ్ పనులపై వేగవంతంగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.మాతా శిశు వు ఆరోగ్య కేంద్రం నూతన ఏర్పాటుచేసిన 50 పడకల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పూర్తికాని పనులు ఉన్నట్లయితే వేగవంతంగా పూర్తిచేయాలని, కాంపౌండ్ వాల్ విద్యుత్తు, ప్లంబింగ్ లాంటివి పనులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ వెంట ధర్మపురి ఇన్చార్జ్ తహసిల్దార్ సుమన్,ఎంపీడీవో రవీందర్, ఆర్ఎంఓ రామకృష్ణ రెడ్డి,డిసి హెచ్ ఎస్ సూపరిండెంట్ డా. రామకృష్ణ, సిహెచ్ సి సూపరిండెంట్ డా.రవి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# సేవే లక్ష్యంగా ఆవోపా అభివృద్ధికి కృషి చేస్తా!

## -ఆవోపా అధ్యక్ష అభ్యర్థి దొంతుల ఈశ్వరయ్య



హనుమకొండ, జూన్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : ఈ నెల 22న జరిగే ఆవోపా ఎన్నికలలో గెలిపిస్తే సేవే లక్ష్యంగా ఆవోపా అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా ఆవోపా అధ్యక్ష అభ్యర్థి దొంతుల ఈశ్వరయ్య తెలిపారు. 2025-27 సంవత్సరానికి గాను అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ఈశ్వరయ్య మాట్లాడుతూ తాను కాకతీయ విశ్వవిద్యాలయంలో 1992 నుండి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి 2018వ సంవత్సరంలో పదవి విరమణ పొందడం జరిగిందని,1980- 83 సంవత్సరాలలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్టూడెంట్స్ ఆర్గనైజేషన్లలో సహాయ కార్యదర్శిగా, కార్యదర్శిగా పని చేయడం జరిగిందని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్యా కేంద్రం ఉద్యోగ సంఘాలలో వివిధ హోదాలలో పనిచేసి, వివిధ జాతీయ, ప్రాంతీయ సేవా సంఘాలలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నానని, గతంలో అవోపా హనుమకొండ కార్యవర్గంలో కార్యవర్గ సభ్యునిగా, ఉపాధ్యక్షునిగా పని చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆర్యవైశ్య మహాసభ సీనియర్ సిటిజన్ విభాగానికి చైర్మన్ గా పని చేస్తున్నానని, అవోపా మిలీనియం ఫైనాన్స్ కార్పొరేషన్ మెంబర్, అన్నపూర్ణ వెల్ఫేర్ సొసైటీ మెంబరుగా, వాసవి క్లబ్ మెంబర్గా ఉన్నట్లు తెలిపారు.అవోపా అధ్యక్షునిగా ఎన్నికైతే అవోపా వివాహ పరిచయ వేదికను బలోపేతం చేస్తూ ఆన్లైన్లోనే కాకుండా ప్రత్యక్ష రిజిస్ట్రేషన్లు చేస్తూ వివాహ పరిచయ వేదికలను నిర్వహిస్తానని, అవోపాభవనంలో ఉన్నపై అంతస్తులను సద్వినియోగంలోకి తీసుకువచ్చి ఆదాయం పెంపొందిస్తూ అవోపాను ఆర్థికంగా బలోపేతం చేస్తానని తెలిపారు. ప్రతి నెల కార్యవర్గ సభ్య మీటింగ్ పెట్టి కార్యక్రమాల వివరాలను, కొత్త కార్యక్రమాల రూపకల్పన, ఆదాయ వ్యయాలను చూపిస్తూ అందుబాటులో ఉంటానని తెలిపారు. మెడికల్ క్యాంపులను నిర్వహించడం,ఉన్న కార్పొరేషన్లను బలోపేతం చేస్తూ, మరొక 2 కార్పొరేషన్ నిర్వహించడానికి కృషి చేస్తూ ఆదాయాన్ని పెంచడం, ప్రభుత్వం తరఫున ఆర్థిక నిధులను మంజూరు చేయించడానికి కృషి చేస్తూ అర్యవైశ్యులకు ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఒక న్యాయస్థాన మీడియేషన్ సెంటర్ ను నెలకొల్పుతానని, విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుటకు మేధావులచే శిక్షణ ఇప్పిస్తూ ఒక గ్రంథాలయాన్ని నెలకొల్పుతానని, పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్థిక సహాయం కొరకు కృషి చేయడం, మెరిట్ విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందజేస్తామని తెలిపారు. అలాగే ఉద్యోగ పదోన్నతి, విరమణ పొందిన అవోపా సభ్యులకు సన్మానించి గౌరవించడం,సమాజంలో విశిష్ట సేవలు అందించిన వారికి అవార్డులు అందించడం,అర్యవైశ్య సభ్యుల సమాజ అభివృద్ధి కొరకు సేవలను అందిస్తూ, విహారయాత్రలు, వనభోజనాలను నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపడుతానని హామీ ఇచ్చారు. ఈ నెల 22న జరిగే ఆవోపా జిల్లా ఎన్నికలలో అధ్యక్షుడిగా తనను అధిక మెజారిటీతో గెలిపించాలని దొంతుల ఈశ్వరయ్య కోరారు

# ఆర్.బి.సి.ఎల్ క్రికెట్ లీగ్ లో సత్తా చాటిన ఏనుగు సుప్రీత్ రెడ్డి.



జన్నారం,జూన్20(వుదయం విలేకరి) గుజరాత్ రాష్ట్ర అహ్మదాబాద్ లోని జరిగిన రైసింగ్ భారత్ క్రికెట్ లీగ్(ఆర్.బి.సి.ఎల్) లో తెలంగాణ జూనియర్స్ తరఫున పాల్గొన్న జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాల విద్యార్థి ఏనుగు సుప్రీత్ రెడ్డి అత్యుత్తమ ఆల్ రౌండర్ ప్రదర్శనతో అందరిని ఆకట్టుకున్నాడు.మొదటి మ్యాచ్ లో 30 పరుగులు చేయగా రెండో మ్యాచ్ లో 5 పరుగులు చేసి నాటౌట్ గా నిలవడమే కాకుండా రెండు వికెట్లు తీయడంతో తదుపరి రెండు మ్యాచులకు సుప్రీత్ రెడ్డిని కెప్టెన్ గా ఎంపిక చేశారు.కెప్టెన్ గా మరింత బాధ్యతతో తదుపరి రెండు మ్యాచ్లో 16 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచి మూడు కీలక వికెట్లు తీసి విజయంలో కీలకపాత్ర వహించాడు.సుప్రీత్ రెడ్డి మొత్తం 51 పరుగులు ఐదు వికెట్లు తీసి అర్హత సాధించడమే కాకుండా దేశంలోని గుర్తింపు పొందిన ఏ క్రికెట్ అకాడమీ నుంచి అయినా ఉచితంగా శిక్షణ పొందే అవకాశాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా స్లేట్ పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తో పాటు ప్రిన్సిపాల్ శ్యామ్ లాల్ పిఈటి సంతోష్, నగేష్, వినీత్, ఉపాధ్యాయులు అహ్మదాబాద్ క్రికెట్ లీగ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఏనుగు సుప్రీత్ రెడ్డిని అభినందించారు. సుప్రీత్ రెడ్డి క్రికెట్ అకాడమీలో ఎంపిక అవడం పట్ల నాన్నగారైన స్లేట్ పాఠశాలల ప్రిన్సిపల్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు ఎంతో గర్వంగా ఉందంటూ సంతోషం వ్యక్తం చేశారు.

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

**-యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి**
**-కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి**



మెట్ పల్లి జూన్ 20 (వుదయం విలేఖరి) వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో క్రికెట్ గ్రౌండ్ సందర్శనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లను శుక్రవారం వేములవాడ నియోజకవర్గానికి విచ్చేసిన నేపథ్యంలో కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి కోరుట్ల నియోజకవర్గంలోని యువతను ప్రోత్సహించే విధంగా ప్రతి గ్రామానికి క్రీడ సామాగ్రి క్రికెట్ కిట్లు అందజేసేలా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మరిపెల్లి జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకేష్ రెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు యోగాను దినచర్యగా పాటించాలి

**-ఎస్ఆర్ఎం పాఠశాల చైర్మన్ కేశినేని శ్రీదేవి.**



కోదాడ టౌన్ జూన్ 20(వుదయం) విద్యార్థులు యోగాను దినచర్యగా పాటించాలని యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చు అని ఎస్ఆర్ఎం పాఠశాల చైర్మన్ కేశినేని శ్రీదేవి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గుడిబండ రోడ్డులో గల ఎస్ ఆర్ ఎమ్ సంకల్ప్ పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించి మాట్లాడారు. ఒత్తిడిని అధిగమించడానికి, ఆరోగ్యం కోసం యోగా ను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. శారీరక మానసిక వికాసానికి యోగ త్యుత్తమమైనదన్నారు. అనంతరం విద్యార్థులచే వివిధ రకాల యోగాసనాలు వేయించారు.

# ఊషన్నపల్లిలో ప్రైవేట్ స్కూల్ వ్యాన్లకు అడ్డుకట్ట ప్రభుత్వ పాఠశాలకు గ్రామస్థుల మద్దతు



పెద్దపల్లి జిల్లా::జూన్, 20 (వుదయం) ప్రతినిధి: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్నపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం ప్రైవేట్ పాఠశాలల వ్యాన్లు, బస్సులను గ్రామస్థులు అడ్డుకున్నారు. గ్రామంలోని పిల్లలందరినీ స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ పాఠశాలలో నాణ్యమైన విద్య, అన్ని సౌకర్యాలు ఉచితంగా అందుతున్నాయని పేర్కొన్నారు. విషయం తెలిసిన వెంటనే మండల విద్యాధికారి మహేష్ గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనుమతి లేకుండా పిల్లల్ని తీసుకెళ్లే వాహనాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇకపై అనుమతి లేని వాహనాలు వస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే పాఠశాల గుర్తింపును కూడా రద్దు చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల 'ఉత్తమ పాఠశాల', 'విజేత పాఠశాల'గా అవార్డులు పొందిందని ఆయన గుర్తు చేశారు. తమ పిల్లల భవిష్యత్తును మెరుగుపర్చాలంటే, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం ఉంచాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సమ్మయ్య, గ్రామస్తులు, తల్లిదండ్రులు, యువకులు పాల్గొన్నారు.

# అడ్డు అదుపు లేకుండా మట్టి

**-మాఫియా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి**



పెద్దపల్లి జిల్లా, జూన్, 20, (వుదయం ప్రతినిధి): కాల్వ శ్రీరాంపూర్ మండలం, లోని పందిళ్ళ గ్రామం నుండి విచ్చల్ విడిగా తరలింపుతో మరోసారి మట్టి మాఫియాకు వేదిక వుతోంది. నిబంధనలు పక్కనపెట్టి, స్థానిక జనజీవితాన్ని విసిగిస్తూ భారీగా మట్టి లారీలు గ్రామ రహదారులపై పరుగులు పెడుతున్నాయి. దుమ్ముతో ఊపిరాడక కొందరు పెద్దలు, చిన్న పిల్లలు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. నిత్యం వాహనాల రాకపోకలతో ప్రధాన రహదారులు దుమ్ముతో నిండిపోతుండగా, స్థానికులు చలించిపోతున్నారు. అయితే ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారులు, స్థానిక నేతలు పూర్తిగా మౌనం పాటిస్తుండటం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ప్రజలు ప్రశ్నిస్తున్నారు "ఇసుక మాఫియాపై గళం విప్పిన నేతల మాటలు ఏమయ్యాయి? నల్ల ధనం తెల్లబండ్లలో త్రిప్పుతున్న మాఫియా ఎప్పుడు ఆగుతుంది?" స్థానికంగా వ్యతిరేకత ఉన్నా, పాలక శక్తులకు, మాఫియా శక్తులకు మధ్య అవినీతి అల్లికలు స్పష్టంగా కనిపిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు చూస్తూ చూడనట్లుగా వ్యవహరించడంపై జనంలో ఆగ్రహావేశాలు చెలరేగుతున్నాయి. ప్రశ్నించే ఓటర్ల స్పందించని పాలకులు శ్వాస కూడా సవాలుగా మారిన ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలి.

**-లక్కమారి కాపు సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు.**



ఖానాపురం జూన్ 20 (వుదయం ప్రతినిధి): వర్షాలు సమృద్ధిగా కురువాలని పంటలు బాగా పండాలని మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని లక్కమారి కాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత బొడ్రాయికి నీళ్లు పోసి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి లక్కమారి కాపు సంఘం ఆధ్వర్యంలో వన భోజనాలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో లక్కమారి కాపు సంఘం అధ్యక్షుడు గోని రవీందర్, ఉపాధ్యక్షుడు యార ప్రభాకర్, కార్యదర్శి గాజె కుమారస్వామి, కోశాధికారి పెండ్లి సోమ నరసయ్య, కమిటీ సభ్యులు గాజె మల్లారెడ్డి, పెండ్లి యాకన్న, అనుముల రవి, అనుముల సంపత్, పొన్నాల ఎల్లయ్య లక్కమారి కాపు కులస్తులు తరలి వెళ్లారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లక్ష్యం.





ఖానాపురం జూన్ 20 (వుదయం ప్రతినిధి): ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం దొంతి మాధవరెడ్డి ఆశయమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడెం ఎలాగౌడ్ తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలో షేక్ ఉజ్మ నజీర్, జీల్లోజు రమఉపేంద్రచారికు మంజూరైన నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధుసుధన్ రావు, ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి సింగు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె లాల్ సాహెబ్, సమన్వయ కమిటీ అధ్యక్షుడు పల్స రమేష్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎస్.కె నజీర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పంటలు సమృద్ధిగా పండాలి.

**-గ్రామంలోని పిల్లాపాపలు సంతోషంగా ఉండాలి**
**-ఘనంగా గంగమ్మ తల్లికి బోనాలు సమర్పణ.**
**-మాజీ సర్పంచ్ బూస రామాఅశోక్ యాదవ్.**



ఖానాపురం జూన్ 20 (వుదయం ప్రతినిధి): పాడిపంటలు సమృద్ధిగా పండాలి పిల్లాపాపలు సుఖసంతోజంగా ఉండాలని గంగమ్మ తల్లికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించినట్లు మాజీ సర్పంచ్ భూస రమఅశోక్ యాదవ్ తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామంలోని తొలకరి సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కలవాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు కులస్తులు భాషబోయిన ఐలయ్య, జంగిలి రాజు, రాధారపు వీరస్వామి, బుస ఐలయ్య, చంద్రమౌళి, కుమారస్వామి, విజేందర్, నరసయ్య, గణేష్,ఎంకన్న, యాకయ్య, నాగమల్లు, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహనా



జన్నారం, జూన్ 20(వుదయం విలేకరి) కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డి ఎస్ ఓ జీవ రత్నం అన్నారు. శుక్రవారం రోజున జన్నారం మండలంలోని కొత్తపేట గ్రామంలో పీఎం జన్మన్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్తులకు అవగాహనా కలిపించారు. ఇందులో భాగంగా పి వి టి జి సంబంధించిన వారి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలపై అర్హుల నుండి అప్లికేషన్ లు స్వీకరించారు. ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఇల్లు తదితర కనీస అవసరాలపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ జీవరత్నం,ఎంపీడీవో ఉమర్ షరీఫ్,ఎంపిఓ జలెందర్,మెడికల్ ఆఫీసర్ ఉమాశ్రీ,ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ హెచ్ఎం రామచందర్,గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ నరేష్, పంచాయతీ కార్యదర్శి భీమ్ రావ్,అంగన్వాడీ, ఆశా వర్కర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకు వెళ్లి ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన చెక్కు అందజేత.

**-బ్యాంకు మేనేజర్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్.**



మెట్ పల్లి జూన్ 20 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్య కౌన్సిలర్లు బ్యాంకు స్కీంలపై అవగాహన పొంది తెలంగాణ గ్రామీణ బ్యాంకులో 435 రూపాయల ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన ఇన్సూరెన్స్ కట్టుకున్నారు మెట్పల్లి మండలం బండలింగాపూర్ గ్రామానికి చెందిన ముస్లిం కాలానికి చెందిన షేక్ అరిఫా గత నెల రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు ఇట్టి విషయం కాలనీ వాసులు వచ్చి ఆర్థిక అక్షరాస్య కౌన్సిలర్లకు తెలియజేయడంతో స్పందించి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కి సమాచారం ఇవ్వడం ద్వారా వారు అడిగిన డాక్యుమెంట్ ఇవ్వడంతో రెండు లక్షల ఇన్సూరెన్స్ షేక్ షాదుల్లా కు అందజేశారు షాదుల్లా మూగవాడు గతంలో మేకల కాపరిగా ఉండేవారు ఇప్పుడు ఆ డబ్బులతో 15 మేకలను తన యొక్క కూతురికి లక్షల 50 వేల ఫిక్స్ డిపాజిట్ చేశారు ఇట్టి విషయాన్ని ముస్లిం కాలనీ వాళ్లు నీరు పేదకుటుంబానికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఉంగరాల కిరణ్ కుమార్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు నిగ రాజేష్ మ్యాదరి రాకేష్ రజిని ముస్లిం కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



నిజాంసాగర్, జూన్ 20(వుదయం ప్రతినిధి): ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉన్న యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ సూచించారు. నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ టీఎస్‌డబ్ల్యుఆర్ఎస్/జేసి లో శుక్రవారం యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ లక్ష్యం వైపు అడుగులు వేయాలని కోరారు. మాదక ద్రవ్యాల నిర్మూళనే ప్రధాన లక్ష్యంగా విద్యార్థులకు ఎస్సై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సులు సీజ్

. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్
. ఎస్సై శంకర్



అందోల్ ,జూన్ 20(వుదయం ప్రతినిధి): రెండు ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన బస్సులలో శుక్రవారం మెదక్ జిల్లా అల్లాదుర్గంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ స్థానిక ఎస్సై శంకర్ తో కలిసి తనిఖీలు నిర్వహించగా దానిలో రెండు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సరైన పత్రాలు లేని కారణంగా బస్సులను సీజ్ చేసినట్లుగా స్థానిక ఎస్సై శంకర్ తెలిపారు. పాఠశాల యాజమాన్యం బస్సులకు చెందిన తగిన పత్రాలు ఇన్సూరెన్స్ పొల్యూషన్ పత్రాలు తమ వెంట తీసుకొని రావాలని సూచించారు. బస్సులకు సంబంధించిన ఇన్సూరెన్స్ పొల్యూషన్ ఫిట్నెస్ పత్రాలు లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# హాజీ సయ్యద్ మదార్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ నుంచి పేద విద్యార్థులకు బ్యాగ్ లు నోట్ బుక్స్ పంపిణీ.





పాలేరు జూన్ 20 (వుదయం ప్రతినిధి): పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం హాజీ సయ్యద్ మదార్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోంది. గత మూడు సంవత్సరాలుగా తిరుమలాయపాలెం మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, పెన్నులు నోట్‌బుక్స్‌ను పంపిణీ చేస్తూ విద్యారంగానికి మద్దతు ఇస్తోంది. తాజాగా పాతర్లపాడు, గోల్ తండా, గోపాయి గూడెం, జింకలగూడెం ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, పెన్నులు అందజేసిన ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు షూస్, వాటర్ ప్యూరిఫైయర్లు కూడా త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాక,పదో తరగతిలో మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా నగదు రివార్డులను ప్రకటించారు. 2026 నుంచి పదో తరగతిలో ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు ఫస్ట్ ప్రైజ్‌గా రూ. 20,000, సెకండ్‌కు రూ. 10,000, థర్డ్‌కు రూ. 5,000 చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ట్రస్ట్ తెలిపింది. విద్యా, వైద్య రంగాల్లో సహాయం అవసరమైన పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని ట్రస్ట్ సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ రావు, కాంప్లెక్స్ హెచ్ఎం డి.రాజేష్, స్కూలు హెచ్ఎం డి.వెంకటేశ్వర్లు, మద్దెలపల్లి మార్కెట్ డైరెక్టర్ జడల నగేష్, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, జె.రమేష్, వెంకట్ రెడ్డి, రాము, పంతులు నాయక్, ట్రస్ట్ ట్రెజరర్ సయ్యద్ సైదా, షేక్ చాంద్, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ చుట్టుపక్కల వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీల అభివృద్ధిని పరిశీలించుటకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకుగాను ఈ పర్యటన ఉద్దేశమని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు.



రంగారెడ్డి జిల్లా.జూన్ 20 (వుదయం ప్రతినిధి):శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శంషాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, సంబంధిత శాఖల సెక్రటరీలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఇటీవల కొన్ని గ్రామాలు ఓఆర్ఆర్ అవతలి వైపు, ఓఆర్ఆర్ పక్కన గల గ్రామాలు, జిహెచ్ఎంసిలో విలీనమైనందున ఆయా గ్రామాల మౌలిక సదుపాయాలు ఏమేరకు అభివృద్ధి చెందుతున్నాయో తెలుసుకోవటానికి ఈ మున్సిపాలిటీని సందర్శిస్తున్నానని ముందుగా నేడు శంషాబాద్ మున్సిపాలిటీని సందర్శిస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సౌకర్యం సమీక్షించగా దానిపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాలనీలలో పైప్ లైన్లను వేయాలని అందుకు సంబంధించిన ఎస్టిమేట్లను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగిందని, జిల్లాలో ఎక్కడ తాగునీటి కొరత లేకుండా కావలసిన నిధులను గ్రామపంచాయతీలకు, మునిసిపాలిటీలకు విడుదల చేస్తున్నట్లు వివరించారు. తదుపరి ముఖ్య కార్యదర్శి పన్ను వసూళ్లలో ఈ సంవత్సరము 23 శాతంఅతి తక్కువగా చేయడంపై లక్ష్యాలను అధిగమించాలని, కొత్త ఇండ్ల అసెస్మెంట్ లను చేయించి మున్సిపాలిటీల ఆదాయం పెంచాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధం నిర్వహణ ఏ విధంగా ఉందని, ప్రజల నుండి సమస్యలు రాకుండా చూడాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వాటి పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలో విద్యుత్ దీపాలు వార్డుల్లో నాలాల శుభ్రత తదితర అంశాల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పని చేయాలని అధికారులకు ముఖ్య కార్యదర్శి సూచించారు. అనంతరం కొత్వాల్ గూడాలో నిర్మాణంలో ఉన్న హెచ్ఎండిఏ ఎకో పార్కును సందర్శించి అక్కడి పక్షుల పార్కులోని వివిధ దేశాల పక్షులు, గార్డెనింగ్ ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని నిర్వాహకులకు తెలియజేశారు. తదుపరి రాజేంద్రనగర్ బుద్వేల్ లోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ పర్యటనలో రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, హెచ్ఎండిఏ సెక్రటరీ సర్ఫరాజ్ అహ్మద్, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఆర్డిఓ వెంకట్ రెడ్డి, పీ డి హౌసింగ్ నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బిజినెస్





## యుద్ధంతో భారత్‌కు కష్టకాలం

ఇజ్రాయిల్-ఇరాన్ మధ్య యుద్ధం భారతదేశానికి కష్టాలు తెస్తుంది. రెండు దేశాలు ఆస్పత్రులు, జనవాసాలపైకి దాడులు చేసుకుంటున్నాయి. సామాన్య ప్రజానీకం అశువులు బాస్తున్నారు. ఇప్పటి వరకు ఇజ్రాయెల్‌కు తెరవెనుక మద్దతు ఇస్తున్న అమెరికా, ఇప్పుడే నేరుగానే రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతుంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌లో భారత్‌కు చెందిన రూ.4,771 కోట్లకు నష్టకాలం వచ్చింది. వ్యూహాత్మక పెట్టుబడులు, ప్రయోజనాల్లో భాగంగా ఆ దేశంలోని చాబహార్ పోర్టులో ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ (ఐపీజీఎల్) ద్వారా దాదాపు రూ.4,771 కోట్ల పెట్టుబడులు పెట్టింది. ఈ పోర్టు భారతదేశానికి పాకిస్తాన్‌ను దాటవేసి ఆఫ్ఘనిస్తాన్, మధ్య ఆసియాకు వ్యూహాత్మక మార్గాన్ని అందిస్తుంది. ఇరాన్-ఇజ్రాయిల్ వివాదంలో ఆమెరికా జోక్యం పెరుగుతుండటంతో చాబహార్ పోర్టుపై ఆంక్షలు పెరుగుతున్నాయి. మే 2024 నాటికి చాబహార్‌లోని షాహిద్ బెహెష్తి టెర్మినల్‌ను పదేండ్లు నిర్వహించేలా ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ (ఐపీజీఎల్)కు ఒప్పందం ఉంది. అయితే ఈ పోర్టును నిర్వహించేందుకు 2017లో అదానీ గ్రూప్, ఎస్సార్ వంటి ప్రయివేట్ కంపెనీలు ఆసక్తి చూపించాయి. త్వరలో ఈ పోర్టును అదానీ గ్రూపునకు అప్పగించాలనే యోచనలో మోడీ ప్రభుత్వం ఉంది. ఈ పోర్టు ద్వారా భారతదేశానికి ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, మధ్య ఆసియా, యూరప్‌తో ఓడరేవు ద్వారా వాణిజ్యం చేయడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని అందిస్తుంది. అలాగే ఉక్కు దిగుమతులను సులభతరం చేసేందుకు చాబహార్-జహెడాన్ రైల్వే లైన్‌లో 85 85 మిలియన్ డాలర్ల పెట్టుబడిని భారతదేశం కలిగిఉంది. 2026 నాటికి ఈ రైల్వేలైన్ అందుబాటులోకి రానుంది. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధం తీవ్రమై, అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగితే తొలుత చాబహార్ పోర్టునే ఆక్రమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనివల్ల భారతదేశ పెట్టుబడులను అడ్డుపెట్టుకొని అమెరికా మరిన్ని ఆంక్షలు విధించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తుంది. అదే జరిగితే భారతదేశానికి ఈ వ్యూహాత్మక పెట్టుబడులన్నీ బూడిదలో పోసినట్టే అవుతాయని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మార్కెట్లో మూడో రోజూ నష్టాలే



భారత స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజు నష్టపోయాయి. గురువారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 82.79 పాయింట్లు కోల్పోయి 81,361.87 వద్దకు జారుకోగా.. నిఫ్టీ 18.80 పాయింట్ల నష్టంతో 24,793.25 వద్ద ముగిసింది. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రతరమవుతుండటం, తత్ఫలితంగా ముడిచమురు ధరలు ఎగబాకుతున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అమ్మకాలను కొనసాగించడం ఇందుకు కారణమైంది. ప్రధాన కంపెనీలతో పోలిస్తే చిన్న, మధ్య స్థాయి షేర్లలో అమ్మకాల ఒత్తిడి అధికమైంది. దాంతో బీఎసఈ స్మాల్‌క్యాప్ సూచీ 1.77 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.64 శాతం క్షీణించాయి. హైదరాబాద్‌కు చెందిన కాంట్రాక్ట్ డ్రగ్ రీసెర్చ్, మాన్యుఫాక్చరింగ్ కంపెనీ సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్‌లో అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ టీపీజీ ఏషియా వాటా తగ్గించుకోనుంది. సాయి లైఫ్‌లో 6 శాతం వాటాకు సమానమైన 1.25 కోట్ల షేర్లను టీపీజీ ఏషియా బ్లాక్ డీల్స్ ద్వారా ఓపెన్ మార్కెట్లో విక్రయానికి పెట్టినట్లు తెలిసింది. షేరు కనీస ధరను రూ.710గా నిర్ణయించినట్లుగా సమాచారం. కంపెనీ ప్రస్తుత మార్కెట్ ధర కంటే 2.5 శాతం తక్కువ ఇది. తద్వారా టీపీజీ ఏషియాకు రూ.885 కోట్ల వరకు సమాకూరనుంది. సాయి లైఫ్ సైన్సెసలో టీపీజీ ఏషియా ప్రస్తుతం 24.73 శాతం వాటా కలిగి ఉంది. బీఎసఈలో సాయి లైఫ్ షేరు గురువారం 1.26 శాతం క్షీణించి రూ.729.20 వద్ద ముగిసింది. ప్రైమరీ మార్కెట్లో వచ్చేవారం పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)ల సందడి పెరగనుంది. మూడు కంపెనీలు ఐపీఓల ద్వారా రూ.15,000 కోట్ల వరకు నిధులు సమీకరించేందుకు సిద్ధమయ్యాయి. అందులో సింహభాగం హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెసదే. ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫసీ బ్యాంక్ అనుబంధ విభాగమైన హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐపీఓ ఈ నెల 25న (బుధవారం) ప్రారంభమై 27న (శుక్రవారం) ముగియనుంది.

పబ్లిక్ ఇష్యూ ద్వారా కంపెనీ రూ.12,500 కోట్లు సమీకరించనుంది. కాగా వచ్చే వారం పబ్లిక్ ఇష్యూల జాబితాలో ముంబైకి చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ కల్పతరు లిమిటెడ్ సహా ఎల్లెన్‌బ్యారీ ఇండస్ట్రియల్ గ్యాసెస్ కూడా ఉన్నాయి. కల్పతరు ఐపీఓ ఈ నెల 24న (మంగళవారం) ప్రారంభమై 26న (గురువారం) ముగియనుంది. ఐపీఓ ద్వారా రూ.1,590 కోట్లు సమీకరించనున్న ఈ కంపెనీ ఒక్కో షేరు ధరను రూ.387-414గా నిర్ణయించింది. ఎల్లెన్‌బ్యారీ గ్యాసెస్ ఐపీఓ కూడా 24న మొదలై 26న ముగియనుంది. షేరు ధరను రూ.380-400గా నిర్ణయించింది.

## రెడ్డిట్ బ్రాండ్ అంబాసడర్‌గా సచిన్



సచిన్ టెండూల్కర్ కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా రెడ్డిట్ లో చేరినట్టు మేము ప్రకటిస్తున్నాము. ఈ భాగస్వామ్యం క్రికెట్ వంటి భాగస్వామ్య ఆసక్తుల చుట్టూ నిర్మితమైన డిజిటల్ కమ్యూనిటీలను పెంపొందించడంపై రెడ్డిట్ నిబద్ధతను స్పష్టం చేస్తుంది. అదే సమయంలో గ్లోబల్ స్పోర్ట్స్ లోకం మొత్తంలో రెడ్డిట్ పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది ప్రతిబింబిస్తుంది ఎందుకంటే క్రీడలు మా విభిన్న వినియోగదారు సమూహంలో అధిక నిమగ్నత , ఉత్సాహాన్ని కలిగించే అంశంగా మారాయి. ఈ ఏడాది ప్రారంభంలో రెడ్డిట్ ఇటలీలోని ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ లీగ్ అయిన సెరీAతో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. గత సంవత్సరం NFL NBA MLB PGA టూర్ , నాస్కార్ వంటి ప్రముఖ అమెరికన్ ప్రొఫెషనల్ స్పోర్ట్స్ లీగ్స్‌తో కొత్త భాగస్వామ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. స్పోర్ట్స్ అనే విభాగం రెడ్డిట్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆసక్తి సమూహాలలో ఒకటిగా నిలుస్తోంది. ప్రస్తుతం ఇది 1000కి పైగా కమ్యూనిటీల్లో అత్యంత నిమగ్నమైన అభిమానులను ఒకే వేదికపై చేర్చుతోంది. ఈ నెల నుండి క్రీడా అభిమానులకు క్రికెట్, అత్యంత ప్రియమైన హీరోలలో ఒకరైన టెండూల్కర్‌తో అభిమానులచే నడపబడే సచిన్ టెండూల్కర్ తో సహా రెడ్డిట్ కమ్యూనిటీలలో నిమగ్నం కావడానికి ప్రత్యేకమైన అవకాశాలు లభిస్తాయి. తన అధికారిక రెడ్డిట్ ప్రొఫైల్ సచిన్ టెండుల్కర్ ద్వారా దిగ్గజ ఆటగాడు వ్యక్తిగత ప్రతిబింబాలు మ్యాచ్ అంతర్దృష్టులు, ప్రత్యేకమైన కంటెంట్ను పంచుకుంటాడు. రాబోయే నెలల్లో టెండూల్కర్ భారతదేశంతో పాటు ప్రపంచంలోని ఇతర మార్కెట్లలో రెడ్డిట్ కోసం కొత్త మార్కెటింగ్ ప్రచారంలో కూడా కనిపించనున్నారు. “నా కోసం క్రికెట్ ఎప్పుడూ మైదానంలోనే కాదు - మైదానం వెలుపల కూడా ప్రజలతో నేరుగా సంబంధాన్ని ఏర్పరచే ఒక సాధనంలా ఉంది” అని సచిన్ టెండూల్కర్ అన్నారు. “రెడ్డిట్ గురించి తెలుసుకుంటున్నప్పుడు ప్రజల అభిరుచులను ఏకతాటిపైకి తెచ్చే దాని సామర్థ్యం నాకు ఎంతో ఆసక్తికరంగా అనిపించింది.

## భారీగా తగ్గనున్న బంగారం ధర..!



ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలకు బంగారం ధరలు స్పందించడం లేదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాబోయే నెలల్లో 10 శాతం, వచ్చే ఏడాది 30 శాతం వరకు ధరల్లో మార్పు రావొచ్చని అంటున్నారు. భౌగోళిక రాజకీయాలు, కేంద్ర బ్యాంకు కొనుగోళ్లు, ETF డిమాండ్‌లు దీనికి కారణం. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర దాడులు జరుగుతూ ఉద్రిక్తతలు నెలకొన్నా.. ఆ ప్రభావం బంగారంపై ఏ మాత్రం కనిపించడం లేదు. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బంగారం ధర గరిష్ట స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. రాబోయే ఒకటి రెండు నెలల్లో బంగారం ధరల్లో దాదాపు 10 శాతం, వచ్చే ఏడాదిలో దాదాపు 30 శాతం మార్పు చూడవచ్చు. బులియన్ మార్కెట్లు ఇప్పటికే భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకు కొనుగోళ్లు, ETF డిమాండ్, డీ-డాలరైజేషన్‌ను ఫ్యాక్టర్ చేశాయని నిపుణులు అంటున్నారు. సిటీబ్యాంక్ వచ్చే ఏడాదికి బంగారం ధర అంచనాలను తగ్గించింది. దాని నివేదిక ప్రకారం.. సిటీబ్యాంక్ రాబోయే మూడు నెలలకు బంగారం రేటు అంచనాను ఔన్సుకు 3,500 నుండి 3,300 డాలర్లకు తగ్గించింది. తదుపరి 6-12 నెలలకు గతంలో ఔన్సుకు 3,000 డాలర్ల నుండి 2,800 డాలర్లకు తగ్గించింది. “గత 10-20 సంవత్సరాలలో మధ్యప్రాచ్యంలో, నల్ల సముద్రంలో ఒకేసారి యుద్ధాలు జరుగుతున్న పరిస్థితిని మనం చూడలేదు. ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధం జరుగుతున్న ఏడు రోజుల్లో మొదటి రోజు బంగారం ధర పెరిగింది. కానీ ఆ తర్వాత ఉద్రిక్తతలు పెరిగినప్పటికీ బంగారం ధరలపై ప్రభావం పడటం లేదు.” అని కేడియా అడ్వైజరీకి చెందిన అజయ్ కేడియా అన్నారు. అయితే గతంలో ఇలాంటి పెరుగుదల సమయంలో బంగారం ధరలు కాస్త వెనక్కి తగ్గి తిరిగి కోలుకోవడం గమనించామని ఆయన అన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్స్ కు 3,371.15 డాలర్ల వద్ద ఉంది. అయితే గత ఐదు సంవత్సరాలలో మనం విన్న కథ ఏదైనా.. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకు కొనుగోళ్లు, ETF డిమాండ్, డీడాలరైజేషన్, బులియన్ మార్కెట్ ఇప్పటికే దీనికి కారణమైంది అని ఆయన అన్నారు. రాబోయే ఒకటి-రెండు నెలల్లో బంగారం ధరల్లో 8-10 శాతం తేడాను చూడవచ్చు. వచ్చే ఏడాదిలో బంగారం ధర 2,700-2,800 డాలర్లకు తగ్గవచ్చు. ప్రపంచ ఉద్రిక్తతలు గణనీయంగా తగ్గితే అది 2,400 డాలర్లకు కూడా తగ్గవచ్చు అని కేడియా పేర్కొన్నారు. ఈ సంవత్సరంలో బంగారం ధరలు దాదాపు 30 శాతం పెరిగి ఔన్సుకు 3,355 డాలర్లకు చేరుకున్నాయి. జనవరి 1, 2025 నాటికి ఇది దాదాపు 2,600 డాలర్ల వద్ద ఉంది. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ, ఆర్థిక అనిశ్చితుల మధ్య సురక్షిత స్వర్గధామ ఆస్తులకు పెట్టుబడిదారుల డిమాండ్ పెరగడం వల్ల రేట్లు పెరిగాయి.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల నిర్ణయాల నేపథ్యంలో పెట్టుబడిదారుల సెంటిమెంట్ రక్షణాత్మకంగా మారింది. ఇది చైనాతో వాణిజ్య యుద్ధ ఆందోళనలను తిరిగి రేకెత్తించింది. రష్యా-ఉక్రెయిన్ వివాదంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు సురక్షిత స్వర్గధామ డిమాండ్‌ను మరింత బలోపేతం చేశాయి.

## హైదరాబాద్‌లో ది కాస్‌కేడ్స్ నియోపోలిస్




జీహెచ్‌ఆర్ ఇన్‌ఫ్రా, లక్ష్మీ ఇన్‌ఫ్రా, అర్బన్‌బ్లాక్స్ రియల్టీ జాయింట్ వెంచర్ సంస్థ.. జీహెచ్‌ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా.. హైదరాబాద్, కోకాపేట్‌లో ది కాస్‌కేడ్స్ నియోపోలిస్ పేరుతో మెగా లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. నియోపోలిసలో 7.34 ఎకరాల విస్తీర్ణంలో 63 ఫ్లోర్లతో కూడిన ఐదు టవర్లు, మొత్తం 1,189.. 3 బీహెచ్‌కే, 4 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్లతో ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు సంస్థ డెసిగ్నేటెడ్ భాగస్వామి కర్తీశ్ రెడ్డి వెల్లడించారు. రూ.3,169 కోట్లతో అభివృద్ధి చేస్తున్న ఈ ప్రాజెక్ట్ 2030 నాటికి పూర్తిగా అందుబాటులోకి రానుందన్నారు. 2,560 చదరపు అడుగుల నుంచి 4,825 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఫ్లాట్స్ అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కాగా ఈ ప్రాజెక్ట్‌కు ఎస్‌బీఐ రూ.900 కోట్ల నిధులను సమకూర్చిందని సంస్థ డెసిగ్నేటెడ్ భాగస్వాములు లక్ష్మీ నారాయణ, శరత్ వెల్లడించారు.

ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ తయారీదారు ఓబెన్ ఎలక్ట్రిక్ సిరీస-ఏ ఫండింగ్‌లో భాగంగా మొత్తం రూ.100 కోట్లు సమీకరించింది. ఇందులో భాగంగా జనవరి నెలలో రూ.50 కోట్లు సమీకరించగా మే నెలలో మరో రూ.50 కోట్ల నిధులను సేకరించింది. హీలియోన్ హెూల్డింగ్స్, శారద ఫ్యామిలీ ఆఫీస్, కే ఫ్యామిలీ నుంచి ఈ మొత్తాలను సమీకరించింది. తాజా నిధులతో కంపెనీ ఇప్పటి వరకు సమీకరించిన నిధులు రూ.200 కోట్లకు చేరాయి.

టెక్స్‌టైల్ రంగంలో నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు గాను జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎన్‌ఎసడీసీ)తో వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకుంది. రూ.425 కోట్లతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సంయుక్తంగా సర్టిఫికెట్ జారీ చేయనున్నాయి. వెల్‌స్పన్ తన టెక్స్‌టైల్ యూనిట్లలో వీరికి ఉపాధి అవకాశాలు కల్పించనుంది.

## మైక్రోసాఫ్ట్‌లో మళ్లీ ఉద్వాసనలు..!




ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మరోమారు ఉద్యోగులపై వేటు వేయడానికి సిద్ధం అవుతోంది. ఇప్పటికే వేలాది మందికి ఉద్వాసన పలికిన మైక్రోసాఫ్ట్ తాజా పునర్నిర్మాణంలో భాగంగా మరోమారు వేలాది మందిని ఇంటికి పంపించే పనిలో ఉందని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది.

తాజా రౌండ్ ఉద్వాసనలు సేల్స్ విభాగంలో ఉండొచ్చని వెల్లడించింది. ఈ ఏడాది మే నెల మధ్యలో మూడు శాతం లేదా దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు కావడం గమనార్హం. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.

ఇక ఈ ఏడాది జనవరిలో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని ఆ సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. ఈనెల ఆరంభంలో కూడా పలువురిపై సంస్థ వేటు వేసింది. సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తున్నామని మైక్రోసాఫ్ట్ పలుసార్లు పేర్కొంది.

# జాతీయం – అంతర్జాతీయం

## ముంబయిలో పాలస్తీనా సంఘీభావ నిరసనను అడ్డుకున్న పోలీసులు



న్యూఢిల్లీ: పాలస్తీనా సంఘీభావ నిరసనను ముంబయి పోలీసులు అడ్డుకున్నారు. సీపీఐ(ఎం), వామపక్ష నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. పోలీసుల అణచివేతను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండించింది. గాజాలో ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఖండిస్తూ వామపక్ష పార్టీలు ముంబయిలోని ఆజాద్ మైదాన్‌లో ప్రదర్శన నిర్వహించాయి. ఈ నిరసనను అడ్డుకునేందుకు ముంబయి పోలీసులు తెల్లవారుజాము నుంచే నాయకులను అరెస్టు చేయడం ప్రారంభించారు. ఇందుకోసం సీపీఐ(ఎం) భాండుప్ కార్యాలయం వద్ద భారీస్థాయిలో పోలీసులు మోహరించారు. పార్టీ ముంబాయి జిల్లా కమిటీ సభ్యులు హరి ఘూడ్గే, శైలేంద్ర చౌహాన్, స్థానిక కమిటీ కార్యదర్శి, ఆరే కాలనీ పోరాట నాయకుడు తబ్రేజ్ అలీని అదుపులోకి తీసుకున్నారు. వారందరినీ పోవై పోలీస్ స్టేషన్‌లో నిర్బంధంలో ఉంచారు. సీపీఐ సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి, చారుల్ జోషిలను వారి ఇండ్ల నుంచి తీసుకెళ్లారు. పీడబ్ల్యూపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి రాజు కోర్డే, ధారావికి చెందిన ఇద్దరు అదానీ వ్యతిరేక కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) రాష్ట్ర కార్యదర్శి మెరాజ్ సిద్ధిఖీ, సీపీఐ(ఎంఎల్)కు చెందిన శ్యామ్ గోహిల్, ఐపీఎస్ఎఫ్‌కు చెందిన ఫిరోజ్ మిథిబోర్వాలాను కూడా నిర్బంధంలో ఉంచారు. ఈ సంఘీభావ ప్రదర్శనలో భాగస్వామ్యం కావాలని సన్నద్ధమైన ప్రతి రాజకీయ పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలను పోలీసులు తీసుకెళ్లారు. ప్రజాస్వామ్య వ్యతిరేక, నిరంకుశ, రాజ్యాంగ వ్యతిరేక అణచివేత చర్యను సీపీఐ(ఎం) మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయిల్ మారణహోమానికి మద్దతిస్తున్న పాలక బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వ ఆదేశం మేరకు పోలీసులు ఈ అణచివేతకు పూనుకున్నారు. ప్రజాస్వామ్య నిరసనలకు వేదికగా ముంబయి హైకోర్టు ఆజాద్ మైదాన్‌ను కేటాయించిందని, ఈ నిరసన ప్రదర్శనను నిషేధించడంతో ముంబయి పోలీసులు కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని పార్టీ విమర్శించింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హోం శాఖను కూడా నిర్వహిస్తున్నారని, ఆయన ఆదేశం మేరకే పోలీసులు ఈ చర్యకు పాల్పడ్డారని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ప్రజలు వామపక్ష పార్టీల పిలుపునకు పెద్దసంఖ్యలో స్పందిస్తూ పాలస్తీనా సంఘీభావం ప్రదర్శనల్లో పాల్గొన్నారని తెలిపింది. అయితే మహారాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేందుకు ప్రయత్నిస్తోందని మండిపడింది. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న మహారాష్ట్ర ప్రజా భద్రతా బిల్లును దూకుడుగా ముందుకు తీసుకురావడంలోనే రాష్ట్ర ప్రభుత్వ అణచివేతను అర్థం చేసుకోవచ్చని వెల్లడించింది.

## ఇరాన్‌కు భారీ నష్టం

ఎటువంటి సడలింపు లేకుండా, పట్టు వీడకుండా ఇజ్రాయెల్ మరోసారి ఇరాన్‌పై బీకర వైమానిక దాడులు సాగించింది. ఇరాన్‌లోని లోతట్టు ప్రాంతంలోని అరాక్ భారీ జల రియాక్టర్‌పై బాంబుల వర్షం కురిపించింది. ఈ ప్రాంతంలో దాడులు జరుగుతాయని, ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఓ వైపు ప్రకటనలు వెలువరించారు. వెంటనే భారీ స్థాయిలో ఈ హెవీ వాటర్ ప్లాంట్‌పై బాంబులు కురిపించారు. దీనితో పాటు ఇరాన్ అణు కార్యక్రమం సాగుతోన్న ఓ స్థావరంపై కూడా విస్తృత స్థాయిలో విమానాలతో బాంబులు కురిపించారు. నిర్ణీత లక్షాలను ఎంచుకుని వంద వరకూ శక్తివంతమైన బాంబులు ఇతర ఆయుధాలను ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్ ప్రయోగించింది. టెహ్రాన్‌కు నైరుతి దిశలో అరాక్ హెవీ వాటర్ ప్లాంట్ ఉంది. ఇది ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమాలలో ప్రధాన స్థావరంగా ఉందని ఇజ్రాయెల్ పసికట్టింది. ఈ దశలోనే దీనిని టార్గెట్‌గా చేసుకుని దాడులకు దిగింది. శుద్ధి చేసిన యురేనియం వంటి కీలక ముడిపదార్థాల అవసరం లేకుండానే తమ అణుబాంబును తయారు చేసుకునేందుకు ఇరాన్‌కు ఈ కేంద్రం ఉపయోగపడుతుంది. ముందుగా స్థానికులను హెచ్చరించడం తరువాతి క్రమంలో పలు క్షిపణి తయారీ వ్యవస్థలపై, అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు సాగాయి. ఈ భారీ స్థాయి దాడులకు ఇజ్రాయెల్‌కు చెందిన 40 వరకూ ఫైటర్ జెట్ విమానాలను రంగంలోకి దింపారని ఇజ్రాయెల్ సైనిక విభాగం (ఐడిఎఫ్) ఓ ప్రకటన వెలువరించింది. నటాంజ్ అణు కేంద్రంతో సరఫరాల లింక్ ఉన్న ఓ స్థావరంపై కూడా ఇజ్రాయెల్ ఇప్పుడు దాడికి దిగింది. అన్నింటికి మించి ఇప్పుడు అరాక్ ప్రాంతంలోని ఐఆర్ 40 హెవీ వాటర్ రియాక్టర్‌పై బాంబుల దాడి కీలక పరిణామం అయింది. అరాక్ నగర శివార్లలో ఇది ఉంది. ఈ కేంద్రంలోనే ప్లూటోనియం ఉత్పత్తి జరుగుతోందనే వార్తల దశలో అప్పట్లో ఈ కేంద్రంలో అంతర్జాతీయ అణు సంస్థ నిశిత తనిఖీలు జరిగాయి. ఇప్పటికీ పర్యవేక్షణ సాగుతోంది. అయితే ఇప్పటికీ ఇక్కడ అణు బాంబు తయారీ పదార్థాల తయారీ జరుగుతోందని వెల్లడైంది. దాడుల తరువాత ఐడిఎఫ్ కీలక ప్రకటన వెలువరించింది. ఇప్పుడు అరాక్ స్థావరం ధ్వంసం అయిందని, ఇక్కడ ఎటువంటి ఉత్పత్తి లేకుండా పోయిందని వివరించారు. అయితే ఇక్కడ అణుతయారీ సంబంధిత ప్లూటోనియం ఉత్పత్తి ఏమి జరగడం లేదని ఇరాన్ చెపుతోంది. ఈ వాదనను ఇజ్రాయెల్ ఖండించింది. ఈ ప్రాంతంపై ఇజ్రాయెల్ దాడిని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఎఇఎ) ధృవీకరించింది. అయితే ఎటువంటి రేడియోధార్మిక దుష్ప్రభావం ఏదీ లేదని తెలిపారు. ఇప్పటికే ఇరాన్‌లోని నటాంజ్ అణు కేంద్రాన్ని దెబ్బతీసిన ఇజ్రాయెల్ ఇప్పుడు రెండోటార్గెట్‌గా అరాన్ స్థావరాన్ని ఎంచుకుని దాడులకు దిగింది.




## విద్యార్థి వీసాల జారీ ప్రారంభించిన అమెరికా




అమెరికా విదేశీ విద్యార్థులకు వీసా జారీ ప్రక్రియను ప్రారంభించింది. కాగా చిన్న మెలిక పెడుతూ విదేశాంగ శాఖ బుధవారం కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. అమెరికాలో చదువుకోవాలనుకునే విదేశీయులు తమ షోషల్ మీడియా ప్రొఫైల్స్ ను బహిర్గతం చేయాల్సి ఉంటుంది. దీని వల్ల అమెరికా వ్యతిరేక కంటెంట్ ఏమైనా ఉంటే దానిని స్క్రీనింగ్ చేయవచ్చు. మే నెల చివరిలో విదేశీ విద్యార్థులకు వీసాలు జారీ చేయడాన్ని విదేశాంగ శాఖ తాత్కాలికంగా నిలిపివేసింది. కొత్తగా సోషల్ మీడియా మార్గదర్శకత్వాన్ని తీసుకువచ్చింది. మళ్లీ ఈ నెలలో వీసాల కోసం దరఖాస్తులను తీసుకోవడం ప్రారంభించింది. అమెరికా సందర్శించేందుకు ప్రయత్నిస్తున్న ప్రతి ఒక్కరినీ తాము సరిగ్గా స్క్రీనింగ్ చేస్తున్నామని, మెరుగైన సోషల్ మీడియా పరిశీలన నిర్ధారిస్తుందని స్టేట్ డిపార్ట్ మెంట్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. యూఎస్ కాన్సులర్ అధికారులు అందరు విద్యార్థులతో పాటు టూరిస్ట్ వీసాలపై దేశాన్ని సందర్శించే వారి దరఖాస్తు దారులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని ఆయన తెలిపారు. స్క్రీనింగ్ ను సలభతరం చేయడానికి విద్యార్థులు తమ వీసా దరఖాస్తులతో పాటు, అన్ని సోషల్ మీడియా ప్రొఫైల్స్ లోని రహస్య సెట్టింగ్ లను బహిరంగం చేయవలసిందిగా కోరుతున్నట్లు ఆ అధికారి తెలిపారు. అమెరికా ప్రెసిడెంట్ గా రెండోసారి బాధ్యతలు చేపట్టిన రోజునే డోనాల్డ్ ట్రంప్ ఓ అడ్మినిస్ట్రేటివ్ జారీ చేస్తూ, అమెరికాలో ప్రవేశించే వ్యక్తులు ఎవరైనా , అమెరికా పౌరులు,సంస్కృతి, ప్రభుత్వం, సంస్థల పట్ల శతృత్వ వైఖరి కలిగి ఉ ఒడకుండా వారిపై నిఘా పెట్టాలని పిలుపు నిచ్చారు. ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ మొదట్లోనే అక్రమ వలసదారులపై విద్యార్థి వీసాలపై కొరడా ఝుళిపించింది. వేలాది మంది వీసాలు రద్దుచేసింది. అలాగే, హార్వర్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థులను అంగీకరించకుండా నిషేధం విధించాలని భావించింది.అమెరికా విదేశాంగ విధానానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై కొరడా ఝుళిపించారు.గాజాలో ఇజ్రాయల్ దాడిని విమర్శించేవారు, పాలస్తీనా కుమద్దతుగా ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థుల వీసాలను విదేశాంగ మంత్రి మార్కో రుబియో రద్దు చేశారు.

## విమాన ప్రమాదంలో దెబ్బతిన్న బ్లాక్ బాక్స్



గతవారం అహ్మదాబాద్ లో గతవారం కూలిపోయిన ఎయిర్ ఇండియా ఏఐ-171 నుంచి స్వాధీనం చేసుకున్న బ్లాక్ బాక్స్ బాగా దెబ్బతింది. దీంతో బ్లాక్ బాక్స్ లోని డేటాను రికవరీ చేసేందుకు దానిని అమెరికాకు పంపే అవకాశం ఉందని ఒక నివేదిక తెలిపింది. ముఖ్యంగా విమానం క్రాష్ అయిన తర్వాత భారీగా మంటలు చెలరేగడంతో బ్లాక్ బాక్స్ కు సెగ తగిలింది. బ్లాక్ బాక్స్ పై భాగం కూడా అంటుకుంది. అయితే, ఆ నివేదిక వాస్తవంగా తప్పు అని భారత విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో డైరెక్టర్ జనరల్ జివిజి యుగంధర్ పేర్కొన్నారు. అయితే ఆయన ఇక ఏ వివరాలు వెల్లడించలేదు. ప్రస్తుతం భారీగా దెబ్బతిన్న బ్లాక్ బాక్స్ నుంచి డేటా సేకరించే టెక్నాలజీ మన వద్ద లేదు. అందువల్ల ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్ డిఆర్) విశ్లేషణకు వాషింగ్టన్ లోని నేషనల్ సేఫ్టీ ట్రాన్స్ పోర్ట్ బోర్డ్ ( ఎన్ టిఎస్ బి) ప్రయోగశాలకు పంపనున్నారు. ఇప్పటికే దారుణ ప్రమాద ఘటనపై విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబి) దర్యాప్తు చేస్తోంది.డేటా రికవరీ అయిన తర్వాత ఆ నివేదికను కూడా ఆ సంస్థతో ప్రభుత్వం విశ్లేషిస్తుంది. బ్లాక్ బాక్స్ నుంచి డేటాను సేకరించడానికి రోజులు లేదా నెలలు పట్టవచ్చు. అయితే అది బ్లాక్ బాక్స్ కు ఏ మేరకు నష్టం జరిగిందన్న దాన్ని బట్టి ఉంటుందని నివేదిక పేర్కొంది. అహ్మదాబాద్ నుంచి లండన్ కు బయలు దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ టేకాఫ్ అయిన కొద్ది సెకన్లలోనే ప్రమాదానికి గురైంది.

ఈ విషాదంలో 241 మంది ప్రయాణికులు, సిబ్బందితో సహ 274 మంది మరణించారు. విమానం క్రాష్ అయిన వెంటనే ఉవ్వెత్తున మంటలు ఎగసిపడ్డాయి. అగ్నిప్రమాదం వల్ల ఆ ప్రాంతంలో ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెల్సియస్ కు చేరుకుంది. ఆ తీవ్రత ఎంత ఉ ంది అంటే,ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునేలా రూపొందించిన బ్లాక్ బాక్స్ కూడా తీవ్రంగా దెబ్బతింది.

## కిలాడి నివేదికపై కేంద్రం వైఖరి తమిళ సంస్కృతిపై దాడి



చెన్నై: తమిళనాడులోని కిలాడి నాగరికత ప్రదేశం వద్ద జరిగిన తవ్వకాల నివేదికను కేంద్ర ప్రభుత్వం బహిరంగ పర్చకపోవడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరిని తమిళ సంస్కృతిపై దాడిగా అభివర్ణించారు. ఈ మేరకు డీఎంకే పార్టీ కేడర్‌కు స్టాలిన్ లేఖరాసారు. మోడీ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మధురైలో డీఎంకే విద్యార్థి విభాగం నిర్వహించిన ప్రదర్శన రాష్ట్రవ్యాప్తంగా ప్రతిధ్వనించిందని లేఖలో ముఖ్యమంత్రి తెలిపారు. తమిళ నాగరికత గొప్పతనాన్ని, ప్రాచీనతను ఢిల్లీ గుర్తించే వరకూ డీఎంకే విశ్రమించదని స్టాలిన్ స్పష్టం చేశారు.

కిలాడి పరిశోధనలను రక్షించుకోకపోతే హరప్పా వంటి నాగరికత ఆవిష్కరణను కూడా అణచివేసే ప్రమాదం ఉందని మాజీ ముఖ్యమంత్రి ఎం కరుణానిధి చేసిన హెచ్చరికలను స్టాలిన్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 'మన నాయకుడు హెచ్చరించినట్లుగానే తమిళులను, తమిళ భాషను నిరంతరం శత్రుత్వం చేసే బీజేపీ ప్రభుత్వం కిలాడి వద్ద పరిశోధనల్లో కనుగొన్న వాటిని అణచివేసి పూడ్చిపెట్టడానికి ప్రయత్నిస్తోంది' అని స్టాలిన్ తన లేఖలో తెలిపారు. అలాగే, ఈ అంశంపై బీజేపీ మిత్రపక్షమైన ఎఐఎడిఎంకె "మౌనంగా ఉండటం"పై స్టాలిన్ విమర్శించారు. "ఎఐఎడిఎంకెను బీజేపీకి తాకట్టు పెట్టిన పళనిస్వామి నుంచి మనం ఏమి ఆశించగలం?" అని స్టాలిన్ ప్రశ్నించారు. రాష్ట్ర బీజేపీ నాయకులు కూడా 'పార్టీ హైకమాండ్‌ను ప్రసన్నం చేసుకోవడానికి తమిళ భాష, సంస్కృతిపై తమ ప్రేమను వదులుకున్నారని విమర్శించారు. కిలాడి వద్ద తవ్వకాలలో కనుగొన్న వస్తువులతో ఒక మ్యూజియం ఏర్పాటుతో సహా తమిళ భాష, సంస్కృతిని పరిరక్షించడానికి డీఎంకే ప్రభుత్వం కృషి చేస్తోందని స్టాలిన్ తెలిపారు. తమిళ నాగరికత యొక్క ప్రాచీనతను యువతరం అర్థం చేసుకోవడానికి ఈ మ్యూజియం సహాయపడుతుందని అన్నారు. శివగంగ జిల్లాలోని కిలాడి నాగరికతపై భారత పురావస్తు సర్వే అధ్వరంలో 2014లో తవ్వకాలు, పరిశోధనలు ప్రారంభమయ్యాయి. రెండేండ్ల క్రితం అధికారులు నివేదికను సమర్పించారు. అయినా కేంద్రం ఇప్పటి వరకూ ఈ నివేదికను బహిరంగపర్చలేదు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతుల్లో 211 మంది గుర్తింపు

అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగిన వారం రోజుల తరువాత మృతుల్లో 211 మందిని డిఎన్ఎ టెస్టుల ద్వారా గుర్తించారు. వీరిలో 189 మంది మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ విషయాన్ని అధికారులు గురువారం వెల్లడించారు. ఈ నెల 12న 242 మంది ప్రయాణీకులు, సిబ్బందితో అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా 171 విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. ఒక్కరు మినహా విమానంలో ఉన్న అందరూ మరణించారు. మృతుల గుర్తింపును నిర్ధారించడానికి డిఎన్ఎ పరీక్షలను అధికారులు నిర్వహిస్తున్నారు. విమాన ప్రమాదం కారణంగా మృతదేహాలు కాలిపోవడం, గుర్తించలేని విధంగా తీవ్రంగా దెబ్బతినడంతో మరణించిన వారిని గుర్తించడానికి డిఎన్ఎ పరీక్షలు తప్ప మరో మార్గం లేదని అధికారులు తెలిపారు. 'గురువారం ఉదయం వరకూ 211 డిఎన్ఎ నమూనాలు సరిపోయాయి. 189 మృతదేహాలను సంబంధిత కుటుంబాలకు అప్పగించాం' అని అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ జోషి విలేకరులకు తెలిపారు. అప్పగించిన 189 మంది మృతుల్లో 142 మంది భారతీయులు, 32 మంది బ్రిటీష్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ దేశస్థులు, ఒక కెనడియన్ ఉన్నారు.

## మస్క్ స్పేస్ ఎక్స్‌లో పేలిపోయిన స్టార్‌షిప్ రాకెట్

టెక్సాస్‌లోని ఎలాన్ మస్క్‌కి చెందిన స్పేస్ఎక్స్ సంస్థలో భారీ పేలుడు జరిగింది. ఈ సంస్థకు చెందిన స్టార్‌షిప్ రాకెట్ పరిక్షిస్తున్న సమయంలో పేలిపోయినట్లు అధికారులు గురువారం తెలిపారు. షిప్‌ను కీలకమైన ఫైర్ టెస్ట్ కోసం షెడ్యూల్ చేయడానికి ముందు ఈ ఘటన జరిగింది. ఈ పేలుడుతో స్టార్‌షిప్ నమూనాకి తీవ్ర నష్టం వాటిల్లిందని, దీంతో స్పేస్ ఎక్స్ అన్ని ప్రయోగాలు నిలిపివేసినట్లు సంస్థ ప్రకటించింది. స్పేస్ఎక్స్ స్థానిక కాలమానం ప్రకారం బుధవారం టెక్సాస్‌లోని పరీక్ష కేంద్రం వద్ద పరిక్షించేందుకు సిద్ధంగా ఉన్న స్టార్‌షిప్ పరిశీలన దశలోనే పేలిపోయిందని స్పేస్ఎక్స్ స్పష్టం చేసింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని,స్థానిక అధికారులతో కలిసి ఈ ప్రాంతాన్ని సురక్షితంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని స్పేస్ఎక్స్ తెలిపింది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ ఏడాది ప్రారంభంలో రెండు స్టార్‌షిప్ టెస్ట్ రాకెట్‌లు ప్రయోగించిన కొద్దిసేపటికే పేలిపోయిన సంగతి తెలిసిందే. ఒక వాహనం కరేబియన్ మీదుగా పేలిపోగా, మరొకటి అట్లాంటిక్ మహా సముద్రం మీదుగా వీడిపోయే ముందు నియంత్రణ కోల్పోయింది. ఈ ఘటనలపై ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ దర్యాప్తుకు ఆదేశం చడంతో పాటు తాత్కాలికంగా గగనతలాన్ని మూసివేసింది.

## హేగ్‌లో 'రెడ్ లైన్' ప్రదర్శన

దిహేగ్: నియంతృత్వానికి వ్యతిరేకంగా అమెరికాలో అట్లాంటిక్ వ్యాప్తంగా జరుగుతున్న నిరసన ప్రదర్శనలకు సమాంతరంగా అంతర్జాతీయ న్యాయస్థానం వున్న ది హేగ్‌లో ఆదివారం పెద్ద ఎత్తున 'రెడ్ లైన్' ప్రదర్శన జరిగింది. దేశవ్యాప్తంగా 1,50,000మందికి పైగా పాల్గొన్నారు. నెల రోజుల వ్యవధిలోనే ఇటువంటి ప్రదర్శన జరగడం ఇది రెండోసారి. గాజాలో ఊచకోతకు, ఇరాన్‌పై యుద్ధానికి నిరసనగా పెద్ద ఎత్తున ప్రజల్లో పెల్లుబుకుతున్న వ్యతిరేకత, అసంతృప్తి, నిరసనలకు నిదర్శనంగా ఈ ప్రదర్శనలు జరుగుతున్నాయి. నెదర్లాండ్స్ ప్రభుత్వ ఉదాసీనతను మొత్తంగా యురోపియన్ పాలక వర్గాల నిర్లక్ష్యవైఖరిని ఖండిస్తూ ప్రజలు ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఆక్స్‌ఫామ్ నొవిబ్, అమ్నెస్టీ ఇంటర్నేషనల్, పాక్స్, సేవ్ ది చిల్డ్రన్, తదితర సంస్థలకు చెందిన కార్యకర్తలు ఇందులో పాల్గొన్నారు. ఇజ్రాయిల్ అత్యాచారాలు, అరాచకాల పట్ల ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని వారు ఖండించారు. ఇయు-ఇజ్రాయిల్ ఒప్పందాలను సమీక్షించాలని, ఆయుధ ఆంక్షలతో సహా అన్ని రకాల ఆంక్షలను విధించాలని ప్రదర్శకులు పిలుపిచ్చారు. అంతూ దరి లేకుండా సాగుతున్న ఈ యుద్ధాల వెనుక పెట్టుబడిదారీ వ్యవస్థ చోదక శక్తిగా పనిచేస్తోందని వారు విమర్శించారు. బ్రస్సెల్స్‌లో కూడా ఇదే రీతిలో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది.అందులో కూడా దాదాపు లక్ష మంది పాల్గొన్నారు. సామ్రాజ్యవాదం పురిగొలిపే ఈ యుద్ధాలను తీవ్రంగా నిరసిస్తూ, అంతర్జాతీయంగా కార్మిక వర్గ చైతన్యంలో భాగంగా ఈ ప్రదర్శనలు జరుగుతున్నాయి. యుద్ధాలు, పొదుపు చర్యలు, ఊచకోతలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం రాజకీయంగా, స్వతంత్రంగా, అంతర్జాతీయంగా సమైక్య, సోషలిస్టు ఉద్యమంకోసం పోరాడాలని నేతలు పిలుపిచ్చారు.

# చక్కని ఆరోగ్యం

## పుచ్చకాయ తినడం వల్ల.. ఎన్ని లాభాలో మీకు తెలుసా?



వేసవికాలంలో ఎండవేడి నుంచి ఉపసమనం కలిగించే పుచ్చకాయను ఉదయాన్నే పరగడుపున తినడం శరీరానికి ఎంతో మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని పరిగడుపున తినడం వల్ల ఉదయం నిద్రలేచిన వెంటనే అలసటగా అనిపించడం, మధ్యాహ్నానికి నీరసించిపోవడం వంటి సమస్యలకు చెక్‌పెట్టొచ్చని చెబుతున్నారు. వీటిలో ఉండే క్షార గుణాలు మన శరీరంలోని ఆమ్లత్వాన్ని తగ్గించి పీహెచ్ స్థాయిని సమతుల్యం చేయడం వల్ల మన సమస్యలు దూరమవుతాయట. మనం రాత్రి పడుకున్నప్పుడు శరీరంలో జరిగే ప్రక్రియల కారణంగా ఆమ్లాలు పేరుకుపోయి మనం ఉదయం లేవగానే చికాకుగా, ఎసిడిటీగా అనిపిస్తూ ఉంటుంది. అయితే ఈ సమస్యకు చెక్‌పెట్టేందుకు పరిగడుపున పుచ్చకాయను తినడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. వీటిలో ఉండే క్షార గుణాలు మన శరీరంలోని ఆమ్లత్వాన్ని తగ్గించి పీహెచ్ స్థాయిని సమతుల్యం చేయడం వల్ల ఎసిడిటీ నుంచి ఉపసమనం పొందవచ్చంటున్నారు నిపుణులు. అంతే కాకుండా ఈ పండులో ఉండే సిట్రులిన్' అనే పదార్థం రక్తనాళాలు సమర్థవంతంగా పనిచేసేలా చేస్తుందట..తద్వారా మన శరీరంతో రక్తప్రసరణ కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల.. దీన్ని పరిగడుపున తీసుకుంటే మన శరీరం దానిలోని యాంటీఆక్సిడెంట్లను గ్రహించి చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చడానికి దోహదపడుతుంది. మనం ఉదయానే పుచ్చకాయను తినడం వల్ల దానిలో ఉండే నీరు, ఖనిజ లవణాలు మన మూత్రపిండాల పనితీరును మెరుగుపరచడంతో పాటు, శరీరాన్ని సహజసిద్ధంగా శుభ్రపరచడంలో తోడ్పడుతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే పుచ్చకాయలో ఉండే సహజ ఎంజైమ్‌లు మన జీర్ణవ్యవస్థను ఉత్తేజితం చేయాలంటే.. పుచ్చకాయ తిన్న తర్వాత,అరగంట వరకు ఇతర ఏ ఆహారాన్ని తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. ఈ అరగంట సమయంలో పుచ్చకాయలో ఉండే ఎంజైమ్‌లు మన జీర్ణవ్యవస్థను తదుపరి ఆహారం కోసం సిద్ధం చేస్తాయని వైద్య నిపుణులు తెలిపారు.



## ఈ నీళ్లు తాగితే ఎన్ని లాభాలో..

ఆయుర్వేదంలో లవంగం ఎన్నో వ్యాధులకు మందుగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే మంచి గుణాలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా లవంగాన్ని నీటిలో నానబెట్టి ఉదయం ఖాళీ కడుపుతో తాగితే శరీరానికి చాలా లాభాలు కలుగుతాయి. లవంగం శక్తివంతమైన యాంటీబ్యాక్టీరియల్, యాంటీఇన్ ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటుంది. ఇది శరీరంలోని శ్వాసనాళాల సమస్యలకు సహాయపడుతుంది. ముఖ్యంగా చలికాలంలో వచ్చే దగ్గు, ముక్కు మూసుకుపోవడం లాంటి సమస్యలను తగ్గించడంలో లవంగాల నీరు ఉపయోగపడుతుంది. ఉదయం ఈ నీరు తీసుకుంటే గొంతులో ఉన్న కఫం కరిగి ఊపిరి తీసుకోవడం తేలికపడుతుంది. లవంగం వాడటం వల్ల జీర్ణక్రియ వ్యవస్థ బలంగా మారుతుంది. రోజూ ఉదయం తీసుకునే లవంగాల నీరు పుల్లటి త్రేన్పులు తగ్గించి గ్యాస్, ఉబ్బసం లాంటి సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ప్రేగుల పనితీరును మెరుగుపరచి ఆహారం తేలికగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. లవంగంలో ఉండే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ల వల్ల శరీరానికి రక్షణ వ్యవస్థ బలంగా మారుతుంది. లవంగాలను నీటిలో నానబెట్టి తాగడం వల్ల వైరస్ లు, బ్యాక్టీరియా లాంటి హానికర సూక్ష్మజీవులపై శరీరం పోరాడే శక్తిని పొందుతుంది. ఇది సాధారణంగా వచ్చే సీజనల్ ఇన్ ఫెక్షన్ లను రాకుండా ఆపడంలో సహాయపడుతుంది. రక్తంలో షుగర్ స్థాయిని నియంత్రించాలనుకునే వారు ఉదయం ఖాళీ కడుపుతో లవంగాల నీరు తీసుకోవచ్చు. ఇది శరీరంలోని ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీంతో షుగర్ లెవెల్ ను సహజంగా అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారు లవంగాన్ని చక్కగా ఉపయోగించుకోవచ్చు. లవంగాల్లో ఉండే సహజ రసాయనాలు శరీరంలోని కొవ్వు కణాలపై ప్రభావం చూపి వాటిని కరిగించడంలో తోడ్పడతాయి. ఇది మెటబాలిజం వేగాన్ని పెంచి శరీర బరువు తగ్గేలా చేస్తుంది. లవంగాల్లో ఉండే కొన్ని పోషకాలు ఎముకల దృఢత్వాన్ని పెంచడంలో సహాయపడతాయి. శరీరంలో టాక్సిన్లను తొలగించి కాలేయం శుభ్రంగా ఉండేలా చేస్తుంది. దీని వల్ల శరీరంలోని అన్ని వ్యవస్థలు సమతుల్యంగా పనిచేస్తాయి. లవంగాన్ని సరిగ్గా వాడితే అది ఇంటి మందుగా మారుతుంది. అయితే దీన్ని రోజూ తీసుకునే ముందు లేదా ప్రత్యేక పరిస్థితుల్లో ఉపయోగించాలంటే నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం. ఎందుకంటే ప్రతి ఒక్కరి శరీరం ఒకేలా స్పందించదు.

## నిమ్మ తొక్కలో ఇన్ని లాభాలా..?



ఫేస్ మాస్క్ కింద కూడ నిమ్మ తొక్కల పొడిని ఉపయోగించుకోవచ్చు. చర్మాన్ని క్లీన్ చేయడానికి నిమ్మ తొక్కల పొడి ఉపయోగపడుతుంది. స్క్రబ్ లాగా ఉపయోగించొచ్చు. నిమ్మ తొక్కలను జుట్టు సంరక్షణకు ఉపయోగించవచ్చు. వీటిని పేస్ట్ లాగా తయారు చేసి వాడుకోవచ్చు. నిమ్మ తొక్కలను నూనెలో వేడి చేసిన తర్వాత చల్లార్చాలి. ఈ నీటిని జుట్టుకు పట్టించటం వల్ల చుండ్రు సమస్య తగ్గుతుంది. నిమ్మకాయతోనే కాదు వాటి తొక్కల వల్ల కూడా ఉపయోగాలుంటాయి. ఒక రకంగానే కాదు అనేక రకాలుగా వీటిని ఉపయోగించుకోవచ్చు. నిమ్మ తొక్కలోనూ విటమిన్ సీ ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచటంలో సహాయపడుతుంది. నిమ్మ తొక్కల్ని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. ఇందులో విటమిన్ సి, కాల్షియం ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు దృఢంగా మారతాయి. నిమ్మ తొక్కల్ని తీసుకోవడం వల్ల అక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి శరీరానికి రక్షణ లభిస్తుంది. విష పదార్థాలు బయటకు పోతాయి. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్ ప్రమాదం నుంచి బయటపడడానికి నిమ్మ తొక్కలు సహాయపడతాయి. నిమ్మ తొక్కల్ని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాలు పెరగకుండా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్ చేయడానికి నిమ్మ తొక్కలు అద్భుతంగా పనిచేస్తాయి. చెడు కొవ్వుతో బాధపడేవారు ఈ నిమ్మ తొక్కలు తీసుకోవడం మంచిది.. గుండె సమస్యల నుంచి బయటపడడానికి నిమ్మ తొక్కలు బాగా పని చేస్తాయి. నిమ్మ తొక్కల్ని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. తద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దంతాలు ఆరోగ్యంగా ఉండడానికి నిమ్మతొక్కలు ఉపయోగపడతాయి. విటమిన్ డి లోపం వల్ల దంతాల సమస్యలు వస్తాయి. దంతాలు ఆరోగ్యంగా ఉండడానికి నిమ్మతొక్కలు అద్భుతంగా పనిచేస్తాయి. నిమ్మ తొక్కలోని పోషకాలు బాడీలో రక్త ప్రసరణ మెరుగుపరుస్తాయి. రక్తపోటు రాకుండా కాపాడుతాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. బరువు అదుపులో ఉంచడానికి నిమ్మ తొక్కలు దోహదపడతాయి. నిమ్మ తొక్కలను తీసుకోవడం వల్ల బరువు తగ్గడానికి అవుతుంది. అలాగే చర్మ సమస్యల నుంచి బయట పడేస్తాయి. ఫేస్ మాస్క్ కింద కూడ నిమ్మ తొక్కల పొడిని ఉపయోగించుకోవచ్చు. చర్మాన్ని క్లీన్ చేయడానికి నిమ్మ తొక్కల పొడి ఉపయోగపడుతుంది. స్క్రబ్ లాగా ఉపయోగించొచ్చు. నిమ్మ తొక్కలను జుట్టు సంరక్షణకు ఉపయోగించవచ్చు. వీటిని పేస్ట్ లాగా తయారు చేసి వాడుకోవచ్చు. నిమ్మ తొక్కలను నూనెలో వేడి చేసిన తర్వాత చల్లార్చాలి. ఈ నీటిని జుట్టుకు పట్టించటం వల్ల చుండ్రు సమస్య తగ్గుతుంది.

## థైరాయిడ్ క్యాన్సర్‌ను ఇలా గుర్తించండి..!



థైరాయిడ్ గ్రంథి శరీరంలో హార్మోన్లను నియంత్రించే ముఖ్యమైన భాగం. కానీ కొన్నిసందర్భాలలో ఇందులో అసాధారణ కణాలు పెరగడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది. ఈ జబ్బును మొదట్లోనే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రస్తుతం థైరాయిడ్ క్యాన్సర్ కేసులు నెమ్మదిగా పెరుగుతున్నా.. ఇది ఇంకా అరుదైనదిగానే భావిస్తారు. ఇది ముఖ్యంగా మహిళల్లో 30 నుంచి 60 సంవత్సరాల మధ్య ఎక్కువగా కనిపిస్తుంది. థైరాయిడ్ క్యాన్సర్ మొదట్లో కనిపించే ముఖ్య లక్షణాలలో ఒకటి మెడ ముందు భాగంలో ఉండే చిన్న గడ్డ. ఇది సాధారణంగా నొప్పి లేకుండా ఉంటుంది. దీని పెరుగుదల కూడా చాలా నెమ్మదిగా జరుగుతుంది. అందువల్ల చాలా మంది దీన్ని పట్టించుకోరు. అయితే గడ్డ థైరాయిడ్ కు సంబంధించిన ఇతర సమస్యల వల్ల వచ్చినా.. అది క్రమంగా పెరుగుతుంటే వైద్య పరీక్ష అవసరం. థైరాయిడ్ గ్రంథిలో పెరిగే కణజాలం గొంతు తంతువులకు చేరే నరాలపై ఒత్తిడి తెచ్చినప్పుడు గొంతు శబ్దంలో మార్పులు కనిపిస్తాయి. శబ్దం బొంగురుపోవడం లేదా గొంతు స్వరం గట్టిగా మారడం జరిగితే కొన్ని వారాల పాటు గమనించి.

. మార్పు లేకపోతే డాక్టర్ సలహా తీసుకోవడం తప్పనిసరి.థైరాయిడ్ గ్రంథిలో పెరుగుతున్న ట్యూమర్ ఆహారనాళం లేదా శ్వాసనాళంపై ఒత్తిడి చూపినప్పుడు మింగడంలో అసౌకర్యం కలగవచ్చు. కొంతమందికి గొంతులో ఏదో అడ్డుగా ఉన్నట్లు అనిపించవచ్చు. కొన్నిసార్లు ఊపిరి ఆడకపోవడం, శబ్దంతో శ్వాస తీసుకోవడం లాంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ లక్షణాలను సాధారణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేయడం వల్ల జబ్బును ఆలస్యంగా గుర్తిస్తారు.థైరాయిడ్ క్యాన్సర్ ఉన్నవారికి మెడ ముందు భాగం లేదా గొంతు భాగంలో తగ్గని నొప్పి ఉండే అవకాశం ఉంది. కొన్నిసార్లు ఈ నొప్పి చెవులకు కూడా పాకవచ్చు. సాధారణంగా గొంతు నొప్పిని చిన్న విషయం అనుకుంటారు కానీ అది ఎక్కువ కాలం తగ్గకపోతే డాక్టర్ ను కలవడం అవసరం. కొంతమందికి థైరాయిడ్ క్యాన్సర్ మొదలవుతున్న సమయంలో కారణం లేకుండా బరువు తగ్గడం లేదా ఎక్కువ అలసట ఉండటం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇవి మొదట్లో సాధారణ అనారోగ్యంగా అనిపించవచ్చు కానీ ఎక్కువ కాలం ఉంటే దీని వెనుక అసలు కారణం తెలుసుకోవడం అవసరం. థైరాయిడ్ క్యాన్సర్ వయసుతో సంబంధం లేకుండా వస్తుంది. చాలా సార్లు ఇది మహిళలలో ఎక్కువగా కనిపిస్తుంది. పైన చెప్పిన లక్షణాలలో ఏవైనా కనిపించినప్పుడు అనుమానంగా భావించి వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి. ముందుగానే గుర్తించడం ద్వారా ఈ జబ్బును సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు.

## ఖాళీ కడుపుతో గుడ్లు తింటున్నారా..?



గుడ్డు సంపూర్ణ ఆరోగ్యానికి సూపర్ ఫుడ్‌గా చెబుతారు. గుడ్డులో అధిక నాణ్యత గల ప్రోటీన్ ఉండటంతో పాటు, విటమిన్ ఎ, డి, ఇ, బి12, రిబోఫ్లేవిన్, ఫోలేట్, ఐరన్, సెలీనియం వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అయితే, ఇటీవలి కాలంలో చాలా మంది ఉదయాన్నే ఖాళీ కడుపుతో గుడ్డు తినటం అలవాటుగా చేసుకుంటున్నారా.. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో గుడ్లు తినేవారు ఇప్పుడు చాలా మంది ఉన్నారు. కానీ, ఇది సరైన పద్ధతి కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇలా ఖాళీ కడుపుతో గుడ్లు తినడం వల్ల కొంతమందికి ఉబ్బరం, గ్యాస్, కడుపు తిమ్మిరి వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. జీర్ణవ్యవస్థ ఇప్పటికే బలహీనంగా ఉన్నవారిలో ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. కొంతమందికి గుడ్లు అలెర్జీ కలిగి ఉంటారు. అలాంటి వారు పొరపాటున కూడా ఖాళీ కడుపుతో గుడ్లు తినకూడదు. ఇలా తినటం వల్ల చర్మంపై తామర, శరీరంలో వాపు, వికారం, వాంతులు లేదా విరేచనాలు వంటి జీర్ణశయాంతర సమస్యలతో బాధపడాల్సి వస్తుంది. శ్వాస తీసుకోవడంలో కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందని చెబుతున్నారు. ఉదయం అల్పాహారంలో గుడ్లు మాత్రమే తీసుకోవడం వల్ల శరీరంలో ఇతర ముఖ్యమైన పోషకాల లోపం ఏర్పడుతుంది. ఉదయం మీ అల్పాహారంలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, కార్బోహైడ్రేట్లు సమతుల్య పరిమాణంలో సమృద్ధిగా ఉండే వాటిని ఎల్లప్పుడూ చేర్చండి. ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి లేదా సగం ఉడికించిన గుడ్లు తినడం ద్వారా ఫుడ్ పాయిజనింగ్ సమస్య కూడా తలెత్తే ప్రమాదం ఉంది. అలాంటి గుడ్లు తినడం వల్ల సాల్మొనెల్లా బ్యాక్టీరియా వచ్చే ప్రమాదం ఉంది. ఈ బ్యాక్టీరియా అతిసారం, జ్వరం, కడుపు నొప్పి వంటి లక్షణాలను కలిగిస్తుంది. గుడ్లలో ఉండే మంచి మొత్తంలో ప్రోటీన్ కొన్నిసార్లు కొన్ని యాంటీబయాటిక్స్ ప్రభావాన్ని తగ్గిస్తుంది. అటువంటి పరిస్థితిలో ఏదైనా యాంటీబయాటిక్స్ తీసుకునేటప్పుడు మీరు వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే మీ ఆహారంలో గుడ్లను చేర్చుకోండి.

## పాలకూర ఆరోగ్యానికి ఎంతో మంచిది..

పండ్లు, కూరగాయలతో పాటు ఆకు కూరలు కూడా సంపూర్ణ ఆరోగ్యానికి తప్పనిసరిగా తీసుకోవాల్సిన ఆహారం. అయితే, ఆకుకూరల్లో ఆరోగ్యానికి అవసరమైన అన్ని రకాల పోషకాలు ఉంటాయి. ఆకు కూరల్లో ముఖ్యంగా పాలకూర పోషకాల గని. అందుకే, వైద్యులు సైతం తరచూ పాలకూర తినమని సలహా ఇస్తుంటారు. అలాగే, కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం పాలకూరను పొరపాటున కూడా తినకూడదని చెబుతున్నారు. పాలకూరలో ఐరన్, క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ మన ఆరోగ్యానికి ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. పాలకూర ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, కొన్ని ఆరోగ్య సమస్యలున్నవారు మాత్రం దాన్ని తినకూడదు. అలాంటి వారిలో కిడ్నీల్లో రాళ్లు సమస్య ఉన్నవారు పాలకూరను పొరపాటున కూడా తీసుకొవద్దు అంటున్నారు నిపుణులు. మూత్రపిండాల్లో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నవారు పాలకూరకు దూరంగా ఉండాలి. అలాగే, ఫుడ్ అలర్జీలు, జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు కూడా పాలకూరను తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అలాగే, యూరిక్ యాసిడ్ సమస్య ఉన్నవారు కూడా పాలకూర తినకూడదని అంటున్నారు. పాలకూరలో ఉండే ప్యూరిన్ శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని పెంచుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ పరిమాణం ఎక్కువగా ఉంటే కీళ్ల నొప్పుల సమస్య పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యూరిక్ యాసిడ్ సమస్య ఉన్నవారు లేదా కీళ్ల నొప్పులతో బాధపడేవారు పాలకూర తినకూడదు. రక్తం పలుచబడేందుకు మందులు వాడుతున్న వారు పొరపాటున కూడా పాలకూరను తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే.. పాలకూరలో ఉండే విటమిన్ కె రక్తం పలుచన చేసే మందులతో కలిసి ప్రతిస్పందిస్తుంది. ఇది ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. కాబట్టి ఇలాంటి మందులు వాడే వారు మర్చిపోయి కూడా పాలకూరను తినకూడదని అంటున్నారు. కొంతమందికి పాలకూర తినడం వల్ల అలెర్జీ ఉండవచ్చు. ఉడికించిన లేదా పచ్చి పాలకూర ఆకులను తినడం వల్ల అలెర్జీలు వస్తాయి. అలాగే, పాలకూర, కాలే వంటి ఆకుపచ్చ కూరగాయలలో కాల్షియం ఉంటుంది, కానీ వాటిలో ఉండే ఆక్సలేట్లు కాల్షియాన్ని బంధిస్తాయి. శరీరంలో కాల్షియం శోషణను నిరోధిస్తాయి. కాల్షియం లోపం ఉన్నవారు పాలకూర, కాలే వంటి ఆకుకూరలు తినకూడదు.

# సినిమా



## బికినీ సూట్‌లో గ్లామర్‌తో మతిపోగొడుతున్న ప్రగ్యా జైస్వాల్



## థగ్ లైఫ్ రిలీజ్ చేయాల్సిందే.. కర్నాటకకు సుప్రీంకోర్టు ఆదేశాలు


న్యూఢిల్లీ: కమల్‌హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయాల్సిందే అని, అది ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్‌ను రిలీజ్ చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే అని కోర్టు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటామని బెదిరిస్తున్న వారిని నియంత్రించాలని, దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సుప్రీంకోర్టు తెలిపింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తమిళం నుంచే కన్నడ భాష పుట్టినట్లు ఫిల్మ్ స్టార్ కమల్‌హాసన్ ఇటీవల వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది. దీంతో అతను నటించిన థగ్‌లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయకుండా అడ్డుకున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కమల్‌హాసన్ కోర్టును ఆశ్రయించారు. సుప్రీం చివాట్లతో దిగివచ్చిన కర్నాటక ప్రభుత్వం నిరసనకారులపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటున్నవారికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సుప్రీం తీర్పుతో సంతృప్తి చెందానని, కేసును మూసివేస్తున్నట్లు కమల్ తెలిపారు. కేసు వాదనల సమయంలో కర్నాటక సర్కారు ఇచ్చిన హామీలను ధర్మాసనం ఆలకించింది. ఒకవేళ ఎవరైనా సినిమాను అడ్డుకుంటే వారిపై కర్నాటక సర్కారు తీవ్ర చర్యలు తీసుకుంటుందని సుప్రీం తెలిపింది. ఒకవేళ థగ్‌లైఫ్ సినిమా రిలీజైతే .. థియేటర్లకు రక్షణ కల్పించనున్నట్లు కర్నాటక ప్రభుత్వం కోర్టు చెప్పింది. జూన్ 5వ తేదీన థగ్‌లైఫ్ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ వివాదం వల్ల కర్నాటకలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేశారు.

## యంగ్ హీరో తేజ సజ్జా అరుదైన ఘనత

యంగ్ హీరో తేజ సజ్జా తన సినీ ప్రస్థానంలో అరుదైన ఘనతను సాధించారు. బాల నటుడిగా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన తేజ.. చూడాలని వుంది, రాజకుమారుడు, కలిసుందాం రా, ఇంద్ర వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో తన నటనతో గుర్తింపు పొందారు. 2005లో వచ్చిన బోన్సాయ్ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకుని తన టాలెంట్‌ను నిరూపించుకున్నారు. ఇప్పుడు హీరోగా కూడా అదే స్థాయిలో విశేష గుర్తింపు పొందుతున్నారు. హనుమాన్ చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో అభిమానాన్ని సంపాదించిన తేజ సజ్జా, మరో ప్రతిష్టాత్మక అవార్డు తన ఖాతాలో వేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 నుండి 2024 మధ్య విడుదలైన సినిమాలకు గద్దర్ సినీ పురస్కారాలను ప్రదానం చేసింది. అందులో భాగంగా, 2023కి గాను ఉత్తమ ద్వితీయ చిత్రం (బెస్ట్ సెకండ్ ఫిల్మ్) విభాగంలో తేజసజ్జా హనుమాన్ చిత్రం అవార్డును గెలుచుకుంది. బాల నటుడిగా నంది అవార్డు, హీరోగా గద్దర్ పురస్కారం అందుకొని అరుదైన రికార్డు సాధించిన నటుడిగా నిలిచారు. ప్రస్తుతం తేజ మరో సూపర్ హీరో మూవీ మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుత స్పందన లభిస్తోంది. హనుమాన్ తరువాత తేజ నుంచి వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## ఆంధ్రప్రదేశ్‌లో 'కుబేర' టికెట్ ధరల పెంపు




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సినిమా టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.75 (జీఎస్టీ అదనం) వరకు టికెట్ ధరలు పెంచుకోవచ్చు. పెరిగిన ధరలను బట్టి చూసుకుంటే.. మల్టిప్లెక్స్‌లలో అయితే రూ. 270, సింగిల్ స్క్రీన్స్‌లలో రూ. 240 వరకు టికెట్ ధర ఉండబోతుంది. ఈ పెరిగిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల పాటు అమలులో ఉంటాయి. దాదాపు 3 గంటల రన్‌టైంతో వస్తున్న ఈ చిత్రంపై తెలుగుతో పాటు తమిళంలో భారీ అంచనాలు ఉన్నాయి.



## అప్పట్లో తెలుగులో ఓ మూవీ.. ఇప్పుడు రీఎంట్రీ ఇస్తానంటున్న బ్యూటీ

ఒకప్పుడు సౌత్ సినిమాలంటే చిన్నచూపు ఉండేది కానీ ఇప్పుడు దక్షిణాది చిత్రాలు దేశాన్నే ఏలుతున్నాయి. ఖండాలు దాటి ప్రపంచ సినిమాను తమవైపు తిప్పుకునేలా చేస్తున్నాయి. అందుకే సౌత్ సినిమాలు చేయడానికి హీరోయిన్లు కూడా నూతన ఉత్సాహం చూపిస్తున్నారు. హిందీ బిగ్‌బాస్ 18 ఫేమ్, హీరోయిన్ యామిని మల్హోత్రా కూడా దక్షిణాదిన రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. దంత వైద్యురాలు అయిన యామిని తెలుగులో చుట్టాలబ్బాయి సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. తాజాగా బాలీవుడ్ బబుల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో యామిని మాట్లాడుతూ.. నేడు సౌత్‌లో చెప్తున్న కథలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అక్కడి కథలు, స్క్రీన్‌ప్లే, విజన్ కూడా అన్నీ కూడా ప్రత్యేకంగా ఉంటాయి. బలమైన పాత్రలే ఎక్కువగా కనిపిస్తాయి. కాబట్టి సౌత్‌లోకి మరోసారి ప్రవేశించడానికి ఇదే సరైన సమయం అని నాకనిపిస్తోంది. తెలుగులో, పంజాబీలో చేసిన సినిమాలు రెండూ ఒకేరోజు విడుదలైనప్పుడు చాలా ఎగ్జయిట్ అయ్యాను. అయితే అప్పుడు పంజాబీ సినిమాపైనే ఎక్కువ మొగ్గు చూపాను. ఎందుకంటే ఆ భాష నాకు కంఫర్టబుల్‌గా అనిపించేది. తెలిసినవాళ్లు కూడా ఉండటంతో ఇక్కడ ఎదగడం ఈజీ అనుకున్నాను. భాష అడ్డంకి అనుకున్నాను. కానీ అది నిజం కాదని అనుభవంతో తెలుసుకున్నాను అని యామిని చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ 'చిల్ మార్ నా బ్రో' మూవీతో ఇటీవలే బాలీవుడ్‌లో అడుగుపెట్టింది.

# ఆగస్టు 15 నుంచి ఫాస్టాగ్ వన్ ఇయర్

**ముంబై :** భారత ప్రభుత్వం ఫాస్టాగ్ ఇయర్ పాస్ అనే కొత్త విధానం తీసుకొచ్చింది. రూ. 3,000పెట్టి ఈ పాస్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. నేషనల్ హైవేలపై ఉన్న రద్దీని తగ్గించేందుకు ఈ విధానం తీసుకొచ్చినట్టు కేంద్రం చెబుతోంది. అంతే కాకుండా ఒకేసారి ఏడాదికి పాస్ తీసుకుంటే వాహనదారుడికి కూడా లాభం ఉంటుందని పేర్కొంటోంది. ఈ కొత్త విధానం 15 ఆగస్టు 2025 నుంచి అమల్లోకి రానుంది. ఫాస్టాగ్ ఇయర్ పాస్ అనేది ప్రైవేట్ వాహనాల కోసం రూపొందించిన విధానం. జాతీయ రహదారులపై ఉన్న టోల్‌గేట్‌ల వద్ద ఉన్న రద్దీ, ఇతర సమస్యలు తగ్గించేందుకు రూపొందించిన ప్రక్రియ. ఒకసారి రూ. 3,000తో రీఛార్జ్ చేస్తే ఒక సంవత్సరం పాటు వాడుకోవచ్చు. లేదా 200 సార్లు ప్రయాణాల చేసేందుకు కూడా వాడుకోవచ్చు. ఏది ముందు అవుతుందో దాన్ని పరిగణలోకి తీసుకుంటారు. ఈ ఇయర్ పాస్ తీసుకోవడంతో రోజు వారి పాస్ చెల్లింపులు పూర్తిగా తగ్గిపపోతాయి. అలాంటి వాహనాల కోసం ప్రత్యేకంగా రూట్ క్లియరెన్స్ ఉంటుంది. ఎలాంటి రద్దీ లేకుండా టోల్ స్టేషన్‌ల వద్ద ట్రాఫిక్‌లో ఇరుక్కోకుండా వెళ్లిపోవచ్చు. రహదారిపై రాకపోకలు సులభతరం అవుతుందనే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చినట్టు రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఈ ప్రక్రియతో జాతీయ రహదారులపై ప్రయాణం మరింత వేగవంతా సులభతరం అవుతుదని అభిప్రాయపడ్డారు. ఫాస్టాగ్ ఇయర్ పాస్ 15 ఆగస్టు 2025 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తుంది. రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా జాతీయ రహదారి అథారిటీ ఆఫ్ ఇండియా , రోడ్డు రవాణా అండ్ రహదారుల శాఖ అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా ఈ వార్షిక పాస్ కొనుగోలు చేయవచ్చు. ఈ పాస్‌ను కొనేందుకు మీకు ఫాస్టాగ్ ఖాతా, వెహికల్ రిజిస్ట్రేషన్ నెంబర్, ఆన్‌లైన్ వెరిఫికేషన్ అవసరం అవుతాయి. కొనుగోలు ప్రక్రియ చాలా సులభంగా ఉంటుంది. యాప్‌లో లేదా వెబ్‌సైట్‌లో ఒకసారి




లాగిన్ అయిన తర్వాత వాహనానికి సంబంధించిన వివరాలు ఎంటర్ చేయాల్సి ఉంటుంది. తర్వాత రూ. 3,000 చెల్లించాలి. ఆ తర్వాత మీ ఫాస్టాగ్‌కు ఈ పాస్ అటాచ్ అవుతుంది. ఈ పాస్ ఒక సంవత్సరం మాత్రమే పని చేస్తుంది. లేదా 200 ట్రిప్‌లు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఈ రెండింటిలో ఏది ముందు అయితే దాన్నే పరిగణలోకి తీసుకుంటారు. ఒక ట్రిప్ అంటే ఒక టోల్ గేట్‌ను దాటడాన్ని ట్రిప్ అంటారు. ఉదాహరణకు హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లే మార్గంలో చాలా టోల్ గేట్‌లు ఉంటాయి. అందులో ఒక్కో టోల్‌గేట్ ప్రవేశం నుంచి ఎగ్జిట్ వరకు ఒకే ప్రయాణంగా లెక్కిస్తారు. అంటే ఎన్ని టోల్‌గేట్‌లు దాటితే అన్ని ట్రిప్‌లగా గుర్తిస్తారు. ఇలా 200 ప్రయాణాలు పూర్తైన తర్వాత మళ్లీ రూ. 3,000 చెల్లించి రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పాస్ జాతీయ రహదారుల మీద మాత్రమే పనిచేస్తుంది. రాష్ట్ర రహదారులు లేదా స్థానిక టోల్ గేట్‌ల వద్ద పని చేయదు. అక్కడ కచ్చితం గా టోల్ రుసుములు చెల్లించాలి. ఇది కార్లు, జీపులు, వ్యాన్ లు వంటి వ్యక్తిగత అవసరాల కోసం నిర్దేశించిన వాహనాలకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఈ పాస్ మాల్స్, విమానాశ్ర యాలు, లేదా పార్కింగ్ స్థలాల్లో పనిచేయదు. హైదరాబాద్ అవుటర్ రింగ్‌రోడ్డుపై కూడా టోల్ స్టేషన్‌లు ఉన్నాయి. అక్కడ మాత్రం ఈ ఇయర్ టోల్ పాస్ పని చేయదు. అక్కడ మీరు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేసుకోవాల్సి ఉంటుంది. రోజూ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఎక్కువ ఉపయోగపడుతుంది. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, వైజాగ్, విజయవాడ వంటి పెద్ద నగరాల మధ్య ఎక్కువ సార్లు తిరిగే వాళ్లకు యూజ్ అవుతుంది.

# ఐటీ ఉద్యోగుల నెత్తిన మరో పిడుగు?!

మీరు ఐటీ ఉద్యోగులా?. అయితే మీ నెత్తిన మరో గుదిబండ పడబోతోంది!. త్వరలో ఐటీ రంగంలో పనిగంటలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా బెంగళూరులో తొలి అడుగు పడబోతోంది. ఐటీ సెక్టార్‌లో పని గంటలను పెంచే యోచనలో కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందంటూ దక్కన్ హెరాల్డ్ ఓ కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది. ప్రస్తుతం కర్నాటకలో సెక్షన్7,కర్ణాటక షాప్స్, కమిర్షియల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 1961 ప్రకారం.. 9 పని గంటలు కొనసాగుతున్నాయి. పండగలు, పబ్బాలు వంటి కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కనీసం సంవత్సరంలో ఏదైనా మూడు నెలల్లో ఉద్యోగులతో అదనంగా 10 గంటలు పనిచేయించుకోవచ్చు. ఈ పనిగంటలు 50 గంటలు మించకూడదు. కానీ కర్ణాటక ప్రభుత్వం తాజాగా కొత్త పనిగంటల ప్రతిపాదనలు తెరపైకి తెరపైకి తెచ్చినట్లు దక్కన్ హెరాల్డ్ హైలెట్ చేసింది. ఉద్యోగులు ఇకపై 10 పని గంటలు, అదనంగా 12 గంటలు పనిచేయించుకుంటే ఎలా ఉంటుందా? అనే దిశగా ప్రభుత్వం కార్మికశాఖ, ఐటీ రంగ నిపుణులతో చర్చలు జరుపుతోంది. ఫలితంగా ప్రత్యేక సందర్భాలలో అదనంగా చేసే పనిగంటలు 50 నుంచి ఏకంగా 140 గంటలు చేరుకోనున్నాయి. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై కార్మిక సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. పనిగంటల్ని పెంచి ఉద్యోగుల హక్కుల కాలరాజేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తున్నాయి. పనిగంటలు పెంచడం వల్ల ఉద్యోగులు



తమ హక్కులపై ప్రతికూల ప్రభావంతో పాటు పర్సనల్ లైఫ్, ప్రొఫెషనల్ లైఫ్‌కు విఘాతం కలుగుతోందని అంటున్నారు. కర్ణాటకతో పాటు ఏపీలో కూటమి ప్రభుత్వంపై సైతం పనిగంటల్ని పెంచే ప్రతిపాదనలు తెరపైకి తెచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో వ్యాపారాన్ని సులభతరం చేయడంతో పాటు ఇన్వెస్టర్లను ఆకట్టుకునేలా తొమ్మిది పనిగంటల్ని పది పనిగంటలు చేసే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఉద్యోగులకు, సంస్థలకు లబ్ధి చేకూరేలా కార్మిక చట్టాల్ని మార్చే యోచనలో ఉందని డక్కెన్ హెరాల్డ్ తన కథనంలో ప్రస్తావించింది. అంతేకాదు పనిగంటలు పెంచి పనిచేసే ప్రాంతాల్లో రాత్రి వేళ పనిదినాల్లో మహిళలకు వెసులు బాటు కల్పించడంతో పాటు రవాణ, భద్రత, సెక్యూరిటీ, లైటింగ్ మెరుగుపరుచుకునే దిశగా చర్యలు తీసుకోనుందని వెల్లడించింది. పని గంటలను పొడిగించాలనే ప్రభుత్వ ప్రణాళికను కర్ణాటకలోని అనేక కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. బుధవారం, రాష్ట్ర కార్మిక శాఖ పరిశ్రమ, కార్మిక సంఘాల ప్రతినిధులతో ఒక సమావేశాన్ని నిర్వహించి చట్టానికి సాధ్యమయ్యే సవరణపై చర్చించింది. కర్ణాటక రాష్ట్ర ఐటీ/ఐటీఈఎస్ ఉద్యోగుల సంఘం (కేఐటీయూ) సమావేశంలో పాల్గొని ఈ ఆలోచనను స్పష్టంగా వ్యతిరేకించింది. కేఐటీయూ ఈ ప్రతిపాదనను బానిసత్వంగా అభివర్ణించింది. కార్మికుల ఆరోగ్యం, పని-జీవిత సమతుల్యత, ఉద్యోగ భద్రతకు హాని కలిగిస్తుందని పేర్కొంది. పనిగంటల విషయంలో ప్రభుత్వ ప్రతిపాదనల్ని టెక్నాలజీ రంగ ఉద్యోగులు వ్యతిరేకించాలని, వారికి అండగా నిలవాలని యూనియన్ విజ్ఞప్తి చేసింది. పనిగంటలు పెరిగితే భారీ ఎత్తున ఉద్యోగుల తొలగింపులు.. ఉద్యోగులపై ఒత్తిడి పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కదలని 'ఇరాన్ నీడలు'.. ఒంటరిగా టెహ్రాన్

**ఇంటర్నెట్‌డెస్క్:** పశ్చిమాసియా రణరంగంలా మారింది. ఇజ్రాయెల్– ఇరాన్ పరస్పరం బాంబుల మోత మోగిస్తున్నాయి. ఇప్పటికే ఇరుదేశాల్లోని కీలక ప్రాంతాలు ధ్వంసమయ్యాయి. మరోవైపు తమతో అణుకార్యక్రమానికి ఒప్పందం కుదుర్చుకోవడం లేదన్న గుర్రుతో అగ్రరాజ్యం అమెరికా కూడా ఇరాన్‌పై కత్తులు నూరుతోంది. అదును చూసి దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో ఇరాన్ రాజకీయ నాయకత్వ మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. ఇంత జరుగుతున్నా.. ఇన్నాళ్లూ ఇరాన్ పాలు పోసి పెంచిన హమాస్ హెజ్‌బొల్లా హూతీలు లాంటి ముసుగు సంస్థల జాడ ఏమాత్రం కనిపించడం లేదు. పెద్దన్నకు ఆపదొస్తే.. తమ్ముళ్లంతా ఎటు వెళ్లినట్లు? పశ్చిమాసియాలో ఓ బలమైన శక్తిగా ఎదిగిన ఇరాన్.. అనధికారిక సైన్యాన్ని పెద్ద ఎత్తున సమకూర్చుకుంది. పాలస్తీనాలో హమాస్, లెబనాన్‌లో హెజ్‌బొల్లా, యెమెన్‌లో హూతీలు, ఇరాక్‌లో కొన్ని ముసుగు సంస్థలను (ప్రాక్సీ దళాలు) ఏర్పాటు చేసి.. ప్రత్యక్షంగా, పరోక్షంగా వాటి అభివృద్ధికి దోహదపడింది. నేరుగా తాను యుద్ధరంగంలోకి దిగకుండా.. శత్రుదేశాలపై వీరిని ఉసిగొల్పేది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ –హమాస్ యుద్ధం మొదలైంది. ఆ ఉగ్ర సంస్థకు సాయం చేసేందుకు హెజ్‌బొల్లా ముందుకురావడంతో ఆ యుద్ధం బీరుట్ వరకు ఎగబాకింది. ఇజ్రాయెల్ ప్రతాపానికి హమాస్, హెజ్‌బొల్లాలోని అగ్రనాయకత్వం తుడిచిపెట్టుకుపోయాయి. ఆయా వర్గాల్లో అంతర్గత కుమ్ములాటలు కూడా మొదలైనట్లు తెలుస్తోంది. వారిని ఏకతాటి మీదకు తీసుకురావాల్సిన ఇరాన్‌లో ప్రస్తుతం అనిశ్చితి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎవరికివారే యమునా తీరే అన్నట్లు వ్యవహరించడంతో 'ఇరాన్' ఒంటరి పోరాటం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**చతికిల పడిన నమ్మినబంటు**

హెజ్‌బొల్లా.. లెబనాన్‌లో అత్యంత శక్తివంతమైన షియా పారామిలటరీ గ్రూప్. ఇరాన్‌కు నమ్మిన బంటు. గతంలో ఇజ్రాయెల్ హమాస్‌పై దాడికి దిగిన సమయంలో.. 'పెద్దన్న' ఆదేశాలతో లెబనాన్ సరిహద్దులోని ఇజ్రాయెల్ ప్రాంతాలపై క్షిపణి దాడులకు దిగింది. అలాంటిది.. ఇరాన్‌కే ఆపద ముం



చుకొస్తున్న సమయంలో మాత్రం స్తబ్దుగా వ్యవహరిస్తోంది. అయితే, ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటికే హెజ్‌బొల్లా తీవ్రంగా నష్టపోయినట్లు తెలుస్తోంది. అగ్రనేత హసన్ నస్రల్లాను ఇజ్రాయెల్ సైన్యం మట్టుబెట్టింది. ఆ తర్వాత దాని పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. నాయకత్వ లేమితోపాటు, శక్తి సామర్థ్యాలపై నమ్మకం సన్నగిల్లినట్లు అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. అంతేకాకుండా ప్రస్తుత అగ్రనేత నయీమ్ ఖాసిమ్ ఇరాన్‌కు అనుకూలంగా వ్యవహరించడం లేదన్న వాదనలు కూడా ఉన్నాయి. ఈ తరుణంలో మరోసారి యుద్ధ రంగంలోకి దిగేందుకు హెజ్‌బొల్లా వెనకడుగు వేస్తోంది.

**హమాస్..శిథిలం**

పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్.. గాజాలో స్వయం ప్రకటిత రారాజుగా వర్ధిల్లింది. అయితే, రెండేళ్ల క్రితం ఇజ్రాయెల్‌తో ప్రారంభమైన యుద్ధం తర్వాత దాదాపు నామరూపాల్లేకుండా పోయింది. అగ్రనేతలు హనియే, సిన్వర్‌లను ఇజ్రాయెల్ సైన్యం ఐడీఎఫ్ మట్టుబెట్టింది. అంతేకాకుండా టెల్‌అవీవ్ బాంబు దాడులతో గాజా ప్రాంతం శిథిలమైంది. సంక్షోభ పరిస్థితుల్లో హమాస్‌ను ముందుండి నడిపించాల్సిన నేత ఖలీద్ ఖతార్‌కు పారిపోయాడు. దీంతో నాయకత్వ లేమితో హమాస్ ఇబ్బందులు పడుతోంది. ఈ క్రమంలో ఇరాన్‌కు మద్దతిచ్చేందుకు ఆ గ్రూప్ క్షేత్రస్థాయి నాయకులు ఎంతవరకు సిద్ధంగా ఉన్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**మిలీషియాల పరిస్థితి అంతే..**

ఇరాన్‌తో పొత్తుపెట్టుకున్న ఇరాక్‌లోని షియా మిలీషియాలు (ఖతాయిబ్ హెజ్‌బొల్లా) అక్కడి అమెరికా దళాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, ఇరాన్ ప్రయోజనాలను కాపాడేవారు. కానీ, ప్రస్తుతం అమెరికా నేరుగా ఇరాన్‌పైనే దాడులకు సిద్ధమవుతున్న తరుణంలో ఇకపై ఇరాక్‌లోని షియా మిలిషియాలు కూడా వెనక్కి తగ్గే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ తొలిసారిగా జనవరిలో దాడులకు తెగబడింది. అప్పట్లో షియా మిలీషియా గ్రూప్ కేవలం దాడులను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించింది. కానీ, ఇరాన్‌కు అండగా ఉంటున్నట్లు మాత్రం చెప్పలేదు. మరోవైపు అటు ఇరాన్, ఇటు అమెరికాతో మంచి సంబంధాలున్న ఇరాక్ ప్రధాని మహ్మద్ అల్ సుదానీ కూడా మిలీషియా కమాండర్లను సంఘర్షణలకు దూరంగా ఉండాలని సూచించారు. దీంతో వారు కూడా ఇరాన్‌కు మద్దతుగా నిలిచే పరిస్థితులు కనిపించడం లేదు.

**కాస్త దగ్గరగా ఉన్నది హూతీలే!**

ఇరాన్ పెంచి పోషించిన ముసుగు సంస్థల్లో ప్రస్తుతం ఆ దేశానికి కాస్తో కూస్తో మద్దతుగా నిలుస్తున్నవారు హూతీలే. ఇజ్రాయెల్‌పై క్షిపణులు ప్రయోగించారు. అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నప్పటికీ.. వారు కూడా ఆత్మరక్షణలో పడ్డారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో హూతీలకు చెందిన పలు క్షిపణులను అమెరికా నేల కూల్చింది. దీంతో వారికి కూడా భయం పట్టుకుంది. ఇరాన్‌కు మద్దతిస్తున్నట్టు చెబుతున్నారనే తప్ప..పూర్తి స్థాయిలో ముందుకు రావడం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో.. ఇజ్రాయెల్, అమెరికాల దూకుడును ఒంటరిగా మారిన ఇరాన్ ఎంతవరకు నిలువరిస్తుందో చూడాలి.

## 15 రోజుల్లోగా ఓటర్ ఐడీ కార్డుల డెలివరీ



**న్యూఢిల్లీ:** ఎలక్టర్ ఫొటో ఐడెంటిటీ కార్డు(ఎపిక్)ను ఓటర్లకు చేరవేసే విషయంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. 15 రోజుల్లోగానే ఈ కార్డులు సంబంధిత ఓటర్లకు చేరేలా చర్యలు తీసుకోనున్నట్లు బుధవారం వెల్లడించింది. ప్రస్తుతం ఈ కార్డుల డెలివరీకి నెల రోజులకుపైగా సమయం పడుతోంది. ఇప్పుడు ఈ సమయం సగానికి తగ్గిపోనుంది. ఇందుకోసం నూతన ప్రామాణిక నియమావళిని ఎన్నికల సంఘం రూపొందించింది. కొత్తగా ఓటర్‌గా పేరు నమోదు చేసుకున్న తర్వాత లేదా ప్రస్తుతం ఉన్న కార్డులో మార్పులు చేర్పులు చేసుకున్న తర్వాత 15 రోజుల్లోగా నూతన ఫొటో గుర్తింపు కార్డు ఓటర్లకు అందనుంది.

ఓటరు గుర్తింపు కార్డు కోసం ఆన్‌లైన్‌లో ఇలా దరఖాస్తు చేసుకోండి.

1. ముందుగా voters.eci.gov.in వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి.
2. న్యూ రిజిస్ట్రేషన్ ఫర్ జనరల్ ఎలక్టర్స్‌లో 'ఫిల్ ఫామ్ 6'పై క్లిక్ చేయండి.
3. ఫిల్ ఫామ్ 6పై క్లిక్ చేయగానే లాగిన్ అడుగుతుంది.
4. కొత్త యూజర్లు మొబైల్ నంబర్, ఇమెయిల్ ID, క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాలి.
5. తర్వాత మీ మొబైల్‌కు ఓటీపీ వస్తుంది.
6. మీ పేరు, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి OTPని నమోదు చేయండి.
7. ఇప్పుడు ఫిల్ ఫామ్ 6పై క్లిక్ చేస్తే.. లింక్ ఓపెన్ అవుతుంది.
8. ఫామ్ 6లో మీ రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం వివరాలను నమోదు చేయాలి.
9. మీ పూర్తి పేరు వివరాలతో పాటు పాస్‌పోర్ట్ ఫొటో అప్‌లోడ్ చేయాలి.
10. ఫోన్, ఆధార్ నంబరు, జెండర్, పెట్టినతేదీ, చిరునామాలతో పాటు సంబంధిత పత్రాలు అప్‌లోడ్ చేయాలి.

ఈ వివరాలు అన్నీ నమోదు చేసిన తర్వాత దరఖాస్తును ప్రివ్యూలో చూసుకుసుకోవాలి. అన్ని వివరాలు కరెక్టుగా ఉన్నాయని భావిస్తే సబ్మిట్ చేయాలి. 15 రోజుల్లోగానే ఎలక్టర్ ఫొటో ఐడెంటిటీ కార్డు మీరు పొందుతారు.

## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి



**ఇంటర్నెట్ డెస్క్:** విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. "ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలి" అని అమిత్ షా పిలుపునిచ్చారు. మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉంద న్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

## ఇజ్రాయెల్ నుంచి భారత పౌరుల తరలింపు కోసం.. ఆపరేషన్ సింధు

**న్యూఢిల్లీ:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఇరాన్ నుంచి విద్యార్థులు, పౌరులను సురక్షితంగా భారత్ తరలించింది. అలాగే 'ఆపరేషన్ సింధు' కింద ఇజ్రాయెల్ నుంచి భారత పౌరులను తరలించేందుకు భారత్ సిద్ధమైంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ఈ విషయాన్ని గురువారం ప్రకటించింది. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులు స్వదేశానికి తిరిగి రావాలనుకుంటే టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం సహాయం అందిస్తుందని తెలిపింది. కాగా, ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రత కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. 'భారతీయులను తరలించడానికి టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం ఏర్పాట్లు చేస్తున్నది. మరోవైపు ఏవైనా సందేహాలు ఉంటే టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24/7 కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

## అమెరికా వీసా ఓ 'ప్రివిలేజ్' మాత్రమే.. 'హక్కు' కాదు

ఇంటర్నెట్ డెస్క్: వీసా అనేది ఓ ప్రివిలేజ్ మాత్రమేనని, అది హక్కు కాదని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం మరోసారి పేర్కొంది. వీసా జారీ చేసిన తర్వాత కూడా స్క్రీనింగ్ ఉంటుందని తెలిపింది. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే అధికారులు ఆ వీసాను రద్దు చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. అంతేకాకుండా స్టూడెంట్ లేదా పర్యటక వీసాపై వెళ్లేవారు మాదకద్రవ్యాలు తీసుకోవడం లేదా అమెరికా చట్టాలను ఉల్లంఘిస్తే భవిష్యత్తులో అమెరికా వీసాకు అనర్హులవుతారని ఉద్ఘాటించింది. అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%జుణీఖుజ్రీం ఎ్‌బఎజూ%) ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అక్రమ వలసదారుల అరెస్టులకు నిరసనగా లాస్ ఏంజెలెస్‌లో మొదలైన ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. అవి దేశమంతటా వ్యాపించాయి. అయినప్పటికీ సోదాలను ఆపేదిలేదని ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. అక్రమ వలసదారులను అరెస్టుచేసి స్వదేశాలకు తిప్పి పంపుతామని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తాజా ప్రకటన చేసింది. గడిచిన నెల వ్యవధిలో మూడుసార్లు ఇటువంటి ప్రకటన చేయడం గమనార్హం. అయితే, చట్టబద్ధంగా అమెరికాకు వచ్చే వారికి ఎప్పుడూ ఆహ్వానం ఉంటుందని పేర్కొన్న యూఎస్ ఎంబసీ.. అక్రమ ప్రవేశం, వీసా దుర్వినియోగానికి పాల్పడితే మాత్రం సహించేది లేదని స్పష్టం చేసింది. మరోవైపు ఇటీవల తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను అమెరికా మళ్లీ ప్రారంభించింది. అయితే, వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా తనిఖీ (%ఖతీఎఖుజ్రీ వివఎఖు ఎ్‌బఅ్ర%) చేస్తామని వెల్లడించింది. ఈమేరకు అమెరికా విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.